
# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం 06, ఆగస్టు 2025 | 16 పేజీలు



## రూ.వేల కోట్లు దోచుకునే వారికే మంత్రి పదవులు

నేను ఎవ్వరికీ తలవంచను

ఇచ్చిన మాట నిలబెట్టుకుంటారా.. లేదా అన్నది మీ ఇష్టం

హాట్ హాట్‌గా మారిన రాజగోపాల్‌రెడ్డి తాజా వ్యాఖ్యలు

2లో...



# నాణ్యతలో.. రాజీలేదు

## నిర్లక్ష్యాన్ని సహించేది లేదు

హుజూర్నగర్ (గరిడేపల్లి), ఆగస్ట్ 5, ప్రభాతవార్త : హుజూర్నగర్, కోదాడు నియోజకవర్గల పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనులలో నాణ్యత విషయంలో రాజీ ప్రసక్తి లేదని, నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. రెండు నియోజకవర్గాల అభివృద్ధి కార్యక్రమాలపై హైదరాబాదులోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో వివిధ శాఖల అధికార యంత్రాంగంతో సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు.





ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎంతో ఉపయోగపడే అభివృద్ధి పనుల్లో కాంట్రాక్టర్లు మాన్యత ప్రమాణాలు పాటించాలన్నారు. పనుల నిర్మాణంలో సంబంధిత శాఖ అధికారుల పర్యవేక్షణ నిరంతరంగా ఉండాలన్నారు. అభివృద్ధి పనులు చేపట్టే విషయంలో ప్రభుత్వం నూతన పాలసీని అమలు చేస్తుందని, దీనిలో మొదట కాంట్రాక్టర్ నిధులు ఉపయోగించి పనులను ప్రారంభించాలని, అనంతరం 40!! నిధులు ప్రభుత్వం

- భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- సుమారు 5 వేల కోట్లతో చేస్తున్న అభివృద్ధి పనులపై మంత్రి సుదీర్ఘ సమీక్ష
- అభివృద్ధి పనులు పూర్తి చేయటంలో వేగం పెరగాలి
- లిఫ్టుల నిర్వహణలో రైతులు భాగస్వామ్యులు కావాలి
- పాత లిఫ్టులు, కాలువల మరమ్మత్తులు చేపట్టాలని అధికారులకు ఆదేశం
- యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలల పనులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి
- హుజూర్నగర్, కోదాడు నియోజకవర్గాలను ఆదర్శంగా తీర్చిదిద్దటమే లక్ష్యం
- గరిడేపల్లి నేరేడుచర్ల బస్టాండ్ లను వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశం

2 లో..

# హాజరు పెంపు.. ఆవశ్యం

- నెలవారీగా పేరెంట్ టీచర్ మీటింగ్
- ఉత్తర్వులు జారీ చేసిన ఇంటర్ బోర్డు అధికారులు
- హాజరు, ఉత్తీర్ణత శాతం పెంపులో తల్లిదండ్రుల భాగస్వామ్యం
- ప్రభుత్వ కాలేజీల బలోపేతంపై ప్రభుత్వం ఫోకస్

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)
ప్రభుత్వ జూనియర్ కళాశాలల బలోపేతానికి ప్రభుత్వం వినూత్న కార్యక్రమాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుంది. విద్యార్థుల ఆసక్తికి అనుగుణంగా కొత్త కోర్సులను ప్రవేశ పెట్టడంతో పాటు ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నారు. ఎంసెట్ కోచింగ్ కూడా ఇస్తున్నారు.

2 లో..




# వారబంది పద్ధతిలో సాగునీరు

## కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్గొండ .ప్రతినిధి .ప్రభాతవార్త ఆగస్టు0 5
వారబంది పద్ధతిలో సాగునీరు ఇవ్వనున్నట్లు కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ఏ ఎంఆర్పి కాలువల ద్వారా సాగునీరు అందించే విషయమై మంగళవారం ఆమె తన క్యాంపు కార్యాలయంలో ఇరిగేషన్ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఏ ఎం ఆర్ పి కాలువలకు సాగునీరందించే నాలుగు మోటర్లకు గాను ఒక మోటారు రిపేరీలో ఉండటం, మూడవ మోటారు ట్రిప్ కావడం వల్ల పూర్తి స్థాయిలో నీరు రావడం లేదని, ముఖ్యంగా



2 లో..

# ప్రభుత్వ ఆసుపత్రులపై నమ్మకం కలిగేలా పనిచేయాలి

- నూరు శాతం డెలివరీలు ప్రభుత్వ ఆసుపత్రులలోనే జరగాలి
- జిల్లా కలెక్టర్ హనుమంతరావు

రాజాపేట, ఆగస్టు 5 ప్రభాతవార్త
ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజలకు పూర్తి నమ్మకం కలిగేలా ప్రతి ఒక్కరూ విధులు



2వ పేజీలో..

## నాణ్యతలో రాజీలేదు

**(మొదటి పేజీ తరువాయి..)**

విడుదల చేస్తుందని, పనుల నిర్మాణాన్ని బట్టి మిగిలిన నిధులను విడుదల చేస్తుందని ఆయన తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకుని కాంట్రాక్టర్లు నాణ్యత లేకుండా పనులు చేయవద్దని ఆయన సూచించారు. అవసరమైతే పనులను తగ్గించి నాణ్యతకి ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆయన ఆదేశించారు. కోదాడు, హుజూర్నగర్ నియోజకవర్గాలలో రైతుల కోసం చేపడుతున్న లిఫ్టు ఇరిగేషన్ పనులను నిర్దేశించిన సమయంలో పూర్తి చేసేందుకు కృషి చేయాలని కోరారు. రెండు నియోజకవర్గాల్లో పాత లిఫ్టులు, వాటి పరిధిలోని కాలువలను పూర్తిస్థాయిలో మరమ్మత్తులు చేపట్టాలని సంబంధిత అధికారులు ఆదేశించారు. ఆర్ అండ్ బి శాఖ పరిధిలో రెండు నియోజకవర్గాలలో 407.7 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణాలకు ప్రతిపాదనలు పంపగా 155.7 కిలోమీటర్ మేరకు 16 రోడ్ల నిర్మాణానికి 315.1 కోట్ల రూపాయలు మంజూరైనట్లు తెలిపారు. వీటిలో దాదాపు అన్ని పనులు ప్రారంభమయ్యాయని, నిర్దేశించిన సమయం వరకు రోడ్ల నిర్మాణం పూర్తి చేయాలని ఆదేశించారు. హుజూర్నగర్, నియోజకవర్గాల లోని గడ్డిపల్లి, చిలుకూరులో నిర్మిస్తున్న యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలల పనులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. మొదట ఈ పాఠశాలలకు రోడ్ల నిర్మాణానికి ప్రాధాన్యతీస్తూ వెంటనే పూర్తి చేయాలని, అనంతరం పాఠశాలల నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేసేందుకు అవకాశం కలుగుతుందన్నారు. కోదాడు బస్టాండ్ ని 16.8 9 కోట్ల రూపాయలతో ఆధునీకరణ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. దీంతోపాటు హుజూర్నగర్ బస్టాండ్ ఆధునికరణకు కోసం 3.5 2 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈనెల 15వ తేదీన వీటిని నిర్మాణపు పనులకు శంకుస్థాపన చేస్తానని దీనికోసం అధికారులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ రెండు బస్టాండ్లో ఆధునీకరణను ఆరు నెలల లోపు పూర్తి చేయాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. హుజూర్నగర్ నియోజకవర్గంలోని నేరేడుచర్ల, గరిడేపల్లి బస్టాండులను వినియోగంలోకి తీసుకురావాలని, సంబంధిత బస్టాండ్లలో పరిశుభ్రం చేసి టాయిలెట్స్ నిర్మించాలన్నారు. ఈ రెండు బస్టాండ్లను అధికారులు పరిశీలించి సంబంధించిన నివేదికను అందజేయాలని కోరారు. లిఫ్ట్ ఇరిగేషన్ల నిర్మాణాల ద్వారా వేలాది ఎకరాలను సాగులోకి తీసుకురావటమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. రెండు నియోజకవర్గాలలో నిర్మిస్తున్న లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలలో ఉపయోగించే పైపుల నిర్మాణంలో నాణ్యత పాటించాలని, వాటి జాయింట్ల విషయంలో ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని మంత్రి కోరారు. రెడ్ల కుంట వద్ద పాలేరు వాగుపై 47.64 కోట్ల ద్వారా నిర్మిస్తున్న లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా 4460 ఎకరాలు సాగులోకి వస్తుందన్నారు. 54.03 కోట్లతో నిర్మిస్తున్న రాజీవ్ శాంతినగర్ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా 5000 ఎకరాలకు, 8.45 కోట్లతో నిర్మిస్తున్న ఆర్ 9 లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా 3500 ఎకరాలు, 2004 కోట్లతో నిర్మిస్తున్న మోతే లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా 45,736 ఎకరాలకు సాగునీరు అందుతుందని తెలిపారు. ప్రధానంగా పులిచింతల బ్యాక్ వాటర్ నో ఉపయోగించుకుని ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ పరిధిలో 1450 కోట్ల రూపాయలతో 53000 ఎకరాలకు నీరు అందించడం జరుగుతుంద న్నారు. బ్యాక్ వాటర్ ద్వారా మఠంపల్లి, మేళ్లచెరువు, చింతలపాలెం మండలాల్లోని రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందన్నారు. ఇప్పటికే 188.32 ఎకరాల భూ సేకరణ చేసి నష్టపరిహారం అందించామని తెలిపారు. ఈ పథకం వచ్చే ఏడాది జులై నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. హుజూర్నగర్ నియోజకవర్గంలోని పాలకీడు మండలంలో 302.2 0 కోట్లతో నిర్మిస్తున్న జవహర్ జాన్పహాడ్ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా 10,000 ఎకరాలు, 26.02 కోట్లతో నిర్మిస్తున్న బిడ్డ లెఫ్ట్ ఇరిగేషన్ ద్వారా 2041 ఎకరాలకు, 31 కోట్లతో నిర్మిస్తున్న నక్కగూడెం లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా 3200 ఎకరాలకు, పులిచింతలలోని విద్యుత్ తయారీ చేసిన అన్నిటి ద్వారా 3220 కోట్లతో నిర్మిస్తున్న రాజీవ్ గాంధీ లిఫ్ట్ ఇరిగేషన్ పథకంతో 14100 ఎకరాలకు సాగునీరు అందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. పంచాయతీరాజ్ శాఖ పరిధిలో కోదాడ నియోజకవర్గంలో కోదాడ నియోజకవర్గంలో 48.86 కోట్లతో 42.72 కిలోమీటర్ల 33 పనులను, 15 కోట్లతో 314 సీసీ రోడ్డు పనులను, హుజూర్నగర్ నియోజకవర్గంలో 90 32 కోట్లతో 122.97 కిలోమీటర్ల ద్వారా రోడ్లను నిర్మిస్తున్నామని తెలిపారు. రోడ్ల నిర్మాణంలో రోడ్డుకిరువైపులు ఉన్న రైతులు రోడ్ల అంచుల వరకు పంటలు వేస్తున్నారని రైతులు ప్రజాప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని రోడ్డు కిరువైపుల ఆక్రమణలు చేయవద్దని తెలిపారు. రెండు నియోజకవర్గాలలో నిర్మించే రోడ్ల నిర్మాణాల్లో ఎలాంటి అవకతవకలకు పాల్పడవద్దని, నిబంధనల మేరకు కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలతో రోడ్లు నిర్మించాలని కోరారు. రోడ్డుకు ఇరువైపులా నిబంధన వరకు ఆక్రమణలను తొలగించి పది కాలాలపాటు ప్రజలకు ఉపయోగపడే రోడ్లను పటిష్టంగా నిర్మాణం చేపట్టాలని సూచించారు.

కార్యక్రమంలో కోదాడు శాసనసభ్యురాలు ఉత్తం పద్మావతి, జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్, జిల్లా గ్రంథాలయ కమిటీ చైర్మన్ వంగవీటి రామారావు, హుజూర్నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ రాధిక అరుణ్ కుమార్ దేశముఖ్ , మోతిలాల్, మంజు నాయక్, ఎరగాని నాగన్న తో పాటు రెండు నియోజకవర్గాల లోని కాంగ్రెస్ పార్టీకి చెందిన ముఖ్య నాయకులు, వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు, జిల్లా నియోజకవర్గస్థాయి అధికార యంత్రాంగం తో పాటు పలువురు నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## హాజరు పెంపు ఆవశ్యం

**(మొదటి పేజీ తరువాయి..)**

వార్షిక పరీక్షలకు ముందు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ మెరుగైన ఫలితాల సాధనకు విద్యార్థులను సిద్ధం చేసేలా ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ వారి సంక్షేమానికి పాటుపడుతు న్నారు. విద్యార్థుల సంఖ్య పెంపక కూడా స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. వేసవి సెలవుల్లో ఇంటింటి ప్రచారం చేపట్టి ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్స రంలో పెద్ద మొత్తంలో విద్యార్థులు చేరేలా ఒకవై పు అధికారులు మరోవైపు లెక్చరర్లు కృషి చేశారు. పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులకు వెళ్లి కరపత్రాలను అందజేసి కాలేజీల్లో నిర్వహిస్తున్న కోర్సుల వివరాలను సాధించిన ఫలితాలను తెలియజేస్తూ కాలేజీల్లో విద్యార్థులు చేరేలా చర్యలు తీసుకున్నారు. అందులో భాగంగానే ఈ విద్యా సంవత్సరము ప్రభుత్వ కాలేజీల్లో విద్యార్థుల అడ్మిషన్ల సంఖ్య పెరిగిందని ఇంటర్ విద్యాశాఖ అధికారులు పేర్కొన్నారు. నేపథ్యంలో ప్రభుత్వ కాలేజీల్లో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు గాను పేరెంట్స్ టీచర్ మీటింగ్ నిర్వహించాలని ఇంటర్ బోర్డు నిర్ణయించింది. ప్రతి నెల పేరెంటు టీచర్ మీటింగు నిర్వహించేలా ఇంటర్ బోర్డు అధికారులు కార్యాచరణ రూపొందించారు. గతంలో సంవత్సరానికి ఒకసారి పేరెంటు టీచర్ మీటింగు నిర్వహించేవారు. ఈ విద్యా సంవత్సరం నెలకు ఒకసారి నిర్వహించాలని నిర్ణయించి విద్యార్థుల సంఖ్య పెంపుతో పాటు సక్రమంగా కళాశాలలకు హాజరయ్యేలా ఈ మీటింగులు ఉపయోగపడతా యని లెక్చరర్లు అంటున్నారు. అందుకే ఇంటర్ బోర్డు అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఇంటర్ బోర్డు అధికారులు ఆయా జిల్లాల ఇంటర్ విద్యాశాఖ అధికారులకు ఉత్తర్వులు జారీ చేశారు. సూర్యాపేట జిల్లా లో 8 ప్రభుత్వ జూనియర్ కాలేజీలు ఉన్నాయి. ఉమ్మడి నల్గొండ జిల్లాలో మొత్తం 33 ప్రభుత్వ జూనియర్ కాలేజీలు ఉన్నాయి. అన్ని కాలేజీల్లో ప్రతినెల ఇక పేరెంటు టీచర్ మీటింగులు నిర్వహి ంచాలి. ఈ మీటింగులు నిర్వహిస్తేనే విద్యార్థులకు సంబంధించి పూర్తి వివరాలు తల్లిదండ్రులకు తెలియపరచవచ్చు. రోజు కాలేజీ కి వస్తున్నారా రావడం లేదా పరీక్షల్లో మార్కులు ఎలా వస్తు న్నాయి తదితర వివరాలను తల్లిదండ్రులకు తెలి యజేయవచ్చు. తద్వారా విద్యార్థులు సక్రమంగా కాలేజీ కి వచ్చి లెక్చరర్లు చెప్పే పాఠాలను శ్రద్ధతో విని పరీక్షల్లో అధిక మార్కులు సాధించే అవకాశం ఉంటుంది. ఈ క్రమంలోనే పేరెంటు టీచర్ సమావేశాలు నెలవారీగా నిర్వహిస్తున్నారు. కళాశాలలో అభివృద్ధిలో తల్లిదండ్రులను భాగస్వామ్యం చేయడంతో పాటు కాలేజీల బలోపేతానికి ఈ సమావేశాలు ఎంతగానో దోహదపడతాయి అంటున్నారు. సూర్యాపేట జిల్లా లో నడిగూడెం, హుజూర్నగర్, కోదాడ, నేరేడుచర్ల, సూర్యాపేట, నెమ్మికల్, తిరుమలగిరి, తుంగతుర్తి లో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఉన్నాయి. ఈ కాలేజీల్లో ప్రధమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు మొత్తం 3003 మంది విద్యార్థులు ఉన్నారు. రెగ్యులర్ కోర్సులతోపాటు వృత్తి విద్య కోర్సులు కూడా నిర్వహిస్తున్నారు. వృత్తి విద్యా కోర్సులు ఉపాధి అవకాశాలను కల్పి స్తుండడంతో ఎక్కువమంది ఒకేషనల్ కోర్సుల్లో చేరుతున్నారు. చాలా చోట్ల జూనియర్ కాలేజీలకు విద్యార్థులు పూర్తిస్థాయిలో తరగతులకు హాజరు కావడం లేదు. మొక్కు బడిగా కొందరు వచ్చి వెళ్తున్నారు. దాతలు ముందుకు రమ రాని కాలేజీల్లో భోజన పథకం అమలు జరగడం లేదు. ప్రైవేటు కాలేజీలకు దీటుగా తయారు చేయాలని ఉద్దేశంతో ప్రభుత్వ కాలేజీల్లో కూడా ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధన చేయడంతో పాటు ఎంసెట్ కోచింగ్ ఇస్తూ కాలేజీల్లో తగిన సౌకర్యాలను కల్పిస్తున్నారు. దీంతో విద్యార్థులు ప్రభుత్వ కాలేజీల్లో చేరేందుకు ముందుకొస్తున్నారు.

## రూ.వేల కోట్లు దోచుకునే వారికే మంత్రి పదవులు

**ప్రభాతవార్త – భువనగిరి**

కాంగ్రెస్ పార్టీ అధిష్టాన నాయకుల మాటలను నమ్మి వచ్చా.. కాంగ్రెస్ పార్టీలో చేరా.. ఇచ్చిన మాట నిలబెట్టుకుంటారని ఆశిస్తున్నా.. మంత్రి పదవి ఇస్తారా.. ఇవ్వరా అది మీ ఇష్టం అంటూ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు. యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్‌నారాయణపురం మండలం లచ్చమ్మగూడెంలో మంగళవారం సబ్‌స్టేషన్‌ను ప్రారంభోత్సవం సందర్భంగా ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎంపీని గెలిపించమని అన్నారు. ఎంపీని గెలిపించుకున్నా.. నేను ఎవ్వరికి బయపడను, నేను మంత్రినే కావాలనుకుంటే ఎల్‌బి.నగర్ నుంచి పోటీ చేసే వాడిని. పదవీ కోసం ఎవ్వరి ఇంటికి వెళ్లి కాళ్లు పట్టుకుని బ్రతిమిలాడను. అదృష్టం వస్తే ఈ ప్రాంత అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తా. నాకంటే జూనియర్లు, ఈ పార్టీ.. ఆ పార్టీల నుంచి వచ్చిన వారికే మంత్రి పదవులు ఇచ్చారు. మిమ్మలను నమ్ముకుని పార్టీలోకి వచ్చాను. మీరు ఇస్తానని హామీ నెరవేరవేరుస్తారని ఆశిస్తున్నా. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వ హాయాంలో తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి కేసిఆర్ ప్రభుత్వాన్నే మునుగోడు ప్రజల కాళ్ల వద్దకు తీసుకువచ్చానని, తనకు పదవులు ముఖ్యం కాదని, మునుగోడు ప్రజల సంక్షేమమే ముఖ్యమన్నారు. అవసరమైతే ఎంతటి త్యాగానికైనా మరోసారి సిద్దమేనని, మంత్రి పదవి కావాలా.. మునుగోడు ప్రజలు కావాలా అంటే నాకు మునుగోడు ప్రజలే కావాలని చెబుతానని కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో ప్రకంపనలు సృష్టించాయి.

## వారబంది పద్ధతిలో సాగునీరు

**(మొదటి పేజీ తరువాయి..)**

ఉదయ సముద్రం నుండి 100 క్యూసెక్కుల నీరు తక్కువగా వస్తున్నదని తెలిపారు.అయితే మోటారు మరమ్మతుకు ఒక రోజు సమయం పట్టే అవకాశం ఉన్నందున సాగు నీటి సమస్య ఉత్పన్నం కాకుండా ఉదయ సముద్రం నుండి 50 క్యూసెక్కుల నీటిని కుషన్ పెంచి విడుదల చేయడం జరుగుతున్నదని ,అదనంగా ఒకరోజు ఇలాగే కొనసాగించాలని చెప్పారు. ప్రస్తుతం ఆయకట్టుకు మాత్రమే సాగునీటిని అందించడం జరుగుతుందని, ప్రస్తుత పరిస్థితులలో చెరువులకు ఎట్టి పరిస్థితుల్లో నీరు ఇవ్వలేమని కలెక్టర్ స్పష్టం చేశారు. ముఖ్యంగా నిర్దేశించిన నాలుగు నెలల సమయం వరకు ఎట్టి పరిస్థితులలో చెరువులను నింపడం జరగదని కలెక్టర్ తెలిపారు. నాలుగు మోటర్లు పూర్తిస్థాయిలో పనిచేసి అనుకున్న మేర సాగునీరు వచ్చిన సమయంలో చెరువులను నింపడం జరుగుతుందని స్పష్టం చేశారు. నాలుగో మోటారు మరమ్మతు తర్వాత బుధవారం నుండి పనిచేస్తుందని, అప్పుడు పూర్తిస్థాయిలో సాగునీటిని అందించడం జరుగుతుందని తెలిపారు. నాలుగు మోటర్లు పూర్తిస్థాయిలో పనిచేసిన తర్వాత ముందే నిర్దేశించిన ప్రకారం ఆయా డిస్ట్రిబ్యూటరీల ద్వారా నిరంతరం సాగు నీటిని ఎలాంటి అవరోధం లేకుండా ఒక ప్రణాళిక ప్రకారం ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. కాగా ఏ ఎం ఆర్ పి హెచ్ ఎల్ సి,ఎల్ ఎల్ సి ల ద్వారా సాగు నీరు అందించేందుకు షెడ్యూల్ రూపొందించడం జరిగిందని, గత నెల 28 నుండి నవంబర్ 24 వరకు కాలువల ద్వారా సాగునీటిని ఇచ్చేలా షెడ్యూల్ రూపొందించినట్లు ఇరిగేషన్ అధికారులు తెలిపారు. ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు నెహ్రూ నాయక్, ప్రభు కళ్యాణ్, డిప్యూటీ ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ ఆంజనేయస్వామి, తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రులపై నమ్మకం కలిగేలా పనిచేయాలి

**(మొదటి పేజీ తరువాయి..)**

నిర్వర్తించాలని, నూరు శాతం కాన్పులు ప్రభుత్వ ఆసుపత్రులలోనే జరిగేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు తెలిపారు. మంగళవారం రాజాపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని, యునాని ఆసుపత్రిని ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ప్రైవేటు ఆసుపత్రులలో జరుగుతున్న డెలివరీ విషయంపై ఆయన వివరాలు అడిగి తెలుసుకున్నారు. డాక్టర్ ప్రవీణ్ ద్వారా వివరాలు అడిగి తెలుసుకున్నారు. రిజిస్టర్,ఇతర రికార్డులను ఆయన పరిశీలించారు. హాజరు శాతం గూర్చి అడిగి తెలుసుకున్నారు. పరిసరాలు పరిశీలించారు. అదే సమయంలో ఉన్న పేషంట్లతో నేరుగా మాట్లాడారు. డెలివరీ అయిన వారి తో ఫోన్లో మాట్లాడారు. ఆస్పత్రి బయట ఉన్న పరిసరాలను పరిశీలించారు. నమిలలో ఒక ఏఎన్ఎం ఉండడంవల్ల పనిచేయడం ఇబ్బంది అవుతుందని చెప్పడంతో వెంటనే డి ఎం హెచ్ ఓ ఫోన్లో మాట్లాడిన కలెక్టర్ మరొక ఏఎన్ఎం ను నమిలకు డిప్యూటేషన్ వేయాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే పేషంట్లకు మెరుగైన వైద్య సేవలు అందించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. డాక్టర్లు, వైద్య సిబ్బంది అందరూ రెగ్యులర్ విధులకు హాజరవుతున్నారా లేదా అని ఆరా తీశారు. రోజు కి ఓపికి ఎంత మంది వస్తున్నారని, ఇప్పటివరకు ఎంతమంది నమోదు అయ్యారని మెడికల్ ఆఫీసర్ ని అడిగారు. అన్నిమందులు అందుబాటులో ఉన్నాయా లేవా అని అడిగి తెలుసుకున్నారు, అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియాఅంటువ్యాధులకు సరిపడ మందులు నిల్వ ఉంచాలన్నారు. ఆసుపత్రికి వచ్చిన మహిళ పేషెంట్స్ వద్దకు వెళ్లి ఎందుకు వచ్చారని డాక్టర్ ఏం చెప్పారని, ఆస్పత్రి ఆవరణలో గల యునాని ఆసుపత్రిని సందర్శించి వైద్యులతో మాట్లాడుతూ ఎంతమంది సిబ్బంది పని చేస్తున్నారని, ఆసుపత్రికి రెగ్యులర్ గా ఎంతమంది వస్తున్నారని, వచ్చేవారికి ఏ ఏ మందులు ఇస్తారని అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ నిర్మాణ పనులు ఎలా జరుగుతున్నాయని, అవి ఏ దశలో ఉన్నాయని, ఇంకా నిర్మాణాలు మొదలు పెట్టినవి ఎన్ని ఉన్నాయని ఎంపీడీవో ని అడిగి తెలుసుకున్నారు. ఇండ్ల నిర్మాణాలకు అవసరమైన ఇసుక, ఇటుక, స్టీల్, సిమెంట్ వంటివి తక్కువ ధర కి మాట్లాడిస్తున్నారా అని ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రవీణ్ కుమార్, మండల ప్రత్యేక అధికారిని శాంత నిర్మల, ఎంపీడీవో నాగవేణి, ఇతర డాక్టర్లు ఏఎన్ఎం ఆశా వర్కర్లు సిబ్బంది పాల్గొన్నారు.58 ఇందిరమ్మ ఇల్లు మొదలు కాలేదు: రాజపేట మండలంలో 100 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి బిల్లులు రాగా 508 మంది నిర్మాణం చేపట్టలేదని ఏఈ కోటయ్య ఎంపీడీవో నాగవేణిలు జిల్లా కలెక్టర్ హనుమంతరావుకు తెలిపారు. ప్రారంభం కానీ ఇండ్ల మంజూరి రద్దు చేయబడుతుందని త్వరలోనే ప్రారంభించాలని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. నేడు దూది వెంకటాపురంలో కలెక్టర్ పల్లెనిద్ర : రాజపేట మండలం దూది వెంకటాపురం గ్రామంలో బుధవారం రాత్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు పల్లె నిద్ర కార్యక్రమం లో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని అన్ని పరిస్థితులపై ఆయన అడిగి తెలుసుకోనున్నట్లు తెలిసింది

# మోటార్ల దొంగల అరెస్టు

## రూ.13.61 లక్షల సొత్తు స్వాధీనం

## వివరాలు వెల్లడించిన జిల్లా అదనపు ఎస్పీ రమేష్





**కట్టంగూర్, ఆగస్టు 5, ప్రభాతవార్త,** డైరీ ఫామ్ లు, ఫామ్ హౌజ్ లు, కాలువలు, వ్యవసాయ బావుల వద్ద విద్యుత్ మోటార్లు, బ్యాటరీ ల చోరీలకు పాల్పడుతున్న ఐదుగురు సభ్యులుగల దొంగల ముఠాను పోలీసులు అరెస్టు చేసి వారి వద్ద రూ. 13.61 లక్షల విలువ చేసే సొత్తును స్వాధీన పరుచుకు న్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను బుధవారం కట్టంగూర్ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ జి.రమేష్, నల్లగొండ డిఎస్పి కొలను శివరాంరెడ్డిలు వెల్లడించారు. వారు తెలిపిన వివరాల ప్రకారం జిల్లాలో దొంగత నాలను అరికట్టేందుకు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఆదేశాల మేరకు జాతీయ రహదారిపై విస్తృతంగా వాహనాలు తనిఖీ చేస్తుండగా మంగళవారం మధ్యాహ్నం సమయంలో మండల కేంద్రంలోని నల్లగొండ క్రాస్ రోడ్డు వద్ద హైవే పై హైదరాబాద్ వైపు వెళ్తున్న ఎపి 27వై 5920 నెంబర్ గల ఆటోలో ఐదుగురు వ్యక్తులు అనుమా నాస్పదంగా కనిపించారు. వారిని అదుపులోకి తీసుకొని విచారిం చగా చోరీల విషయం వెలుగు చూసినట్లు చెప్పారు. నకిరేకల్ పట్టణానికి చెందిన ఎడ్ల సురేష్, నాగిళ్ల ముత్తయ్య, గోపగాని రమేష్, ఆవుల రాజాలు, నాగిళ్ల ఎల్లయ్యలు ముఠాగా ఏర్పడి గత కొంతకాలంగా శాలిగౌరారం, కట్టంగూరు మండలాల్లోని ఫామ్ హౌజ్ , వ్యవసాయ బావులు, ఎస్ ఎల్ బి సి కాలువలపై మోటార్లు, వైర్లు, బ్యాటరీల చోరీలకు పాల్పడినట్లు వివరించారు. వీరి వద్ద నుంచి ఐదు చోరీలకు సంబంధించిన 14 విద్యుత్ మోటార్లు, 33 బోరు పైపులు, 8 బ్యాటరీలు, వైర్లు, రాగి వైర్ల ముద్ద, రిఫ్రిజిరేటర్, మంచం, రెండు ఫ్యాన్లు, చోరీలకు ఉపయోగిస్తున్న ట్రాలీ ఆటో, రూ. లక్ష 74 వేల నగదును స్వాధీనం చేసుకున్నామని, వీటి విలువ రూ.13.61 లక్షలు ఉంటుందని తెలిపారు. చోరీలకు పాల్పడుతు న్న ఐదుగురు నిందితులు అంతా సమీప బంధువులేనని చెప్పారు. పట్టుబడిన నిందితుల్లో ఎడ్ల సురేష్, నాగిళ్ల ముత్తయ్యలు ఏడాది క్రితం తిప్పర్తి మండలంలో ఆగి ఉన్న రైల్వే బోగీలో 39 బ్యాటరీలను చోరీ చేయగా ఈ కేసులో రైల్వే పోలీసులు అరెస్టు చేయగా జైలుశిక్ష అనుభవించినట్లు తెలిపారు. జైలుకు వెళ్లి వచ్చినా కూడా వీరి ప్రవర్తనలో మార్పు రాలేదని తిరిగి వ్యవసాయ మోటర్లు, ఇతర వస్తువుల చోరీలకు పాల్పడినట్లు వివరించారు. ఈ విలేకరుల సమావేశంలో నకిరేకల్ రూరల్ సీఐ కొండల్ రెడ్డి, కట్టంగూర్ ఎస్సై మునుగోటి రవీందర్, పోలీస్ సిబ్బంది బండి గిరి, యం. సత్య నారాయణ, దిండిగల శ్రీనివాస్, గంట శంకర్, రామ్మోహన్, సుధాకర్, దుర్గాప్రసాద్, వెల్లంల శంకర్ లు పాల్గొన్నారు. ఇట్టి దొంగల ముఠాను చాకచక్యంగా పట్టుకొని సొమ్మును రికవరీ చేసిన నకిరేకల్ రూరల్ సీఐ కొండల్ రెడ్డి, ఎస్సై రవీందర్, పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ప్రత్యేకంగా అభినందించినట్లు అదనపు ఎస్పీ, డిఎస్పీలు చెప్పారు.

# అక్రమంగా గంజాయి తరలిస్తున్న వారిని అరెస్టు చేసిన పోలీసులు

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఆగస్టు 5*


తెలంగాణ రాష్ట్రం ప్రతిష్టాత్మకంగా తీసుకొన్నమాదక ద్రవ్యాల నిర్మూలనలో భాగంగా అక్రమ గంజాయి రవాణా అరికట్టే చర్యలలో భాగంగా నల్గొండ జిల్లా యస్.పి శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు నార్కెట్ పల్లి ఎస్ఐ డి.క్రాంతి కుమార్ మరియు సిబ్బంది నేషనల్ హైవే65 పైన వివేర హోటల్ ముందు వాహన తనికీ చేయుచున్న సమయంలో ఒడి30జి1657, ఏపి 11 ఏజె 2372 నంబర్ ప్లేట్ గల రెండు ద్విచక్ర వాహనాల పై హైదరాబాద్ వైపు వెళుతున్న నలుగురు యువకులు అనుమానాస్పదంగా కనిపించడంతో వారిని పట్టుబడి చేసి తనికి చేయగా వాహనాల యొక్క నెంబర్ ప్లేట్స్ అసలైనవి కాకుండా మార్పిడి చేశారని నిర్ధారించుకున్న పోలసులు అనుమానితుల వద్ద నుండి 07 కిలోల గంజాయిను స్వాధీనం పరుచుకున్నారు. సోమవారం ఈ మేరకు ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో డిఎస్‌పి శివరాంరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ఒడిస్సా మల్కాన్‌గిరి కలిమెలకు చెందిన బాదల్ దాకువ, వయస్సు:35 సంవత్సరలు, జీబన్ డెపారి తండ్రి గోపాల్,వయస్తు 20,కిరణ్ బైధ్యా తండ్రి కంకరత్ బైధ్యా, వయస్సు: 19 సంవత్సరాలు,సుధాషేన్ సాలే తండ్రి శివా సాలే, వయస్సు: 21 సంవత్సరాలు, జెసిఎల్1(మైనర్ బాలుడు), వయస్సు: 17 సంవత్సరాలు, బాదల్ దాకువ ఒరిస్సా లోని మల్కాన్ గిరిలో ఉంటూ సులువుగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో గంజాయిని తక్కువ ధరకు కొని ఎక్కువ ధరకు అమ్మలనే ఉద్దేశ్యం తో హైదరాబాద్ లో గంజాయి అవసరం ఉన్న వారితో సంబంధాలు పెట్టుకొని



ఎక్కువ మొత్తంలో గంజాయి తరలిస్తే పోలీస్ వారు పట్టుబడి చేస్తారని ద్విచక్ర వాహనాల నెంబర్ ప్లేట్స్ మారుస్తూ 7 నుండి 10 కేజీల గంజాయిని తరలిస్తే, పోలీస్ వారికి చిక్కకుండా ఒరిస్సా నుండి హైదరాబాద్ కు వెళ్ళవచ్చునని తి2 నుండి తి5 లకు నియమించుకుని ఇట్టి విషయం తెలిపి వీరు హైదరాబాద్ లో ఒక ప్రదేశానికి గంజాయిని తరలిస్తే ఒక్కొకరికి 3000 రూపాయలు ఇస్తానని చెప్పగా వీరు ఒప్పుకొని, ఒరిస్సా నుంచి హైదరాబాద్ కి బైక్ లకు నకిలీ నెంబర్ ప్లేట్స్ పెట్టుకొని గంజాయిని బైక్ డిక్కీ మరియు సీట్లో వుండే ఫోమ్ తీసివేసి సీట్ నిండా గంజాయి నింపి సినీ ఫక్కీ లో ఎవరు గుర్తించకుండా అనుమానం రాకుండా తరలిస్తున్న క్రమములో నార్కెట్ పల్లి పోలీసు వారు పట్టుబడి చేసి నిందితుల వద్ద నుండి 7 కేజిల గంజాయి మరియు రెండు ద్విచక్ర వాహనాలు (స్ప్లెండర్, ప్లాటినం) స్వాదీనం చేసుకొని ఇట్టి నేరంలో వారిపై క్రిమినల్ కేసు నమోదు చేసి కోర్ట్ లో హాజరుపర్చారు. అక్రమ గంజాయి, మాదక ద్రవ్యాలు సరఫరా చేసినా, అమ్మినా, మరియు ఎవరైనా వినియోగించినా/వాడినా ఉపేక్షించేది లేదని జిల్లా యస్పి తెల్చి చేప్పారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మాదకద్రవ్య వినియోగంపై ప్రత్యేక దృష్టి పెట్టి ఉక్కుపాదంతో అణిచివేస్తామని, ఎంతటి వారినైనా ఉపేక్షించమని, యువత మాదక ద్రవ్యాలకు అలవాటు పడి భవిష్యత్తు ను నాశనం చేసుకోవద్దు అని, గంజాయి సరఫరా చేసే, అమ్మే వ్యక్తుల పైనే కాకుండా, సేవించే/వినియోగించే వ్యక్తుల పైన కూడా చట్ట పరమైన కఠినచర్యలు తీసుకుంటా మని జిల్లా ఎస్పీ హెచ్చరించన్లన్నారు. గంజాయి, మాదక ద్రవ్యాలు విక్రయాల గురించి గాని, సేవించే వ్యక్తుల గురించి గాని, ఏ రూపంలోనైనా మాదక ద్రవ్యాలను సరఫరా చేసేవారి గురించి మీకు సమాచారం తెలిసిన వెంటనే, డయల్ 100 మరియు డయల్ 8712670266 ద్వారా లేదా నేరుగా మా పోలీసు సిబ్బందికి తెలియ జేయవచ్చును. సమాచారం ఇచ్చేవారి వివరాలు గోప్యంగా ఉంచ బడతాయి. మాదకద్రవ్యాల నివారణలో ప్రజలు పోలీసు వారికి సహకరించి, మాదకద్రవ్యాల రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడంలో అందరూ పాలుపంచు కోవాలని కోరు కుంటున్నాము. ఈ కేసును నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి గారి పర్య వేక్షణలో నార్కెట్ పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ రీ.నాగరాజు గారి ఆధ్వర్యంలో, పట్టుబడి చేసిన నార్కెట్ పల్లి ఎస్ఐ డి.క్రాంతి కుమార్ మరియు వారి సిబ్బంది హెచ్‌సిలు రాము, జవహర్, రమేష్, సత్యనారాయణ, కానిస్టేబుళ్ల సత్య నారాయణ, శ్రీకృష్ణ, శివ, తిరుమల్ లను జిల్లా ఎస్పీ అభినందించి నగదు బహుమతి ప్రకటించారు.

# తెలంగాణ రాష్ట్రస్థాయి అథ్లెటిక్ ఛాంపియన్ షిప్ కు ఆకాంక్ష విద్యార్థి ఎంపిక

**హాలియా, ప్రభాతవార్త, ఆగస్టు 5:** జులై 20న మేకల అభినవ్ స్టేడియం లో జరిగిన నల్లగొండ జిల్లా అథ్లెటిక్ ఛాంపియన్ షిప్ (600 మీటర్స్) లో ఆకాంక్ష ఉన్నత పాఠశాల విద్యార్థి శీ.పవన్ కుమార్ 600 మీటర్స్ లో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు ప్రిన్సిపల్ మోదాల రవీందర్ తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థి ఈనెల 6, 7 తేదీల్లో జనగాం జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొననున్నట్లు తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థిని కరస్పాండెంట్ మేడేపల్లి మోహన్ రావు, డైరెక్టర్ ఉన్నం శ్రీనుబాబు, పీఈటి ఆవుల చంద్రశేఖర్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.



# నేరాలు-దారుణాలు

## వంతెన పైనుంచి జారిపడి కృష్ణా నదిలో పడ్డ యువకుడు

### ఎన్డీఆర్ఎఫ్ బృందాలతో ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టిన స్థానిక సీఐ





**నాగార్జునసాగర్ ప్రభాతవార్త ఆగస్టు 5** నాగార్జునసాగర్ విహారయాత్రకు వెళ్లిన శివ, అనే యువకుడు ఫోటో దిగుతు వంతెన పైనుంచి కృష్ణా నదిలో పడి గల్లంత య్యారు. మంగళవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు,యువకుని మృతదేహం కొరకు స్థానిక సీఐ శ్రీను నాయక్, ఎస్ఐ ముత్తయ్య,హాలియా ఎస్‌డిఆర్ఎఫ్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది తో ముమ్మరంగా గాలింపు,చర్యలు చేపట్టారు, స్థానిక సీఐ తెలిపిన వివరాల ప్రకారం, సోమవారం రంగారెడ్డి జిల్లా,మంచాల్ మండలం,జపాల్ గ్రామానికి చెందిన, మంథని శివ,అనే యువకుడు,తన ముగ్గురు స్నేహితులు ప్రసాద్, గణేశ్,శివ,నర్సింహ తో కలిసి నాగార్జున సాగర్ విహారయాత్రకు వచ్చారు,పైలాన్ కాలనీలో నూతన వంతెన పై మొబైల్ లో ఫోటో దిగుతూ మంథని శివ,తండ్రి,కొమరయ్య,వయసు,23 అనే యువకుడు సోమవారం సాయంత్రం సుమారు,7గంటల సమయంలో వంతెన పైనుంచి కృష్ణా నదిలో పడి గల్లంతయ్యాడని తెలిపారు, మంగళవారం మృతుని తండ్రి కొమరయ్య,ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు, మృత దేహాన్ని గాలింపు చర్యల్లో భాగంగా మంగళవారం స్థానిక విజయపురి టౌన్ ఎస్ఐ ముత్తయ్య, మరియు, ఎన్డీఆర్ఎఫ్, సిబ్బంది, స్థానిక పోలీస్ సిబ్బంది,మత్స్యకారులతో కలిసి ముమ్మరంగా కృష్ణా నదిలో గాలింపు చర్యలు చేపడుతున్నారు.

# ప్రభుత్వ ఐటిఐలో ఖాళీల కొరకు దరఖాస్తుల ఆహ్వానం

**డిండి, ఆగష్టు 5, ప్రభాతవార్త,** ప్రభుత్వ ఐ. టి. ఐ/ఏటిసి డిండి లో ఎలక్ట్రిషియన్, ఫిట్టర్ మరియు కొత్త అడ్వాన్స్డ్ కోర్సులు అనగా మాన్యు ఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ అండ్ ఆటోమేషన్, ఇండస్ట్రియల్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ మాన్యు ఫ్యాక్చరింగ్, బేసిక్ డిజైనర్ అండ్ వర్చువల్ వెరిఫైయర్ (మెకానికల్), ఆర్టిసన్ యూజింగ్ అడ్వాన్స్డ్ టూల్స్, అడ్వాన్స్డ్ సిఎన్సి మెసినింగ్ టెక్నిసియన్ మరియు మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికల్ కొత్త అడ్వాన్స్డ్ ట్రేడ్ల యందు వాక్ ఇన్ అడ్మిషన్ సీట్ల భర్తీ కొరకు పదవ తరగతి ఉత్తీర్ణులై, పద్నాలుగు సంవత్సరముల వయస్సు గలవారు ఈనెల 28వ తేదీ లోపల దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ వి. రాధాకృష్ణ ఒక ప్రకటనలో కోరారు. కొత్తగా ధరఖాస్తు చేసుకున్నవారు వివిధ ఫేజులలో దరఖాస్తు చేసి సీటు రాని వారు రిజిస్ట్రేషన్ ఫారంతోపాటు అన్నీ ఒరిజినల్ సర్టిఫికెట్లతో 06.08.2025 నుంచి 28.08.2025 ఉదయం 11.00"వాక్ ఇన్ అడ్మిషన్" కౌన్సెల్లింగ్ కు హాజరు కావాలని ప్రిన్సిపాల్ కోరారు. అడ్మిషన్ ప్రక్రియ మొత్తము రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ ఆదేశాను సారము మెరిట్ ప్రకారము నిర్వహించబడునని తెలిపారు.

# బుసిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బూట్ల పంపిణీ

**హాలియా, ప్రభాతవార్త, ఆగస్టు 5:** అనుముల మండలంలోని కొత్తపల్లి గ్రామంలో ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులు అందరికీ బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి సహకారంతో ఉచితంగా బూట్లను మంగళవారం పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థుల అభివృద్ధి ధ్యేయంగా, సర్కారు బడులను బలోపేతం చేయాలనే గొప్ప ఆశయంతో బుసిరెడ్డి ఫౌండేషన్ ముందుకు వెళుతుందని ఫౌండేషన్ తరపున విచ్చేసిన కొంపెల్లి మాజీ సర్పంచ్ దిలీప్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వ బడులను నిలబెట్టాలని సదుద్దేశంతో తమ ఫౌండేషన్ ఎప్పుడు పనిచేస్తుందని, విద్యార్థులు ఉత్తమంగా చదివి ఉన్నతంగా ఎదగడానికి తమ వంతు గా సహకారం అందజేస్తామని అన్నారు. కార్యక్రమంలో జడ్.పి.హెచ్.ఎస్ హెచ్ఎం దాస వెంకన్న, సీనియర్ ఉపాధ్యాయులు సైదులు, ప్రశాంత్, ఎంపీపీ ఎస్ కొత్తపల్లి ఉపాధ్యాయులు దివ్యలక్ష్మి, సరిత, జి.సత్యనారాయణ రెడ్డి, కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ నియోజక వర్గాలుగా తీర్చి దిద్దాలన్నదే లక్ష్యం

-.లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలలో నాణ్యత విషయంలో రాజీ పడే ప్రశ్న లేదు

-. లిఫ్టుల నిర్వహణలో రైతులు భాగస్వాములు కావాలి

-.చెరువులలో ఆక్రమణలు తొలగించి ఎఫ్ టి ఎల్ వరకు పటిష్టం చేయాలి

-.గత ప్రభుత్వం లిఫ్ట్ ఇరిగేషన్లను నిర్లక్ష్యం చేసింది

-. 15 న మోడల్ బస్ స్టేషన్ల నిర్మాణానికి శంకుస్థాపన

-.ఆర్ అండ్ బి రోడ్లు,బ్రిడ్జిస్,కమ్యూనిటీ హాల్స్,గెస్ట్ హౌసుల పై సమీక్షించిన మంత్రి.





**కోదాడ, ఆగస్టు 5, ప్రభాతవార్త:**

.కోదాడ హుజూర్ నగర్ నియోజకవర్గాలలో పలు అభివృద్ధి పనులపై వివిధ విభాగాల అధికారులతో హైదరాబాద్ లోని రాజేంద్రనగర్ ప్రొఫెసర్ జయశంకర్ యూనివర్సిటీ ఆడిటోరియం లో మంగళవారం కోదాడ శాసన సభ్యురాలు యన్ ఉత్తమ్ పద్మావతి రెడ్డి, జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ లతో కలిసి రాష్ట్ర నీటి పారుదల పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రెడ్లకుంట లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా 4460 ఎకరాలకు 47.64 కోట్ల రూపాయలతో పాలేరు వాగు పై నిర్మించటం జరుగుతుందని తెలిపారు. రాజీవ్ శాంతి నగర్ లిఫ్ట్ ఇరిగేషన్ ని 54.03 కోట్ల రూపాయలతో 5000 ఎకరాలకి పాలేరు వాగు ద్వారా అందించటం జరుగుతుందన్నారు. ళి9 లిఫ్ట్ ఇరిగేషన్ మునగాల, నడిగూడెం మండలాలకి చెందిన 3500 ఎకరాలకి 8.45 కోట్లతో నిర్మించటం జరుగుతుందని అన్నారు. మోతే లిఫ్ట్ ఇరిగేషన్ ని 244 కోట్ల రూపాయలతో 45,736 ఎకరాలకి 4.5 టి ఎం సి ల నీరు సరఫరా చేయటం జరుగుతుందని తెలిపారు.పులి చింతల ద్వారా విద్యుత్ తయారీ చేసిన నీటి ద్వారా రాజీవ్ గాంధీ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా మేళ్లచెర్వు, కోదాడ, చిలుకూరు, చింతలపాలెం మండలాలకి చెందిన 14100 ఎకరాలకు 320 కోట్ల తో నిర్మించటం జరుగుతుందని తెలిపారు. మహంకాళిగూడెం, మంచ్య తండా ఎత్తి పోతల పథకాలకి మరమ్మతులు చేపించాలని అధికారులని ఆదేశించారు. చెరువులను సర్వే చేసి కబ్జాలో ఉన్న వారిని తొలగించి సరిహద్దులు గుర్తించాలని తెలిపారు.తక్కువ ఖర్చు తో ఎక్కువ ఆయకట్టు సాగులోకి తెచ్చేందుకు స్మాల్, మీడియం లిఫ్ట్ ఇరిగేషన్ లు నిర్మిస్తున్నామని రైతుల నుండి సేకరించిన భూములకి నష్ట పరిహారం ఇస్తామని ,పైపులు భూమి లోపటి నుంచి వేసి పైన సాగు చేసుకోవచ్చు అని భూ సేకరణ విషయంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు రైతులను ఒప్పించాలని ఆదేశించారు.కోదాడ బస్ స్టాండ్ ని ఆధునికరణ బస్ స్టాండ్ గా నిర్మించుటకి 16.89 కోట్లు మంజూరు చేశామని పంద్రాగస్ట్ రోజు కోదాడ ఆధునికరణ బస్ స్టాండ్కు శంకుస్థాపన చేస్తామని, అధికారులు ఏర్పాటు చేయాలని, 6 నెలల లోపు పూర్తి చేయాలని ఆదేశించారు.ప్రయాణికులకి మెరుగైన సౌకర్యాలు అందిస్తూ,పార్కింగ్, కాంటీన్, ఏ సి వెయిటింగ్ హాల్, పిడింగ్ రూమ్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజి ఏర్పాటు చేయాలని మున్సిపల్ అధికారులకి ఆదేశించారు. కాపుగల్లు, యర్రవరం బస్సు ఏర్పాటు చేయాలని కాలేజీ విద్యార్థులు, బస్సు లు ఇబ్బంది పడుతున్నారని కాపుగల్లు కు చెందిన నంబరు సూర్యం, ఎర్రవరం కు చెందిన నలజాల శ్రీనివాసరావు లు కోరగా మంత్రి కోదాడ డిపో కి ఎక్కువ బస్ లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. చిలుకూరు యంగ్ ఇండియా రెసిడెన్సీ యల్ పాఠశాలకి రోడ్లకి అధిక ప్రాధాన్యతనిస్తూ పూర్తి చేయాలనీ ఆదేశించారు. కోదాడ నియోజకవర్గం లో 228.40 కోట్లతో 14 రోడ్ల పనులు 272 కి మి లు నిర్మిస్తున్నామని, 8 కోట్లతో మునగాల కొక్కిరేని బ్రిడ్జి నిర్మిస్తున్నామని,అనంతగిరి లో 43 కోట్లతో 3 బిల్డింగ్స్ నిర్మిస్తున్నామని,డి ఎం ఎఫ్ టి 6 పనులును 12.97 కోట్లతో నిర్మిస్తున్నామని, కమ్యూనిటీ హాల్స్ నిర్మిస్తున్నామని ఎస్ ఈ సీతారామయ్య వివరించారు.సాలర్జాంగ్ పేటలో ఈద్గా, కమ్యూనిటీ హాల్ త్వరగా పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు.

# విష ఆహారం తిని 150 గొర్రెలు మృతి

**మునగాల ఆగస్టు 5ప్రభాతవార్త**

విష ఆహారం తిని సుమారు 150 గొర్రెలు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని మొద్దుల చెరువులో చోటుచేసుకుంది . రేపాల పశు వైద్య అధికారి డాక్టర్ మమత తెలిపిన వివరాల ప్రకారం ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా, ధన్వాడ మండలం, హనుమాన్ పల్లి గ్రామానికి చెందిన కొర్ల శివకుమార్ అనే గొర్రెల పెంపకదారుడు గత రెండు రోజులుగా తనకున్న గొర్రెల మందను మండల పరిధిలోని నాగార్జునసాగర్ ఎడమ కాలువ కట్టపై మేపుతుండగా గత శనివారం గొర్రెల మంద లేటోనా కెమెరా అనే విషతుల్య మొక్క తినడం ద్వారా 150 గొర్రెలు అస్తవ్యస్తతకు గురై అడ్డం పడగా గొర్రెల పెంపకదారుడు శివకుమార్ అప్రమత్తమై కాపాడుకునే ప్రయత్నంలో నీడ నిమిత్తమై గదిలోఉంచగా,సోమవారంసాయంత్రం చూసేసరికి 150 గొర్రెలు ఎక్కడికక్కడ చనిపోగా, ఇంకా 100 గొర్రెలు అస్తవ్యస్తతకు గురై ఉన్నాయి. అని ఆమె తెలిపారు, విషతుల్య మొక్క తినడం వల్ల ఎండకు గొర్రెలు అస్తవ్యస్తతకు గురై గత రెండు రోజులుగా సరైన వైద్యం లేక మరణించాయని తెలిపారు. సదరు గొర్రెల పెంపకదారులు మన ప్రాంతానికి చెందిన వారు కాకపోవడంతో వారు తమ పశు వైద్య శాఖ వారికి సమాచారం ఇవ్వలేదని ఆమె తెలిపారు, గొర్రెలు



చనిపోవడంతో సుమారు రైతుకు 15 లక్షల వరకు నష్టం వాటిల్లి ఉంటుందని ఆమె తెలిపారు,చనిపోయిన గొర్రెల, సంఘటన స్థలాన్ని సిఐ రామకృష్ణారెడ్డి, ఎస్ఐ ప్రవీణ్ కుమార్ ,ఆర్ఐ రామారావు, సందర్శించి చనిపోయిన గొర్రెల మందను పరిశీలించారు.

# యాదగిరిగుట్ట ఆలయంలో పవిత్రోత్సవాలు

## యాగశాలలో కలశ ఆవాహనం,సుదర్శన హోమం

**యాదగిరిగుట్ట జులై 05 ప్రబాతవార్త**

యాదగిరిగుట్టలో కొలువై ఉన్న శ్రీలక్ష్మీ నరసింహస్వామి సన్నిధిలో జరుగుతున్న పవిత్రోత్స వాలలో రెండో రోజుకు చేరుకున్నాయి ఏడాదిపాటు తెలిసీ తెలియక చేసిన తప్పొప్పులు తొలగిపోవడానికి ప్రతి ఏటా ఆలయంలో ప్రత్యేక పవిత్రోత్స వాలు నిర్వహిస్తారు.పవిత్రోత్స వాల్లో భాగంగా రెండో రోజైన మంగళవారం నాడు సాయంత్రం యాగశాలలో కలశ ఆవాహనం, సుదర్శన హోమం, జితంతే హవనం చేసిన ఆలయ అర్చకులు పురోహితుల మంత్రోచ్చారణల మధ్య వేదపండితుల వేదపారాయణాల నడుమ సుదర్శన హోమాన్ని శాస్త్రోత్తంగా అంగరంగ వైభవంగా నిర్వహించారు.ప్రత్యేకముగా ఆలయ దివ్య విమాన గోపురమున సుదర్శనమునకు ఆరాధనాది ఉపచారములు అందించి తీర్థం తో అభిషేకించి పవిత్ర మాల ధారణ గావించారు. అనంతరం నిత్య లఘు పూర్ణాహుతి నివేదన తీర్థ ప్రసాద వితరణ చేసారు. రేపు ఉదయం మహా



పూర్ణాహుతి చేసి, స్వామి వారికి అమ్మవార్లకు, ఆళ్వారులకు, ఆచార్యులందరికి పవిత్ర ధారణతో ఉత్స వం ముగుస్తుంది.మూడు రోజుల పాటు జరిగే పవిత్రోత్స వాలు రేపటితో ముగుస్తాయన్నారు ఆలయ అర్చకులు




## బిజెపి జెండా దిమ్మెల నిర్మాణం

**నడిగూడెం, ఆగస్టు 5, ప్రభాతవార్త:**

బిజెపి రాష్ట్ర నాయకురాలు బండారు కవిత రెడ్డి ఆధ్వర్యంలో కోదాడ నియోజకవర్గంలో అన్ని మండలాల్లో బిజెపి దిమ్మెల నిర్మా ణం కార్యక్రమం చేపట్టినట్లు మండల బిజెపి అధ్యక్షుడు బండారు వీరబాబు తెలిపారు. చిలుకూరు మండలంలో జెండా దిమ్మెల నిర్మాణం జరుగుతుందన్నారు. నిర్మాణం అనంతరం పార్టీ జెండాలను ఆవిష్కరించనున్నట్లు పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో అన్ని గ్రామాల్లో జెండా దిమ్మెల నిర్మాణము చేపట్టాలని నిర్ణయించామన్నారు. ఈ కార్యక్రమాన్ని పార్టీ నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలని కోరారు.

## వెదజల్లే పద్ధతికి ప్రాధాన్యత

**నడిగూడెం, ఆగస్టు 5, ప్రభాతవార్త:**

మండలంలో రైతులు వానాకాలం వ్యవసాయ పనులలో భాగంగా వెదజల్లే పద్ధతికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. వ్యవసాయ శాఖ అధికారులు, స్వచ్ఛంద సంస్థలు వెదజల్లే పద్ధతిపై రైతులకు గ్రామాల్లో అవగాహన కల్పిస్తునడంతో రైతులు ప్రాధాన్యత ఇస్తున్నారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి సాధించవచ్చు. రామాపురం, రత్నవరం, నడిగూడెం, తెల్లబెల్లి, శ్రీరంగాపురం, సిరిపురం, వల్లపురం తదితర గ్రామాలలో వెదజల్లే పద్ధతి వేగవంతంగా సాగుతుంది. ప్రతి సంవత్సరం ఈ పద్ధతిలో వ్యవసాయం చేసే రైతుల సంఖ్య పెరుగుతుంది. రైతులు కూడా అధికారుల నుండి తగిన సూచనలు సలహాలు తీసుకొని వెదజల్లే పద్ధతిపై అవగాహన పెంపొందించుకుంటున్నారు. వ్యవసాయ రంగంలో నూతన విధానాలను అవలంబిస్తున్నారు. తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి సాధించే విధానాలను రైతులు ఆలంబిస్తున్నారు.నూతన యంత్ర పరికరాలను వినియోగిస్తూ పెట్టుబడి తగ్గించుకుంటున్నారు. ముందు ముందు వెదజల్లే పద్ధతికి మరింత ప్రాధాన్యత ఇచ్చే విధంగా రైతులు ముందుకు సాగుతున్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్



**యాదగిరిగుట్ట ఆగస్టు 5 ప్రభాతవార్త**

యాదగిరిగుట్ట పరిధిలోని యాదగిరిపల్లిలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల ను జిల్లా కలెక్టర్ హనుమంతరావు మంగళవారం పరిశీలించారు. మున్సిపాలిటీ లో ఇంద్రమ్మ పరిస్థితిని అడిగి తెలుసుకున్నాడు.





# ప్రజానాట్యమండలి జిల్లా జానపదవీధినాటకోత్సవాల ను జయప్రదం చేయండి

రామన్నపేట, ఆగస్టు 5 ప్రభాతవార్త

ఈనెల 20,21 రామన్నపేటలో జరిగే ప్రజానాట్యమండలి జిల్లా స్థాయి జానపద వీధి నాటకోత్సవాలను జయప్రదం చేయాలని మాజీ ఎమ్మెల్సీ ,జానపదవీధి నాటకోత్సవాల ఆహ్వాన సంఘం గౌరవ అధ్యక్షుడు చెరుపల్లి సీతారాములు పిలుపునిచ్చారు. స్థానిక కే.జే భవన్ లో ప్రజానాట్యమండలి కళాకారులతో కలిసి సోమవారం కరపత్రాన్ని ఆవిష్కరించి, అనంతరం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ ప్రజా కళలు పోరాట ఆయుధాలని అనేక ఉద్యమాలకు కళా కారులే ముందుండి నడిపిస్తున్నారని తెలిపారు. ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో రామన్నపేటలో గ్రామీణ కళాకారులను జిల్లా వ్యాప్తంగా అనేక మందిని ఏకం చేసి జానపద జాతర నిర్వహిస్తున్నట్లు,జానపద వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న గ్రామీణ కళాకారులకు కనీసం గుర్తింపు లేదని వారికి ప్రభుత్వం గుర్తింపు కార్డుల అందించి సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. వస్తున్న పాశ్చాత్య విష సంస్కృతి మూలంగా గ్రామీణ కళలు పట్టుతప్పుతున్నాయని. విష సంస్కృతి నేటి యువత మెదళ్లను కబలిస్తుందని వాపోయారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న జానపద వృత్తి కళాకారులు 20, 21 తేదీల్లో అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జానపద వీధి నాటకోత్సవాల ఆహ్వాన సంఘం అధ్యక్షులు కూరెళ్ల




నరసింహాచారి, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గంటెపాక శివకుమార్,ఈర్లపల్లి ముత్యాలు, ప్రజానాట్యమండలి సీనియర్ నాయకుడు కందుల హనుమంతు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జల్లెల పెంటయ్య, ప్రజాసంఘాల నాయకులు బొడ్డుపల్లి వెంకటేశం, బల్గూరి అంజయ్య,వనం ఉపేందర్, బోయిని ఆనంద్,కల్లూరి నాగేష్, గొరిగి సోములు, తొలుపునూరి శ్రీనివాస్, ప్రజానాట్యమండలి మండల అధ్యక్ష,కార్యదర్శులు మేడి పృథ్వీ, గంటపాక శ్రీకృష్ణ, నాగటి లక్ష్మణ్,మేడి ముకుంద, మునికుంట్ల లెనిన్, సాగర్ల శేఖర్, తుర్కపల్లి నరేష్, మజ్జూర్ సాయి, పుట్టల ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన సీఐకు సన్మానం

ఆత్మకూరు(ఎం), ఆగస్టు 5 ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో నూతన సీఐగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ లింగయ్య ను మంగళవారం సన్మానించారు. మంగళవారం నేతాజీ యువజన మండలి ఆధ్వర్యంలో నూతన సీఐగా బాధ్యతలు చేపట్టిన లింగయ్యను పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయంగా పని చేస్తామని, ఫ్రెండ్లీ పోలీసింగ్ అమలు చేస్తూనే చట్టాన్ని ఉల్లంఘించే వారిపట్ల కఠినంగా వ్యవహరిస్తానని, నిషేధిత గుట్కా, గంజాయి విక్రయాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా ఆపద సమయంలో డయల్ 100 నెంబర్ కు ఫోన్ చేసి పోలీసుల సహాయాన్ని పొందాలని ఎలాంటి సమస్య వచ్చినా వెంటనే పోలీసులకు సమాచారం అందజేయాలని యువజన మండలి సభ్యులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేతాజీ యువజన మండలి అధ్యక్ష, కార్యదర్శులు దొంతరబోయిన మురళీ కృష్ణ,యాస మహేందర్ రెడ్డి, యువజన మండలి సభ్యులు బూడిద శేఖర్ గౌడ్, తవిటి రాజు, ఎలాగందుల మహేష్, చిత్తర్ల అనిల్ గౌడ్, కూరెళ్ళ వినయ్, గడ్డం సతీష్ గౌడ్, నాతీ మల్లికార్జున్ గౌడ్, కోల అఖిల్, మాద నరేష్, కందడి మధు, దిగ్గోజు భరత్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలి

భువనగిరి రూరల్ ఆగస్టు 5 ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలనలో భాగంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం కింద జర్నలిస్టులకు ఇండ్లు నిర్మించి ఇవ్వాలని తెలంగాణ జర్నలిస్టు యూనియన్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ పాషా అన్నారు. మంగళవారం టి జేయు జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిస్వార్థంగా ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తున్నారని, ఇప్పటివరకు జర్నలిస్టులకు సొంత ఇల్లు లేక అద్దె గృహాల్లో జీవనం సాగిస్తున్నారని అన్నారు. ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం కింద జర్నలిస్టులందరికీ ఇంటి స్థలాలు కేటాయించి ఇల్లు కట్టించి ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు చిన్న బత్తిని మత్యాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న, జిల్లా ఉపాధ్యక్షులు ఎండి రెహమాన్, జిల్లా ప్రచార కార్యదర్శి బైరపాక సిరిల్, జిల్లా కార్యవర్గ సభ్యులు జి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## చలో ఢిల్లీ కాంగ్రెస్ పోరుబాట కు వెళ్లిన నాయకులు

బీబీనగర్, ఆగస్టు 5 ప్రభాతవార్త



:తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఢిల్లీలో చేపట్టిన పోరుబాటలో పాల్గొనేందుకు బీబీనగర్ మండలానికి చెందిన పలువురు నాయకులు ఢిల్లీ ఎయిర్ పోర్ట్ లో మంగళవారం పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి నారాయణపేట ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి లతో కలిశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పంజాల రామాంజనేయులు గౌడ్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్, మాజీ ఎంపిటిసి గోలి నరేందర్ రెడ్డి, పంజాల వెంకటేష్ గౌడ్ నాయకులు గడ్డం బాల్ రెడ్డి, దండెం ప్రభాకర్, బద్దం వాసుదేవ రెడ్డి, భాస్కర్ రెడ్డి, సంతు గౌడ్ తదితరులు ఉన్నారు.

## బిజెపి బైక్ ర్యాలీ,కార్యకర్తల సమావేశాన్ని విజయవంతం చేయాలి

భువనగిరి రూరల్ ఆగస్టు 5 ప్రభాతవార్త :

భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం అధ్యక్షతన బిజెపి కార్యాలయంలోమంగళవారం పట్టణ కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 7న తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు యాదాద్రి భువనగిరికి వస్తున్న సందర్భంగా పట్టణ కేంద్రంలోని రైల్వే స్టేషన్ వద్ద ఘనంగా స్వాగతం పలుకుతూ బైక్ ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం ఎంఎన్ఆర్ గార్డెన్ లో జిల్లా ముఖ్య కార్యకర్తలకు స్థానిక సంస్థల ఎన్నికల సన్నద్ధత, దిశా నిర్దేశం చేయడం జరుగుతుందని కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షులు బెజ్జంకి రామకృష్ణారెడ్డి, ఊదరి లక్ష్మి, కొల్లోజు సతీష్, యాటా వెంకటేష్, పట్టణ ప్రధాన కార్యదర్శులు రాళ్లబండి కృష్ణచారి, ఉడుత భాస్కర్, కార్యదర్శులు కొలిచెలిమ మల్లికార్జున్, గుల్లన తిరుమలేష్, యువ మోర్చా అధ్యక్షులు కానుకుంట్ల రమేష్, కిసాన్ మోర్చా అధ్యక్షులు తాడూరి బాలశంకర్, ఓ బి సి మోర్చా అధ్యక్షులు కట్కమోజు ఉషాకిరణ్, రత్నపురం శ్రీశైలం, మంగు నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.



## రైలు ఢీకొని మహిళ మృతి

వలిగొండ ఆగస్టు 5 ప్రభాతవార్త:

మండలంలోని ఎదురుల్లగూడెం గ్రామానికి వెళ్లే దారిలో రైలు పట్టాలను దాటుతున్న గుళ్లనీ పోచమ్మ అనే మహిళను రైలు ఢీకొట్టడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. పోచమ్మ భువనగిరి మండలంలోని తాజ్ పూర్ గ్రామం నుండి ఎదులగూడెం గ్రామానికి వస్తుండగా రైల్వే అండర్ పాస్ బ్రిడ్జిలో నీరు నిలిచిపోవడంతో బ్రిడ్జి పై నుండి పట్టాలు దాటుతుండగా చెవులు వినపడని, కండ్లు సరిగా కనిపించని పోచమ్మ రైలును గమనించకపోవడంతో రైలు ఢీ కొట్టిందని ఆమె అల్లుడు కొండే నరసింహ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రైల్వే పోలీసులు భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించారు.

## సబ్సిడీపై వ్యవసాయ పరికరాలు

వలిగొండ ఆగస్టు 5 ప్రభాతవార్త:

2025 26 సంవత్సరానికి గాను రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సబ్సిడీపై బ్యాటరీ ఆపరేటర్ స్ప్రేయర్ లు 76, పవర్ రేటెడ్ స్ప్రేర్లు 12, రోటవేటర్స్ 4, సీడ్ కం పట్టి డ్రిల్ 1 ట్రాక్టర్ కు సంబంధించిన పరికరాలు 3, పవర్ వీడర్ 1, బ్రష్ కట్టర్ 1, పవర్ టిల్లర్ 2, స్ట్రాబెలర్ 1, బండి ఫార్మర్ 1, మొత్తం 101 పరికరాలకు గాను తొమ్మిది లక్షల ఆరువేల రూపాయలు పెద్ద రైతులకు 40 శాతం, కందకారు రైతులకు 50 శాతం సబ్సిడీపై అందజేయడం జరుగుతుంది.కావలసిన రైతులు భూమి పాస్ బుక్ జిరాక్స్ కాపీ, ఆధార్ జిరాక్స్, ఫోటోలు జర చేసి ఈనెల 14వ తేదీ లోపు తమ తమ వ్యవసాయ కార్యాలయంలో అందజేయాలని మంగళవారం మండల వ్యవసాయ అధికారిని అంజలీదేవి ఒక ప్రకటనలో తెలిపారు.

## ఢిల్లీకి వెళ్లిన కాంగ్రెస్ నాయకులు



బీబీనగర్, ఆగస్టు 5 ప్రభాతవార్త

:బీసీ రిజర్వేషన్లపై చలో ఢిల్లీ కాంగ్రెస్ పోరుబాట కార్యక్రమంలో పాల్గొనేందుకు కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి ఆధ్వర్యంలో మండలానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు మంగళవారం కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు బొమ్మ మహేష్ గౌడ్ తో కలిసి ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. 42 శాతం రిజర్వేషన్ల బిల్లు పై కేంద్ర ప్రభుత్వ తీరును నిరసిస్తూ ఢిల్లీలో జరిగే కాంగ్రెస్ పోరు బాటలో పాల్గొనేందుకు వెళ్లిన వారిలో మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి, మాజీ ఎంపీటీసీలు మన్నే బాలరాజ్, బొమ్మగాని ప్రతిభా బసవయ్య గౌడ్, పంజాల శ్రీనివాస్ గౌడ్, ఎండి మోయిన్, యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ఉప్పలంచి శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు షూ,బెల్ట్ ఉచితంగా పంపిణీ

ఆత్మకూరు(ఎం), ఆగస్టు 5 ప్రభాతవార్త:



ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అందిస్తున్నామని ఎంఈఓ మహదేవ్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని పల్లెర్ల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం పల్లెర్ల గ్రామానికి చెందిన నాయిని ధర్మపాల్ రెడ్డి సహకారంతో విద్యార్థులకు 30 వేల రూపాయల విలువగల షూ, టై, బెల్ట్‌లను ఎంఈఓ ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోమయ్య, ఉపాధ్యాయులు మోహన్, వేణు తదితరులు పాల్గొన్నారు.

## యువ చైతన్య అధ్యక్షునిగా :నరేష్

బొమ్మలరామారం ఆగస్టు 5 ప్రభాతవార్త:

బొమ్మలరామారం మండల కేంద్రంలోని యువ చైతన్య నూతన అధ్యక్షునిగా రెండవసారి ఏకగ్రీవంగా జూపల్లి నరేష్ యూత్ సభ్యులు ఏకగ్రీవంగా సోమవారం ఎన్నుకున్నారు ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు జూపల్లి నరేష్ మాట్లాడుతూ గ్రామంలో తమ యూత్ తరఫున సేవా కార్యక్రమాలు చేస్తామని వినాయక ఉత్సవాలు కాకుండా గ్రామంలో జరిగే ప్రతి పండుగకు తమ యూత్ సభ్యులు వాలంటీర్ గా పని చేస్తారని గ్రామ అభివృద్ధిలో పాలుపంచుకుంటారని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో అందే మహేష్. మేకల సత్యనారాయణ. బేతాళ విక్రాంత్. కర్ణ కంటి సాయి. భైరబోయిన శ్రీశైలం యాదవ్.శాగంటి వెంకటేష్ ముదిరాజ్. కుక్కదువ పందు.జూపల్లి భాస్కర్..

# మిషన్ కాకతీయలో కాంట్రాక్టర్లు కోట్ల రూపాయలు దోచారు

## ..గ్రౌండ్ లెవెల్ లో మిషన్ కాకతీయ పనులు సక్సెస్ కాలే ..కబ్జాకు గురైన చెరువులను సర్వే చేసి హద్దులను ఫిక్స్ చేయాలని ఆర్డీవోకు ఆదేశం. మార్నింగ్ వాక్ లో చెరువుల పరిశీలన చేసిన ఎమ్మెల్యే





*మునుగోడు ఆగస్టు 05 ప్రభాత వార్త*

గత ప్రభుత్వం మిషన్ కాకతీయ పేరు మీద వేల కోట్ల రూపాయల ఖర్చు పెట్టినప్పటికీ కాంట్రాక్టర్లు తూతు మంత్రంగా పైపైనే పనులు చేసి వేలకోట్ల రూపాయలు దోచుకున్నారని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. అన్నారు. మంగళవారం ఉదయం మండలంలోని సోలిపురం లో సమస్యలు తెలుసుకోవడానికి మార్నింగ్ వాక్ చేశారు..కబ్జాలకు గురైన సోలిపురం చెరువును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీరు సకల కోటి ప్రాణాలకు జీవనాధారమని మనిషి జీవన విధానం చెరువుల చుట్టూ అల్లుకుని ఉంటుందని అన్నారు. వర్షపు నీటి పైన ఆధారపడి రైతాంగం వ్యవసాయం చేసుకుంటారని, వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలు పెంచుకోవడానికి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న చెరువులను అభివృద్ధి చేసుకోవలసిన అవసరం ఉందన్నారు..గత ప్రభుత్వం కోట్లు ఖర్చు చేసినా గ్రౌండ్ లెవెల్ లో మిషన్ కాకతీయ పనులు సక్సెస్ కాలేదన్నారు... ప్రతి చినుకుని ఒడిసి పట్టుకొని చెరువులు నిండేలా చేసుకుంటే నిండిన చెరువు ద్వారా మూడు నాలుగు సంవత్సరాల వరకు వ్యవసాయం చేసుకోవచ్చుని, చెరువులు నిండుగా ఉండటం వల్ల భూగర్భ జలాలు కూడా పెరుగుతాయని అన్నారు... కబ్జాకు గురైన చెరువు భూములను సర్వే చేయించి హద్దులు నిర్ణయించాలని చండూరు ఆర్డిఓ శ్రీదేవిని ఆదేశించారు... మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా చెరువుల పునర్నిర్మాణంలో అందరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు... చెరువులను అభివృద్ధి చేసుకునే బాధ్యత గ్రామస్తులకే అప్పగిస్తామని చెరువుల పూడిక మట్టి తీయడం కట్టను పటిష్టం చేయడం అలుగుల మరమ్మత్తులు చేయడం వల్ల వ్యవసాయానికి దన్నుగా ఉంటుందన్నారు... పూడిక మట్టిని రైతులు తీసుకెళ్లి తమ పొలాలలో చల్లుకునే విధంగా అనుమతులు ఇవ్వాలని అధికారులకు స్పష్టం చేశారు. తదనంతరం గ్రామంలోని పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా అన్నింటిని విడతల వారీగా పరిష్కరిస్తామన్నారు.. సోలిపురం వాగు పై నిర్మిస్తున్న బ్రిడ్జిని పరిశీలించిన ఆయన గ్రామాల్లోని చిన్నచిన్న సమస్యలకు ప్రతిసారి పోలీస్ స్టేషన్లకు వెళ్ళొద్దని , గ్రామ పెద్దలందరూ కూర్చొని మాట్లాడి సమస్యలను గ్రామస్థాయిలోనే పరిష్కరించుకోవాలని గ్రామస్తులకు సూచించారు... మనం బ్రతకాలి మన చుట్టూ ఉన్న వాళ్ళు కూడా బ్రతకాలని ఆలోచనతో ప్రతి ఒక్కరూ జీవన విధానాన్ని కొనసాగించాలన్నారు.. ప్రతి చిన్న విషయానికి పోలీస్ స్టేషన్లో చుట్టూ తిరగడం వల్ల సమయం ఖర్చు వృధా అవుతుందన్నారు. గ్రామస్తులు అందరూ కలిసికట్టుగా చెరువుల పునర్నిర్మాణ యజ్ఞంలో పాలుపంచుకోవాలని పిలుపునిచ్చారు..ఈ పర్యటనలో మునుగోడు మండల నాయకులతోపాటు చండూరు ఆర్డీవో శ్రీదేవి, మునుగోడు ఇన్చార్జి తహసిల్దార్ నరేష్, ఇంచార్జ ఎంపీడీవో విజయభాస్కర్, పంచాయతీరాజ్ ఏఈ సతీష్ రెడ్డి, సర్వేయర్ నాగేశ్వరరావు లు పాల్గొన్నారు..

# కాంగ్రెస్ నేత శ్రీశైలం జన్మదిన వేడుకలు



*గట్టుప్పల్ ప్రభాతవార్త*

గట్టుప్పల్ మండలం తేరటుపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకుడు, మాజీ సర్పంచ్ వీరమల్ల శ్రీశైలం తన జన్మదిన వేడుకలను మంగళవారం ఉదయాన్నే ప్రజాసేవా మానసంతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన నియోజకవర్గ పర్యటనలో ఉన్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆశీస్సులు తీసుకుని కేక్ కట్ చేసి, స్వీట్లను పంచుతూ పుట్టినరోజు వేడుకలను జరిపారు. తేరటుపల్లి గ్రామంలో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ప్రత్యేక అతిథిగా పాల్గొని శ్రీశైలంకు శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చలమల్ల వెంకటరమణారెడ్డి, సాపిడి ఉపేందర్, పగిళ్ల కోటి, అశోక్, అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు. గ్రామ అభివృద్ధికి ఆదర్శంగా నిలిచిన నేసర్పంచ్‌గా తన పదవిలో ఉన్న సమయంలో వీరమల్ల శ్రీశైలం అనేక అభివృద్ధి కార్యక్రమాలకు కృషి చేశారు. గ్రామ ప్రజల అత్యవసర అవసరాల కోసం అంబులెన్స్ అందుబాటులోకి తేవడం, నిరుపేదలకు అంత్యక్రియల కోసం ఆర్థిక సహాయం, పిల్లల చదువుల కోసం పాఠశాలలకు నిధుల సమకూర్చడం వంటి అనేక సామాజిక కార్యక్రమాల ద్వారా ఆయన గ్రామస్థుల ఆదరణను పొందారు. హైదరాబాదులో హయత్ నగర్‌లో కూడా వేడుకల హర్షధ్వానాలుఇటు హైదరాబాద్ హయత్‌నగర్ కాలనీలోని స్వగృహంలో స్నేహితులు, పార్టీ శ్రేణుల సమక్షంలో మరొక వేడుక నిర్వహించారు. ఈ వేడుకలో సూర్యాపేట జిల్లా ఎస్పీ కొత్తపెల్లి నరసింహ పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ నరసింహ మాట్లాడుతూ, "శ్రీశైలం ప్రజల మధ్య నిస్వార్థంగా పనిచేస్తూ మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. రాబోయే రోజుల్లో ఆయన మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షి స్తున్నాం" అన్నారు. నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో దేవాలయాల నిర్మాణాలకు విరాళాలు అందించడమే కాకుండా, ఉత్సవాల సందర్భంగా అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తూ భక్తుల మనసు గెలుచుకున్నారు. సామాజిక సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ ప్రజల మన్ననలు పొందారు. వీరమల్ల శ్రీశైలం కుటుంబం భగవంతుని ఆశీస్సులతో సుఖశాంతులతో, సుభిక్షంగా ఉండాలని గ్రామ ప్రజలు ఆకాంక్షి స్తున్నారు. ఆయన ప్రజల శ్రేయస్సు కోసం నిరంతరం కృషి చేయాలని ఆశిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# ముత్యాలమ్మ గుడి చైర్మన్ గా బిక్షపతి

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఆగస్టు 5*



ఇటీవలి పునర్నిర్మాణం కాబడిన "శ్రీ శ్రీ శ్రీ ముత్యాలమ్మ గుడి" చైర్మన్‌గా విద్యావేత్త, విశ్రాంత ఉపాధ్యాయులు, చెరుగట్టు దేవస్థానం మాజీ ధర్మకర్త అయిన రాధారపు భిక్షపతి ఎన్నికైనారు. నూతన కమిటీ సభ్యులుగా ఇడుకుల్ల బిక్షమయ్య, ప్రజ్ఞాపురం రాములు, కమ్మంపాటి రాములు, మంద గిరిప్రసాద్, నడింపల్లి శ్రీహరి, గౌరవ సలహాదారులుగా బొక్క భూపాల్ రెడ్డి, యాద వెంకన్నలు నియమించబడ్డారు. వీరిని స్థానిక శాసన సభ్యులు వేముల వీరేశం అభినందిం చారు, ఈ నియామకానికి సహకరించిన గ్రామ పెద్దలు, ప్రముఖులు దూదిమెట్ల సత్తయ్య, ఐతరాజు యాదయ్య, సట్టు సత్తయ్య, పుల్లెముల అచ్చాలు, పాశం శ్రీనివాస్ రెడ్డి, సామ కొండల్ రెడ్డి, లింగాల రాములు, జేరిపోతుల భరత్, మిరియాల రాములు, జనిగ బిక్షంలకు కృతజ్ఞతలు తెలిపారు.

# రాజ్యాంగాన్ని రక్షించుకోవాలి

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఆగస్టు 4*

బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతిగా వెలుగులందిస్తున్న భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిదీ అని పిలుపునిచ్చారు మాజి ఎమ్మెల్సీ అతార్ సింగ్ .ఆదివారం మండలంలోని వివేర హోటల్లో బహుజన సమాజ్ పార్టీ సమీక్ష సమావేశానికి మాజి ఎమ్మెల్సీ బహుశా సమాజ్ పార్టీ సెంట్రల్ స్టేట్ కో ఆర్డినేటర్ అతార్ సింగ్ మాట్లాడారు. రాష్ట్రంలో అన్యాయాలపై మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని, ఆ భారత రాజ్యాంగమే బడుగు బలహీన వర్గాలకు ఆశా జీవితంఅని అన్నారు. ఈ దేశంలో భావి భారత ప్రధాని అక్క మాయావతి నాయకత్వం ప్రకృతితో సమానమని చెప్పారు. ఈ కార్యక్రమానికి బహుజన్ సమాజ్ పార్టీ సెంట్రల్ స్టేట్ కోఆర్డినేటర్ దాగిల్ల దయానంద రావు ,రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్, రాష్ట్ర జనరల్ సెక్రెటరీ గుండెల ధర్మేందర్ ,జోనల్ కోఆర్డినేటర్ కత్తుల కాన్షిరామ్ ,రాష్ట్ర కోశాధికారి ప్రణయ్, రాష్ట్ర సెక్రెటరీ బోర్డు కిరణ్, రాష్ట్ర ఆఫీస్ సెక్రటరీ అనిల్ ,జిల్లా ఇన్చార్జిలు, జిల్లా అధ్యక్షులు, జిల్లా నాయకులు ,నియోజకవర్గ నాయకులు, సెక్టార్ నాయకులు ,బూతు నాయకులు, పార్టీ సీనియర్లు, మహిళలు ,పార్టీ అభిమానులు హాజరు అయ్యారు.




# భవిత కేంద్రం ప్రారంభం



*చండూరు,5ఆగష్టు,ప్రభాతవార్త:*

చండూరు మున్సిపల్ కేంద్రంలోగల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిలతో కలిసి భవిత కేంద్రాన్ని మంగళవారం ప్రారంభించారు. మానసిక, శారీరక ఎదుగుదలలేని విద్యార్థుల బాగోగులు, చదువుపై ఎమ్మెల్యే ఆరా తీశారు. విద్యార్థులకు చాక్లెట్లు పంపిణీ చేసి, వారితో మాట్లాడారు. కార్యక్రమంలో ఆర్డీవో శ్రీదేవి, మున్సిపల్ కమీషనర్ మల్లేశం, కాంగ్రెస్‌పార్టీ కోఆర్డినేటర్ గంట సత్యం, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొరిమి ఓంకారం, మున్సిపల్ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు అనంత చంద్రశేఖర్ గౌడ్, జిల్లా నాయకులు దోటి వెంకటేష్ యాదవ్, కోడి శ్రీనివాసులు, కోడి గిరిబాబు, కావలి ఆంజనేయులు, భీమనపల్లి శేఖర్, గండూరి జనార్ధన్, నల్లగంటి మల్లేశం పాల్గొన్నారు.

# విద్యార్థులకు చేయూతగా..తమ బడికి ఆసరాగా



*నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఆగస్టు 5*

తాము చదువుకున్న పాఠశాలకు తమ వంతు సహకారంగా విద్యార్థులకు చేయూతగా మారుతున్న కాలానికి తగినట్లుగా సాంకేతికతను అందిపుచ్చుకోడానికి వీలుగా కంప్యూటర్లను అందించి పాఠశాల అభివృద్ధి పట్ల నిబద్ధతను చాటుకున్నారు పూర్వవిద్యార్థులు. నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1986-87 ఎస్ఎస్‌సి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు ప్రస్తుతం పాఠశాలలోని విద్యార్థులకు కంప్యూటర్ విద్యను అమలు చేయుటకు ఐదు డెస్క్ టాప్ కంప్యూటర్లను సోమవారం పాఠశాల హెడ్మాస్టర్ కు ప్రదానం (డొనేట్) చేశారు. 1986-87 బ్యాచ్ కి చెందిన ఎస్ఎస్‌సి విద్యార్థులు కొడిమాల కృష్ణ, కంభంపాటి రాములు, కేమ వెంకటేష్, పెందోట వనజా రాణి బృందం పాఠశాలకు విచ్చేసి 5 డెస్క్ టాప్ కంప్యూటర్లను ఇచ్చారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ ఈ పాఠశాలలో చదువుకోవడం వల్లనే ఉన్నత స్థానాలకు చేరుకున్నామని, చక్కని విద్యను అందించిన పాఠశాలకు కంప్యూటర్లను అందజేయడం ద్వారా పాఠశాల రుణాన్ని కొంతవరకు తీర్చుకున్నట్లుగా భావిస్తున్నామని చెప్పారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డి. రాములు మాట్లాడుతూ 1986-87 ఎస్ ఎస్ సి బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు పాఠశాలకు ఐదు డెస్క్టాప్ కంప్యూటర్లను ఇవ్వడం విద్యార్థులకు ఎంతో ప్రయోజనకరమని దీని ద్వారా విద్యార్థులకు ప్రతిదినం కంప్యూటర్ ఎడ్యుకేషన్ అందించడానికి అవకాశం ఏర్పడిందన్నారు. పేద మధ్యతరగతి ప్రజల బిడ్డలు చదువుకుంటున్న ఈ పాఠశాలకు కంప్యూటర్లను ప్రదానం చేసినందుకు పూర్వ విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డి.రాములు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు శ్యామల, ఆరోగ్యమ్మ, శేఖర్ రెడ్డి, రామస్వామి, వెంకట్ రాజు, కంప్యూటర్ శిక్షణ పొందుతున్న విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అసమర్థ పాలనతోనే రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడింది..

**ఇచ్చిన హామీలు తుంగలో తొక్కారు, డైవర్షన్ పాలిటిక్స్ పై శ్రద్ధ పెట్టారు...**

**నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఆగస్టు 5** కాంగ్రెస్ అసమర్థ పాలనతోనే రాష్ట్రంలో అభివృద్ధి కుంటు పడిందని ఆరోపించారు మాజి శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య.ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మార్పు పేరుతో అధికారంతోకి వచ్చిన ప్రభుత్వం ఇచ్చిన హామీలను తుంగలోతొక్కారని, డైవర్షన్ పాలిటిక్స్ పైనే పూర్తి శ్రద్ధ పెట్టి ప్రజలను అన్ని విధాలుగా మోసం చేశారని అన్నారు.సాగు, తాగు నీరులేక నల్లగొండ జిల్లా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని,ఐరన్ లెగ్ రేవంత్ రెడ్డి సిఎం అయిన తరువాత నాటి నుండి వర్షాలు తగ్గి పోయాయని ఆరోపించారు.నీటిని సద్వినియోగం చేసుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఫెయిల్ అవ్వడంతోనే భూరగ్భ జలాలు అడుగంట పోయా యన్నారు. రెండు సంవత్సరాల నుండి నల్లగొండ జిల్లా ప్రజలు నీటి విషయంలో అరిగోస పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.గతేడాది శ్రీశైలం గేట్లు ఎత్తి మూడు నెలలయినా నాగార్జున సాగర్ ద్వారా జిల్లాకి నీరు ఎందుకు ఇవ్వలేదో ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్



ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటినుండి నీటి విషయంలో నల్లగొండ జిల్లాకి తీవ్ర నష్టం జరిగిందని,శ్రీశైలం ప్రాజెక్టు ద్వారా మనకు వచ్చే నీటిని సద్వినియోగం చేసుకోవడంలో ఇరిగేషన్ శాఖ మంత్రి ఫెయిల్ అయ్యారని అన్నారు. ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అలసత్వంతోనే నల్లగొండ జిల్లా చెరువులు నింపలేకపోయారన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం సోయి తెచ్చుకొని నల్లగొండ జిల్లాకి నీళ్ల ఇచ్చే ప్రయత్నాలు చెయ్యండన్నారు.పక్క రాష్ట్ర ముఖ్యమంత్రికి రేవంత్ రెడ్డి దాసోహం అయ్యి నీటిని ఆంధ్రా ప్రాంతానికి తరలిస్తున్నారని ఆరోపించారు.కేసీఆర్ సారధ్యంలో రాష్ట్రంలోనే నల్లగొండ జిల్లాలో అత్యధిక పంటలు పండాయన్నారు.కేసీఆర్ ఉన్నపుడు నాణ్యమైన 24 గంటలు కరెంటు, ప్రాజెక్టులతో జిల్లా శష్య శ్యామలం అయ్యిందన్నారు.దేశం గర్వించదగ్గ కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి యావత్ రాష్ట్రాన్ని సస్య శ్యామలం చేసిన ఘనత కేసీఆర్ గారిదేనని గుర్తు చేశారు.రేవంత్ రెడ్డి మాటలు కోటలు దాటు తున్నాయి అభివృద్ధి మాత్రం శూన్యం, జిల్లాకి సీఎం అనేకసార్లు వచ్చిన ఒక్క పైసా కూడా ఇచ్చిన దాఖలాలు లేవన్నారు.స్థానిక సంస్థల ఎన్నిక కోసమే సన్నబియ్యం, రేషన్ కార్డుల పంపిణీ అంటూ హంగామా చేస్తున్నారని, కేసీఆర్ హయాంలో నకిరేకల్ నియోజకవర్గంలోనీ చెరువు లన్నీ వర్షాకాలం మాదిరే నీటితో కళకళలాడే వన్నారు. నకిరేకల్ నియోజకవర్గంలో మట్టి అమ్ముకునేందుకు చెరువులు ఎండ బెడుతున్నారని ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. చెరుకుపల్లి గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామాల్లో విచ్చలవిడిగా చెరువుల్లో మట్టిని అమ్ముతున్నారు.స్థానిక ఎమ్మెల్యేకి సోషల్ మీడియా ఆర్భాటం తప్ప పనిపై ధ్యాస లేదని, ఇప్పటికైనా రాజకీయాలుమాని ప్రజల అవసరాలు తీర్చడంపై దృష్టి పెట్టాలని సూచించారు.

# బాలరాజు స్థాయి తెలుసుకో.. జగదీష్ రెడ్డి భిక్షతోనే నీకు కార్పోరేషన్ పదవి

**మాజీ సింగిల్ విండో చైర్మన్ నూక సైదులు**

**కట్టంగూర్, ఆగస్టు 5, ప్రభాతవార్త,** ఉమ్మడి నల్లగొండ జిల్లాను అభివృద్ధి పథంలో నడిపి బీఆర్ ఎస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేసిన మాజీమంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డిని విమర్శించే స్థాయి మాజీ షిప్ అండ్ గోట్స్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజుకు లేదని మాజీ కట్టంగూరు సింగిల్ విండో చైర్మన్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు నూక సైదులు యాదవ్ మండిపడ్డారు. మంగళవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ ఆవిర్భావం నుండి కెసిఆర్ వెన్నంటి ఉంటూ ఉద్యమంలో జగదీష్ రెడ్డి కీలకపాత్ర వహించారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఉమ్మడి నల్లగొండ జిల్లాను అభివృద్ధి పథంలో నిలపడంతో పాటు కాంగ్రెస్ కంచుకోటగా ఉన్న నల్లగొండను గులాబీ కొండగా మార్చిన జగదీష్ రెడ్డిని విమర్శిస్తూ మీడియా సంస్థలకు లేఖలు పంపడం ప్రచార ఆర్భాటం కోసమే అన్నారు. తెలంగాణ ఉద్యమం పేరుతో విద్యార్థి నాయకునిగా ఎదిగిన బాలరాజుకు జగదీశ్ రెడ్డి దయతోనే రాష్ట్ర కార్పోరేషన్ చైర్మన్ పదవి లభించిందన్నారు. ఆయన దయతో పదవి పొంది గుర్తింపు సాధించి నేడు స్థాయి మరచి విమర్శలు చేసినంత మాత్రాన జగదీశ్ రెడ్డి వన్నెతగ్గదన్నారు. మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి, తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్లను అవమానం పరిచేలా విమర్శలు చేసిన బాలరాజు తక్షణమే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. గ్రామంలో వార్డ్ మెంబర్ కూడా గెలవలేని ఆయన విమర్శలు చేసి పెద్ద స్థాయి నాయకునిగా ఎదగలేద ని హితవు చెప్పారు. ఏనాడు నకిరేకల్ నియోజకవర్గంలో కనిపించని ఆయన స్థానికులైన కొందరు నాయకులకు జగదీశ్ రెడ్డి వల్ల అన్యాయం జరిగిందని ఆరోపించడం హాస్యాస్పదమన్నారు. విద్యార్థి సంఘం నాయకుని పేరుతో ఆయన చేసిన దందాలన్నీ అందరికీ తెలిసినవేనని ఆరోపించారు. జగదీశ్ రెడ్డి దయతో ఎదిగి ఆయననే విమర్శించడం తల్లిపాలు తాగి రొమ్ము తన్నిన చందంగా ఉందన్నారు. బాలరాజు యాదవ్ చిల్లర వేషాలు మానుకుంటే పార్టీ కార్యకర్తలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ విలేకర్ల సమావేశంలో బీఆర్ఎస్ మండల నాయకులు మేకల రమేష్, శివా తదితరులు పాల్గొన్నారు



# వికలాంగుల పెన్షన్ 6000 గా ఇవ్వాలి



**చిట్యాల, ఆగస్టు 5, ప్రభాతవార్త** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీ ఇచ్చిన విధంగా వికలాంగులకు 6000 రూపాయల పెన్షన్ ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవింద్ నరేష్ మాదిగ డిమాండ్ చేశారు. మంగళవారం ఎమ్మార్పీఎస్ విహెచ్పిఎస్ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు వికలాంగుల పెన్షన్ 6000, చేయూత పెన్షన్ దారులను 4000 గా హామీ ఇచ్చారని, ఈనెల ఓటు వేయండి వచ్చే నెల పెరిగే పెన్షన్ తీసుకోండి అని హామీ ఇచ్చి 20 నెలలు దాటిన ఒక రూపాయి కూడా పెంచలేదని విమ ర్శించారు. ఈనెల 11న వికలాంగుల, చేయూత పెన్షన్ దారుల మహాసభను చిట్యాల లో నిర్వహిస్తున్నట్లు, ఈ మహాసభకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా హాజరవుతారని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షుడు బకరం శ్రీనివాస్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మునుగోడు ఇంచార్జ్ మేడి శంకర్ మాదిగ, విహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షుడు కొత్త వెంకన్న యాదవ్, రాష్ట్ర నాయకుడు హైమత్ ఖాన్, ఎంఆర్పిఎస్ నార్కట్పల్లి మండల ఇన్చార్జ్ ఎరసాని గోపాల్ మాదిగ, చిట్యాల మండల అధ్యక్షుడు మేడి కృష్ణ మాదిగ, విహెచ్పిఎస్ నాయకులు సామ రవీందర్ రెడ్డి, తుమ్మల లక్ష్మారెడ్డి తదితరులు ఉన్నారు.

# లయన్స్ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక

*కట్టంగూర్, ఆగస్టు 5, ప్రభాతవార్త,*



మండల కేంద్రంలోని సాందీపని ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ బుడిగె శ్రీనివాసులు, లయన్స్ క్లబ్ జిల్లా గ్యాట్ లీడర్ ఎర్ర శంభులింగారెడ్డి ఆధ్వరంలో నిర్వహించిన సమావేశంలో కట్టంగూర్ మండల లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. లయన్స్ క్లబ్ మండల నూతన అధ్యక్షులుగా మండలంలోని ఈదులూరు గ్రామానికి చెందిన చిక్కు శేఖర్, కార్యదర్శిగా కట్టంగూరు మండల కేంద్రానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త గుడిపాటి శివప్రసాద్, కోశాధికారిగా సాందీపని పాఠశాల కరస్పాండెంట్, సీనియర్ జర్నలిస్టు పోగుల రాములు, ఉపాధ్యక్షు లుగా జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు రెడ్డిపల్లి సాగర్, కల్లూరి వెంకటేశం, సహాయ కార్యదర్శిగా బసవోజు వినోద్ కుమార్, జిఎస్పిగా ఆకవరపు బ్రహ్మాచారి, కక్కిరేణి నవీన్, తవిడబోయిన నరసింహ, బొల్లోజు వెంకటా చారి, చెరుకు శ్రీనివాస్, పున్న సుందరయ్య ఎంపికయ్యారు. ఈ సందర్భంగా చిక్కు శేఖర్ మాట్లాడుతూ క్లబ్ తరఫున మండలంలో విస్తృతంగా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని, మా ఎన్నికల సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.




# తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరం

*నకిరేకల్. ప్రభాతవార్త. ఆగస్టు 05*



నకిరేకల్ మున్సిపాలిటీ పరిధి లోని సంతోష్ నగర్ అంగన్వాడి సెంటర్లో మంగళ వారం నాడు తల్లిపాల వారోత్స వాలు నిర్వహించారు అంగన్వాడీ టీచర్ మాట్లాడుతూపుట్టిన నాటి నుంచి తల్లిపాలు ఇవ్వడం బిడ్డ ఆరోగ్యానికి ఎంతో శ్రేయస్కరం అని చను బాలకు మించిన ఔషధం మరొకటి లేదని అవగాహన లోపాలతో శిశువులకు ముర్రు పాలు పట్టించడంలో తల్లులు నిరక్ష ్యల్ల వహిస్తున్నారని ముర్రు పాలు శిశువుకు వ్యాధి నిరోధక శక్తి ఎక్కువగా ఉంటుందని చెప్పారు సంవత్సరం వరకు తల్లిపాలు పిల్లలకు పట్టాలి పిల్లల పట్ల తల్లులు తీసుకోవలసిన జాగ్రత్తలు గర్భిణీలు తీసుకోవాల్సి న పౌష్టికాహారం గురించి అంగన్వాడీ టీచర్ కమల వివరించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఆయా లలిత గర్భిణీ స్త్రీలు నాగజ్యోతి నవ్య జింజిరాల స్వాతి తదితరులు పాల్గొన్నారు

# తల్లిపాలే బిడ్డకు మొదటి టీకా

*చిట్యాల, ఆగస్టు 5, ప్రభాతవార్త*



బిడ్డకు తల్లిపాలే మొదటి టీకా అని ఏ సి డి పి ఓ వెంకటమ్మ అన్నారు. మంగళవారం స్థానిక అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. బిడ్డ పుట్టిన అరగంటలోపు తల్లిపాలు పట్టిస్తే బిడ్డకు వరమని తెలిపారు. తల్లిపాల ప్రాముఖ్యత తల్లికి బిడ్డకు ఎంతో సురక్షి తమని, తల్లులు పౌష్టికఆహారం తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సునీత, అంగన్వాడి టీచర్ దాడి అరుణ, అపర్ణ, శోభరాణి, జ్యోతి, కృష్ణవేణి తదితరులు ఉన్నారు.

# పేద ప్రజల పెన్నిధి ప్రజా ప్రభుత్వం

**నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఆగస్టు 5** పేదల ప్రజల పెన్నిధి ప్రజా ప్రపభుత్వం,అన్ని వర్గాల ప్రజల ఆశాజ్యోతి అని అన్నారు చెరువుగట్టు మాజి సర్పంచ్ నేతకాని కృష్ణ.సోమవారం గ్రామంలో మంజూరైన రేషన్ కార్డులను స్థానిక గ్రామపంచాయితీ కార్యాలయంలో పంపిణీ చేస్తూ ఆయన మాట్లాడారు. ప్రజా పాలనలో చెరువుగట్టు గ్రామంలో 40 కొత్త రేషన్ కార్డులు,70 మందికి కుటుంబ సభ్యుల జత చేసిన కార్డులు మంజూరు కావడం



జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో చెరువుగట్టు దేవాలయ మాజీ ఛైర్మన్ పున్నపురాజు యాదగిరి,గ్రామ శాఖ అధ్యక్షుడు వారాల రమేష్,పిఎసిఎస్ డైరెక్టర్ గడుసు శశిధర్ రెడ్డి,మండల కాంగ్రెస్ నాయకులు రేగట్టే నవీన్ రెడ్డి,గ్రామ పంచాయతీ కార్యదర్శి నన్నూరి రవీందర్ రెడ్డి,రేషన్ డీలర్ కొండేటి నాగలక్ష్మీవేణు,చీర లింగయ్య ,యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# ప్రజల భద్రత కే కమ్యూనిటీ కాంటాక్ట్

**అనుమానిత వ్యక్తుల సమాచారం సమీప పోలీస్ స్టేషన్ కు అందించాలి**

**సరియైన పత్రాలు లేని 120 ద్విచక్ర వాహనాలు, పది ఆటోలు,15 ఆవు దూడలు సీజ్**

**జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్**

**నల్లగొండ ప్రతినిధి ప్రభాతవార్త: ఆగష్టు05,** నేరాల నియంత్రణ చేసి ప్రజలకు బద్రత కల్పించటానికే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నామని నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ పేర్కొన్నారు. నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం తెల్లవారు జామున నకిరేకల్ పట్టణంలో కార్డనన్ సెర్చ్ ఆపరేషన్ చేపట్టారు . పట్టణంలోని 350 ఇళ్లల్లో సోదాలు నిర్వహించారు . ఈ సందర్భంగా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ సరియైన పత్రాలు లేని 120 ద్వి చక్ర వాహనాలు, 10 ఆటోలు వాహనాలు సీజ్ చేసినట్లు తెలిపారు. ఈ తనిఖీల్లో 8 మంది అనుమానితులను గుర్తించినట్లు చెప్పారు , వారిలో ఒక అస్తి సంబంధిత నేరస్తున్ని అదుపులో తీసుకున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. అలాగే ఇతర దేశాలు నుంచి వచ్చిన ముగ్గురిని అదుపులోకి తీసుకొని వారి వద్దనున్న డాక్యుమెంట్లను పరిశీలిస్తున్నట్లు వివరించారు .పట్టణంలోని కాలనీ లో ఒక షెడ్ లో అక్రమంగా ఉంచిన 15 ఆవు దూడలు లను గుర్తించి చట్టప్రకారం గోశాల కు తరలిస్తున్నట్లు పేర్కొన్నారు. గంజా సేవించినట్లుగా అనుమానం ఉన్న 18 మంది ని అదుపులోకి తీసుకొని వీరికి పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కాలనీల్లో,ఇంటి ప్రదేశాల్లో అనుమానితంగా ఎవరైనా కనబడితే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వాలని కోరారు. కొత్తగా ఇండ్లకు కిరాయిలకు వచ్చే వారి పూర్తి వివరాలు తెలుసుకున్నాకే అద్దెలకు ఇవ్వాలని సూచించారు. నేరరహిత పట్టణంగా తీర్చి దిద్దడంతోపాటు ప్రజలకు శాంతిభద్రతలు కల్పించాలని గంజాయి , మాదకద్రవాలను నిలువరించడం కోసం కృషీ చేస్తున్నామని తెలిపారు. జిల్లాలో గంజాయిని అరికట్టడం కోసం మూడు దశల్లో కార్యాక్రమాలను నిర్వహిస్తున్నామని చెప్పారు. ఎక్కడైన గంజాయి సేవిస్తున్నట్లు, విక్రయించినట్లు, కానీ రవాణా చేస్తున్నట్లు కానీ తెలిస్తే డయల్ 100 లేదా పోలీసులకు సమాచారం ఇవ్వాలని వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని చెప్పారు. తప్పుడు డాక్యుమెంట్లతో ఉన్నవారిని అదుపులోకి





తీసుకొనున్నట్లు తెలిపారు.జిల్లాలో అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా, నేర నియంత్రణకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్య క్రమంలో సీఐలు ఎస్ . రాఘవరావు, ఆదిరెడ్డి, కొండల్ రెడ్డి, కరుణాకర్, మహాలక్ష్మయ్య, 20 మంది ఎస్ఐలు, టిజి ఎస్పీ సిబ్బంది,సివిల్ పోలీసు సిబ్బంది , పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు ప్రొసిడింగ్ ఆర్డర్స్ వెంటనే ఇవ్వాలి

**మంత్రి పేదల పట్ల తమ చిత్తశుద్ధిని చాటుకోవాలి**

**నల్గొండ కలెక్టరేట్ ఆగస్టు 05, ప్రభాతవార్త:** నల్గొండ పట్టణంలో లాటరీ ద్వారా ఎంపికైన డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు ప్రొసిడింగ్ ఆర్డర్స్ ఇవ్వాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు మంగళవారం సిపిఎం డబల్ బెడ్ రూమ్ సాధన పోరాట కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించి ఏవో మోతిలాల్ కు వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ.. 2017 లో కలెక్టర్ ఆఫీస్ వెనుక భాగంలో 552 డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం ప్రారంభించారని అన్నారు. సిపిఎం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు వివిధ కార్యాలయాల ముందు అనేక ఆందోళనలు చేసిన తదుపరి 2023 మార్చిలో నల్గొండ పట్టణంలో దరఖాస్తులు స్వీకరించగా 10 వేల దరఖాస్తులు వచ్చాయని అందులో నుండి పలువురు అధికారులు పరిశీలించి మూడు వేల మందిని అర్హులుగా గుర్తించారని గుర్తు చేశారు. పట్టణంలో పలు వార్డులలో ఫంక్షన్ హాల్లో సీసీ కెమెరాలు నిఘాలో లాటరీ ద్వారా 552 మంది లబ్ధిదారులను గుర్తించారని అన్నారు. అర్హులను గుర్తించి రెండు సంవత్సరాలు దాటిన గత టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20



నెలలు అయినా కాంగ్రెస్ ప్రభుత్వం ఇండ్లు స్వాధీనపరచకుండా కాలయాపన చేస్తున్న ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ సిపిఎం రిలే నిరాహార దీక్షలు, తహసిల్దార్ కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నాలు నిర్వహించగా లాటరీ ద్వారా ఎంపిక చేసిన లబ్ధిదారులకు స్వాధీనం చేస్తామని ప్రభుత్వం ప్రకటించిందని అన్నారు. మౌలిక సదుపాయాలు కల్పిస్తామని పనులు ప్రారంభించి త్వరితగతిన పూర్తి చేయకుండా నత్తనడగా నడుస్తున్న విధానాన్ని ఖండిస్తున్నామని అన్నారు. గౌరవ మంత్రి క్యాంపు కార్యాలయం కోట్లాది రూపాయలు పెట్టి ఆరు నెలల్లో పూర్తిచేసిన చిత్తశుద్ధి పేదల ఇండ్ల నిర్మాణం పై లేకపోవడం దురదృష్టకరమని అన్నారు. ఆగస్టు 15న లాటరీ ద్వారా ఎంపికైన లబ్ధిదారులకు ప్రొసిడింగ్ ఆర్డర్స్ ఇచ్చి మిగిలిపోయిన మౌలిక సదుపాయాలను త్వరితగతిన పూర్తి చేసి వారికి స్వాధీనపరిచి పేదల పట్ల చిత్తశుద్ధిని చాటుకోవాలని అన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశం మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల దగ్గర మౌలిక సదుపాయాలు పూర్తి చేసి పేదలకు స్వాధీన పరచకపోవడం విచారకరమని అన్నారు. ఆగస్టు 15 నాటికి ప్రొసీడింగ్ ఆర్డర్స్ ఇవ్వని ఎడల ఆగస్టు 16 తర్వాత లాటరీ ద్వారా ఎంపికైన లబ్ధిదారులతో కలిసి ఆక్రమించ చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం, పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, తిప్పర్తి మండల కార్యదర్శి మన్నం బిక్షం, పట్టణ కమిటీ సభ్యులు తుమ్మల పద్మ, కోట్ల అశోక్ రెడ్డి, దండెంపల్లి సరోజ, గాదె నరసింహ, డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పోరాట సాధనా కమిటీ కన్వీనర్ అవుట రవీందర్, కమిటీ గంజి రాజేష్, కీసర ప్రశాంతి, సిరాజుద్దీన్, పగిళ్ల జయమ్మ, వెంకటమ్మ, గౌసియా, విజయలక్ష్మి, రజిని, ఝాన్సీ, యాదమ్మ, రవి, చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు

# న్యాయవాదుల సంక్షేమం, సమస్యల పరిష్కారం కోసం కృషి

**నల్లగొండ ప్రభాత వార్త ఆగస్టు 5:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా న్యాయవాదుల సంక్షేమం వారి సమస్యల పరిష్కారం లక్ష్యంగా నిరంతరం వెన్నంటి నిలుస్తానని న్యాయవాదులంతా తనతో సహకరించి తాను ఎన్నికల్లో విజయం సాధించేలా అవకాశం కల్పించాలని రావుల వెంకటరెడ్డి న్యాయవాదులను కోరారు. తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా జిల్లా కేంద్రంలో నల్గొండ పట్టణంలోని కోర్టు ఆవరణలో న్యాయవాదులను తనకు సహకరించి మొదటి ప్రాధాన్యతఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. న్యాయవాదుల సంక్షేమం, వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తూ ముందుకు సాగుతున్న తనను ఆదరించాలని ఆయన కోరారు. నల్లగొండ జిల్లా నార్కెట్పల్లి మండలం బ్రాహ్మణ వెల్లంల గ్రామ వాసిగా ఈ ప్రాంతం వానిగా న్యాయవాదుల సమస్యలతోపాటు ప్రతి ఒక్క విషయంలోనూ ఖచ్చితంగా వారి వెన్నంటి నిలుస్తానని ఆయన చెప్పారు. నల్లగొండ పట్టణంలో న్యాయవాదులంతా తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ఆయన నల్గొండ బార్ కౌన్సిల్ హాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడిన అనంతరం ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నల్గొండ బార్ అసోసియేషన్ అధ్యక్షులు కట్ట అనంతరెడ్డి, ప్రధాన కార్యదర్శి మంద నగేష్ , సీనియర్ న్యాయవాదులు గోలి అమరేందర్ రెడ్డి, కాంచనపల్లి జవహర్, జి. జవహర్లాల్, మేరెడ్డి నరసింహారెడ్డి సంధి శ్రీనివాస్ రెడ్డి, పల్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, జమీల్, కొండ శ్రీనివాస్, కిషోర్, నామిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, దాసరి యాదగిరి, భాస్కర్ రెడ్డి, మురళి, జెనిగల రాములు, అశోక్ నాంపల్లి నరసింహ, పెరుమళ్ళ శేఖర్, మొద్దు శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



# కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామాల అభివృద్ధి

**బిజెపి జిల్లా ఎస్సీ మోర్చా కార్యదర్శి ఎర్ర బిక్షపతి**



**దేవరకొండ, ఆగస్టు 05, ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందుతున్నాయని బిజెపి జిల్లా ఎస్సీ మోర్చా కార్యదర్శి ఎర్ర బిక్షపతి అన్నారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని కొండ భీమనపల్లి గ్రామంలో పోలింగ్ బూత్ అధ్యక్షుడు ఎర్ర పెద్దిరాజు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని గ్రామంలో ఇంటింటికి తిరిగి కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రచారాన్ని నిర్వహించారు. బిజెపి పార్టీకి మద్దతుగా మిస్డ్ కాల్ ఇవ్వాలని ప్రజలను ప్రోత్సహించారు. ఈ సందర్భంగా బిక్షపతి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో దేశవ్యాప్తంగా ప్రవేశ పెడుతున్న సంక్షేమ ఫలాలను ప్రజలకు చేరవేసేందుకు ప్రతి కార్యకర్త బాధ్యతగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. పోలింగ్ బూత్ స్థాయిలో పార్టీ బలోపేతం కొరకు మరింత కృషి చేయాలని కోరారు. కాంగ్రెస్ ఎన్నికలకు ముందు 420 అబద్దపు హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత మోసం చేసిందని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యవర్గ సభ్యులు ఎర్ర యాదయ్య, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్ల మండల నూతన కార్యవర్గం ఎన్నిక

**కట్టంగూర్, ఆగస్టు 5, ప్రభాతవార్త,** తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) కట్టంగూరు మండల నూతన కమిటీని మండల మహాసభలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా పెంజర్ల సైదులు, అధ్యక్షు రాలిగా చౌగోని ధనలక్ష్మి, ఉపాధ్యక్షురాలిగా ఊటుకూరి పార్వతమ్మ, గద్దపాటి పాటి భారతి, ప్రధాన కార్యదర్శిగా ఐటిపాములకు చెందిన భూపతి రేణుక, సహాయ కార్యదర్శి పెంజెర్ల అనిత, సహాయ కార్యదర్శి అంతటి పద్మావతి, కోశాధికారి స్వాతి రేణుక, సబ్ సెంటర్ లీడర్లుగా పరద సుజాత,దాసరి సుజాత, బొజ్జ సైదమ్మ, సోషల్ మీడియా కన్వీనర్ గా గడగోజు సుజాత కమిటీ సభ్యులుగా భీమనబోయిన శోభ, అబ్బగోని సంతోషలను మహాసభలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# మోడీతోనే దేశానికి మేలు



**కట్టంగూర్, ఆగస్టు 5 , ప్రభాతవార్త,** మహాసంపర్క్ అభియాన్లో భాగంగా కట్టంగూర్ మండలంలో ఐటిపాముల, రసూల్ గూడెం, రామచంద్రపురం గ్రామంలో ప్రధాని మోదీ జీ కేంద్ర ప్రభుత్వం చేపట్టిన పథకాలను ఇంటింటికీ తెలియజేస్తూ ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా నాయకులు పబ్బు వెంకటేశ్వర్లు గౌడ్ మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం చేపడుతున్న పథకాలు ప్రజలకు అన్ని రకాలుగా మేలు చేకూరుతున్నాయన్నారు. దేశ రక్షణ కేవలం బిజెపితోనే సాధ్యమన్నారు. కేంద్రంలో బిజెపి అధికారంలో లేకుంటే ఉగ్రవాదం పెచ్చు మీరుతుందన్నారు. ప్రతి ఒక్కరు బీజేపీకి మద్దతు పలకాల్సిందిగా ఈ సందర్భంగా ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కట్టంగూర్ మండలం బీజేపీ అధ్యక్షుడు నీలం నాగరాజు గౌడ్, రాములు, నాగయ్య , నాగచైతన్య, బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉచిత టై,బెల్టుల పంపిణీ




చండూరు రూరల్,5ఆగష్టు,(ప్రభాతవార్త):

కొండాపురం గ్రామంలో ఎంపి యుపిఎస్ ప్రధానోపాధ్యాయులు భూతం ముత్యాలు ప్రత్యేక చొరవ తీసుకొని గ్రామ దాతలను సంప్రదించగా,యుపిఎస్ 1నుండి 7 తరగతుల,పిఎస్ 1నుంచి 5 తరగతుల విద్యార్థులకు కొండాపురం గ్రామానికి చెందిన దాత మాజీ ఉప సర్పంచ్ గిరి కరుణాకర్ ముందుకు వచ్చి టై,బెల్టు,ఐడి కార్డులు,షూస్ ఉచితంగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి ఊట్కూరి సుధాకర్‌రెడ్డి పాల్గొని విద్య ఆవశ్యకతను తెలియజేస్తూ,దాత గిరి కరుణాకర్‌ను అభినందించారు. విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేయడంలో సహకరించిన గిరి లింగస్వామిని అభినందించారు.కార్యక్రమంలో యుపిఎస్ పాఠశాలఉపాధ్యాయులు ఏ.భద్రయ్య, వి.భగవంతురెడ్డి,జె.పావని,డి.అరుణ,ఎంపిపిఎస్ ప్రధానో పాధ్యా యులు డి.ముఖేష్,ఉపాధ్యాయుడు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## మర్రిగూడలో విద్య,వైద్యాలయాల్లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



మర్రిగూడ,5ఆగష్టు,(ప్రభాతవార్త):

మర్రిగూడ కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో ఇన్,అవుట్ పేషంట్ల సంఖ్యను పెంచాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ప్రభుత్వ వైద్యశాలల్లో సాధారణ ప్రసవాల సంఖ్యను పెంచాలని చెప్పారు.మంగళవారం కలెక్టర్ మర్రిగూడ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.డయాలసిస్ యూనిట్‌ను,ఇతర విభాగాలను సందర్శించి ఆసుపత్రిద్వారా అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించారు.అనంతరం డాక్టర్లతో సమీక్ష నిర్వహించారు.ఆసుపత్రిలో ఉన్న మౌలిక వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు.ఓపి.,ఐపి రిజిస్టర్లను ,ఏఎన్‌సి రిజిస్టర్లను తనిఖీ చేశారు.ఎక్స్ రే ప్లాంట్ పనితీరును అడిగి తెలుసుకున్నారు. కాగా ఎక్స్‌రే ప్లాంట్ యూనిట్ ఏర్పాటుకు జిల్లా కలెక్టర్ నిధులనుంచి నిధులు మంజూరు చేసిన విషయం తెలిసిందే.కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో ఐపి,ఇన్ పేషెంట్ల సంఖ్య అవుట్ పేషెంట్‌ల సంఖ్యను పెంచాలని,అదేవిధంగా ప్రసవాలు సైతం పెంచాల్సిన అవసరం ఉందని తెలిపారు.అనంతరం కలెక్టర్ కస్తూరిబాగాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి పాఠశాల పారిశుధ్యం,విద్య,భోజనం,వసతి సౌకర్యాలను పరిశీలించారు.విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా నాణ్యమైన భోజనంతోపాటు గుణాత్మక విద్యను అందించాలని ఆదేశించారు.విద్యార్థులపట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.జిల్లా కలెక్టర్ వెంట మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్,జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ మాతృనాయక్,చండూరు ఆర్డీవో శ్రీదేవి,మర్రిగూడ తహసీల్దార్ జె.శ్రీనివాసులు,పాఠశాల సిబ్బంది,అధికారులు,ప్రాథమిక వైద్యఆరోగ్య కేంద్రం డాక్టర్లు,తదితరులు ఉన్నారు.



## తెలంగాణ ఉద్యమకారులకు ఇంటి స్థలాన్ని కేటాయించాలి



.ఆలేరు ఆగస్టు 5 ప్రభాతవార్త

తెలంగాణ మలిదశ ఉద్యమకారులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీ ప్రకారం 250 గజాల ఇంటి స్థలాన్ని వెంటనే కేటాయించాలని తెలంగాణ మలిదశ ఉద్యమ కారులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు మంగళవారం ఆలేరులో తెలంగాణ మలిదశ ఉద్యమకారుల సమావేశాన్ని ఆర్ జనార్ధన అధ్యక్షతన నిర్వహించారు ఈ సందర్భంగా జేఏసీ కన్వీనర్ సుంకరి సత్యనారాయణ తదితర తదితరులకు రెండు నిమిషాలు సంతాప సూచికంగా మౌనాన్ని పాటించి జోహార్లు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన చారిత్రాత్మకమైన పోరాటాలలో ఆలేరు ప్రాంత ఉద్యమకారుల పాత మరువలేనిదని ప్రతి గ్రామము నుండి పదుల సంఖ్యలో వేలాదిమంది మలిదశ ఉద్యమాల్లో క్రియాశీలక పాత్రను పోషించారని అన్నారు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం సాయిన ఉద్యమంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం నూతన కమిటీని . కన్వీనర్ గా మొరిగాడి వెంకటేష్, కో కన్వీనర్ గా ఇక్కిరి శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమం లో రచ్చ రామ్ నరసయ్య, జంపాల శ్రీనివాస్, చిరిగే శ్రీనివాస్, బండెల సుభాష్, మొరిగాడి ఇందిరా, చెక్క వెంకటేష్, పసుపునూరి వీరేశం,ఆడెపు బాలస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## దూది వెంకటాపురంలో పల్లె నిద్రకు శ్రీకారం

రాజాపేట ఆగస్టు 5 ప్రభాతవార్త

గ్రామాల్లోని సమస్య లను స్వయంగా తెలుసుకునేందుకు గ్రామాల్లో రాత్రి బస చేయడం జరుగుతుందని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు తెలిపారు.రాజాపేట మండలం లోని దూది వెంకటాపురం గ్రామం నుండి ఈ కార్యక్రమాన్ని మొదలు పెట్టడం జరుగుతుందని తెలిపారు.బుధవారం సాయంత్రం గ్రామానికి చేరుకొని గ్రామస్తులతో ముఖా ముఖి మాట్లడటం జరుగుతుందని.ప్రభుత్వం అమలు పరుస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమా ల అమలు తీరును స్వయంగా పర్యవేక్షిస్తారు.అనర్హులేవరైనా మిగిలారా అని ఆరా తీయడం జరుగుతుంది.ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీ పనులను సమీకిస్తారు.అనంతరం జిల్లా కలెక్టర్ అదే గ్రామం లో నిద్రిస్తారు.తెల్లారితే గురువారం ఉదయం అధికారులతో కలిసి ప్రతి వార్డ్, ప్రతి కాలనీ లో తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటారు. పరిష్కరించ గలిగే సమస్యలను అక్కడిక్కడే పరిష్కరిస్తారు. తదుపరి హెల్త్ క్యాంపు, వన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు.

## గ్రామీణ వైద్యులను ప్రభుత్వం గుర్తించాలి



తుర్కపల్లి, ఆగస్టు 5 ప్రభాతవార్త

గ్రామీణ వైద్యులను ప్రభుత్వం గుర్తించాలని సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు అంబటి చెన్న కిష్టయ్య అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండల కేంద్రంలో గ్రామీణ వైద్యుల సమావేశాన్ని మండల అధ్యక్షుడు పెండెం రవి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో 24 గంటలు పేద ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందిస్తున్న గ్రామీణ వైద్యులను ప్రభుత్వం గుర్తించాలని అన్నారు. 60 సంవత్సరాలు నిండిన గ్రామీణ వైద్యులకు నెలకు పదివేల రూపాయల పెన్షన్ను అందజేయాలని కోరారు. గ్రామంలో అర్హులైన గ్రామీణ వైద్యులందరికీ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పిసికే నర్సింగరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి కందిగట్ల లక్ష్మయ్య గౌడ్ ,జిల్లా ఈసీ మెంబర్ శంకర్, జిల్లా కార్యవర్గ సభ్యుడు రాజ్ కుమార్, మండల ఉపాధ్యక్షులు కసిరె బోయిన బాలయ్య, చిలువేరు రవి, ఆకుల దేవయ్య, దుర్గయ్య, యూసుఫ్ , సత్యనారాయణ, ఎల్లేష్, సారిక, మహేష్, శేఖర్, శ్రీనివాస్, శివయ్య నాగేష్,షరీఫ్, కృష్ణ, లక్ష్మణ్, స్వామి, నరేష్, బాలచందర్, మండలంలోని వివిధ గ్రామాల గ్రామీణ వైద్యులు పాల్గొన్నారు

## ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన



నేరేడుచర్ల ,ఆగస్ట్ 5 ,ప్రభాతవార్త:

నేరేడుచర్ల మండలం కల్లూరు గ్రామంలో టీయూడబ్ల్యూజే, ఐజేయూ జాతీయ కార్యవర్గ సభ్యుడు కొంజేటి సత్యనారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చలసాని శ్రీనివాసరావుల సహకారంతో మంగళవారం సూర్యాపేట లయన్స్ క్లబ్ నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ వైద్య శిబిరంలో సుమారు 200 మందికి కంటి పరీక్షలు చేశారు. అవసరమైన వారికి ఉచితంగా కంటి ఆపరేషన్ చేయిస్తామని పేర్కొన్నారు, ఉచిత కంటి వైద్య శిబిరానికి సహకరించిన కొంజేటి సత్యనారాయణ, చలసాని శ్రీనివాసరావులకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ వైద్య శిబిరంలో వైద్యులుస్వాతి, మదన్, గ్రామ ప్రముఖులు కొడాలి పట్టయ్య, కొడాలి భాస్కర్ రావు, బుడిగె వెంకటేశ్వర్లు, వీరపునేని మురళి, కొండయ్య, సంకబుడ్డి శ్రీను, పోలంపల్లి వీరస్వామి,బుడిగెసాంబయ్య,మేకపోతుల శ్రీనివాస్, బుడిగె రంగయ్య, బోనగిరి శ్రీనివాస్, మేకపోతుల నాగరాజు, అనంతు వెంకన్న, సొల్లేటి వెంకటాచారి, మేకపోతుల పిచ్చయ్య, పోలంపల్లి వీరస్వామి, అనంతు వెంకటేశ్వర్లు, గుడిగుంట్ల అశోక్, కొడాలి భార్గవ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## 42 శాతం రిజర్వేషన్‌కు ఢిల్లీకి వెళ్తున్న బీసీ నాయకులు

రాజాపేట, ఆగస్టు 5 ప్రభాతవార్త



రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పిలుపుమేరకు 42!! బీసీ రిజర్వేషన్ల అమలుకై మంగళవారం రాజాపేట మండలంలోని బీసీ కాంగ్రెస్ నాయకులు విమానంలో ఢిల్లీకి బయలుదేరారు. ఈ సందర్భంగా రాజాపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వంలో ఉద్యమానికి బయలుదేరుతున్నట్లు చెప్పారు. మూడు రోజులపాటు ఢిల్లీలో వివిధ రూపాలలో పోరాటాలు చేపడుతున్నట్లు ఆయన వివరించారు. రాష్ట్ర రైతు విభాగం ప్రధాన కార్యదర్శి బుడిగ పెంటయ్య గౌడ్ తదితరులు ఢిల్లీకి బయలుదేరారు.

## రాజపేటలో నగర సంకీర్త

రాజాపేట ఆగస్టు 5 ప్రభాతవార్త

రాజపేట మండల కేంద్రంలో ఏకాదశి సందర్భంగా మంగళవారం ఉదయం నగర సంకీర్తన జరిగింది. మర్కుకు శ్రీ భావానంద స్వామి వారి ఆశీస్సులతో అదరాశి పల్లి శ్రీధర శర్మ ఆధ్వర్యంలో రాజపేట శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు కార్యక్రమాన్ని చేపట్టారు. హరే రామ నామ జపంతో నగర సంకీర్తన సాగింది. గ్రామంలోని అన్ని దేవాలయాలలోని దేవత మూర్తులను కొలుస్తూ నగర సంకీర్తన సాగింది. బిరు శ్రీనివాసులు, కోనూరు బిక్షపతి ఉప్పల రమేష్ తదితరులు పాల్గొన్నారు. శ్రీ రామకృష్ణ సాయి మందిరం ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. తులకు తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వచనం చేశారు. రాజపేట మండలంలోని రఘునాథపురం, చల్లూరు, కాల్వపల్లి గ్రామాలలో నగర సంకీర్తన సాగింది

## తల్లిపాల వారోత్సవాలు

రాజపేట ఆగస్టు 5 ప్రభాతవార్త



తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా రాజాపేట మండలం కేంద్రంలో మంగళవారం సూపర్వైజర్ రమణ కుమారి ఆధ్వర్యంలో గృహసందర్శన చేసి తల్లులకు తల్లిపాల ప్రాముఖ్యత గురించి వివరించారు. కచ్చితంగా ఆరు నెలల వరకు తల్లిపాలే బిడ్డకు పట్టాలని డబ్బాపాలు వాడకూడదని బాలింతలకు వివరించారు. తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానమని ప్రయోజనాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు భాగ్యలక్ష్మి ్మ, పార్వతి, చంద్రకళ, బాలింతలు, తల్లులు పాల్గొన్నారు.

## ముర్రుపాలతో రోగనిరోధక శక్తి పెరుగుతుంది

*మిర్యాలగూడ. ఆగస్టు 5 ప్రభాతవార్త:*

శిశువు జన్మించిన గంటలోపు వచ్చే ముర్రు పాల వలన బిడ్డకు రోగ నిరోధక శక్తి పెరుగుతుందని ఐసిడిఎస్ అర్బన్ సూపర్వైజర్ నజీ మా బేగం అన్నారు. తల్లిపాల వారోత్స వాలు భాగంగా మిర్యాలగూడ అర్బన్ ప్రాజెక్టు పరిధిలో గల గాంధీనగర్ సెక్టర్ లోని షాబునగర్ అంగన్వాడి కేంద్రంలో అర్బన్ సిడిపిఓ మమత ఆదేశాల మేరకు మంగళవారం నిర్వహించిన తల్లిపాల వారోత్స వాల్లో వారు మాట్లాడుతూ జన్మించిన గంటలోపు ముర్రు పాలు పట్టించడం మొదటి టీకా తో సమానమ న్నారు. బిడ్డ పుట్టిన ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని గృహ సందర్శనలో అంగన్వాడి



టీచర్లు బాలింతలకు తెలియజేయాలన్నారుబిడ్డకు ఎలాంటి ద్రవపదార్థాలు ఇవ్వవద్దని, వారికి హైజానిక్, చేతులు శుభ్రం చేసుకోవడం తదితరప అంశాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు శివ లీల, మాధవి లత, షాహిదా తదితరులున్నారు.

## బీసీ బిల్లు ఆమోదించి మోదీ చరిత్రలో నిలిచి పోవాలి

*మిర్యాలగూడ. ఆగస్టు 5 ప్రభాతవార్త*



జనాభా దామాషా ప్రకారం బీసీ రిజర్వేషన్లు పెంచి ప్రధాని మోదీ చరిత్రలో నిలిచి పో వాలని బీసీ సంఘం నల్గొండ జిల్లా అధ్యక్షులు సురేష్ యాదవ్ అన్నారు. మం గళవారం మిర్యాలగూడలో ఆయన మాట ్లాడుతూ చట్టసభలలో రిజరే ్వషన్లు లేక బీసీ లు రాజకీయంగా ఎదగలేక పోతున్నట్లు పేర్కొన్నారు. బీసీలకు చట్ట సభలలో రిజర్వేషన్లు కల్పిస్తే బీసీల ఆపద్బాంధవుడిగా మోదీ కొనియాడబడుతారన్నారు.

## బహుళ జాతి కంపెనీలు దేశాన్ని విడిచి వెళ్లేంతవరకు పోరాడుదాం

*తిరుమలగిరి ఆగస్టు 5 ప్రభాతవార్త*

విదేశీ బ్రిటిష్ సామ్రాజ్యవాదులు ఇండియాను వదిలి వెళ్లాలని డూ ఆర్ డై నినాదంతో క్విట్ ఇండియా ఉద్యమాన్ని బొంబాయిలో గాంధీ 1942 ఆగస్టు 9 న ప్రారంభించారని, కులాలు మతాలకు అతీతంగా ప్రజలు ఏకమయ్యారు. దీనితో బ్రిటిష్ వాడు ప్రత్యక్షంగా ఈ దేశాన్ని విడిచి వెళ్లాల్సి న పరిస్థితి ఏర్పడిందని తిరుమలగిరి మండలలో జరిగిన సమావేశం శిదీళీగీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలేబోయిన కిరణ్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీ వాళ్లు 200 సంవత్స రాలు దేశాన్ని పరిపాలించి ఈ దేశ సంపదను, వనరులను దోచుకెళ్ళి ఈ దేశ ప్రజలను అన్ని రకాలుగా పీడించి, దోపిడీ చేశారని దీనితో ప్రజలు విసికిపోయి ఈ దేశాన్ని బ్రిటిష్ వాళ్ళు ప్రత్యక్షంగా వదిలి వెళ్లాలని క్విట్ ఇండియా ఉద్యమం కొనసాగిందని ఆ పోరాట స్ఫూర్తితో నేడు విదేశీ బహుళ జాతి కంపెనీలు ఈ దేశ ఆర్థిక వ్యవస్థను విచ్ఛిన్నం చేస్తున్న నేపథ్యంలో బహుళ జాతి కంపెనీలు భారత్ నుండి వైదొలగాలనే డిమాండ్ తో బలమైన పోరాటాలు నిర్వహించాలని అన్నారు. భారతదేశంలో విదేశీ బహుళ జాతి కంపెనీలైనా అమెజాన్, వాల్ మార్ట్, ఓలా, ఉబర్, సింగ్వి , మోనో లాంటి సంస్థలు ఆహారం నుండి అన్ని రకాల వస్తువుల వరకు విక్రయిస్తూ దోపిడీ చేస్తున్నాయని దీనికి ఈ దేశ కార్పొరేట్ సంస్థలు దళారీలుగా వ్యవహరిస్తూ న్నారని అన్నారు. వ్యవసాయ రంగంపై పట్టు సాధించడానికి ఆ కంపెనీలు తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయని దీనికి మోడీ తొత్తుగా వ్యవహరిస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తున్నాడని విమర్శించారు. భారతదేశ ఎగుమతి వస్తువులపై 25!! సుంకం విధిస్తూ ట్రంప్ నిర్ణయించడం మనదేశ పరస్పర వాణిజ్య ఒప్పందాలను తిరస్కరించడమేనని, ప్రతీకార స్వేచ్ఛ వాణిజ్యాన్ని కొనసాగించడం సరికాదు అన్నారు. అధిక సుంకాలు విధించడంతో దేశ ఎగుమతులు తగ్గిపోయి, ఉత్పత్తులు తగ్గిపోయి, ఈ దేశంలో పరిస్థితులు దిగజారి, నిరుద్యోగం పెరిగిపోతుందని అన్నారు. మై ఫ్రెండ్ డోనాల్డ్ ట్రంప్ అని గంభీరంగా మోడీ చెప్పుకుంటుంటే మరోపక్క ట్రంపు భారత్ పై దురహంకార విధానాలను కొనసాగిస్తున్నారని అన్నారు. ఈ సుంకాల పెంపుదలతో భారత్ రెండు లక్షల 50 వేల కోట్ల రూపాయల విలువల కలిగిన ఎగుమతి ఆగిపోతుందని తీవ్రంగా నష్టపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. బహుళ జాతి కంపెనీలు భారత్ నుండి వైదొలగాలనే ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశం లో రాంచరణ్ తునుష్ బాను, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి



*మిర్యాలగూడ. ఆగస్టు 5 ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని లేదంటే, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రభావం చూపుతామనిఎస్ ఎఫ్ ఐ జాతీయ కమిటీ సభ్యులు ఖమ్మంపాటి శంకర్ అన్నారు. మంగళవారం అడవిదేవులపల్లి కి చేరిన సంఘర్షణ సైకిల్ యాత్ర ని ఉద్దేశించి జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్ తో కలిసి మాట్లాడారు. అడవిదేవులపల్లి ప్రభుత్వ పాఠశాలలో వసతులు కల్పించి, కే జి బీ వి బాలికల పాఠశాల చుట్టు ప్రహరీ గోడ నిర్మించాలని సైకిల్ యాత్ర డిమాండ్ చేశారు. విద్యాశాఖకి తక్షణమే మంత్రి ని నియమించి పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని హాస్టళ్లకు పక్కా భవనాలు నిర్మించాలని కోరుతూ నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన సైకిల్ యాత్రలో గుర్తించిన సమస్యలపై పోరాటాలు చేస్తామన్నారు. ఈకా ార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు కుర్ర సైదా నాయక్, కుంచం కావ్య, స్పందన, కోరే రమేష్, ముస్కు రవిందర్. బుడిగ వేంకటేష్, మారుపాక కిరణ్, జగదీష్, జగన్ వీరన్న, రాకేష్, భార్గవ్ శీళి, సాయి, తదితరులు పాల్గొన్నారు

## ప్రతి ఒక్కరు సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలి

*.తుంగతుర్తి . ఆగస్టు 5. ప్రభాతవార్త*



ప్రతి ఒక్కరు సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని తుంగతుర్తి లైన్స్ క్లబ్ ఉపాధ్యక్షులు తల్లాడ కేదారి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని సంతోష్ ప్రైవేట్ ఆస్పత్రి లో సూర్యాపేట జిల్లా మాజీ గవర్నర్ కోనేరు నాగేశ్వరరావు వర్ధంతిని పురస్కరించుకొని ప్రస్తుత గవర్నర్ రేపాల మదన్మోహన్ ఆదేశాల మేరకు రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సమాజంలో ప్రతి ఒక్కరు తమకు తోచిన విధంగా పేదలకు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ కోశాధికారి గుండ గాని రాము, కోఆర్డినేటర్లు ఒరుగంటి శ్రీనివాస్ ఎనగందుల సంజీవ ఎనగందుల గిరి డాక్టర్ చారి, పులుసు వెంకటనారాయణ, ఒరుగంటి సుభాష్ ,గుజ్జ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 11న జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం

*తుంగతుర్తి . ఆగస్టు 5. ప్రభాతవార్త*



మాత్రాలతో పిల్లలలో నులిపురుగులను నివారించవచ్చునని డాక్టర్ లింగమూర్తి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని రావులపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వెంపటిలో జాతీయ నులిపురుగుల దినోత్స వం పై శిక్షణ ఇచ్చి మాట్లాడుతూ ఈనెల 11న జాతీయ నులిపురుగుల దినోత్స వం ఉంటుందని అన్నారు ఒకటో సంవత్స రం నుండి 19 సంవత్స రాల లోపు పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు ఇవ్వాలని సూచించారు. 1!!2 సంవత్స రాల పిల్లలకు 1/2 ఆల్బెండజోల్ మాత్ర, 2!!19 సంవత్స రాల పిల్లలకు 1 పూర్తి టాబ్లెట్ ఇవ్వాలని అన్నారు. ఈ ఆల్బెండజోల్ మాత్రలు విద్యాశాఖ ,ఐసిడిఎస్, ఆరోగ్యశాఖ ల ఆధ్వర్యంలో పంపిణీ చేయాలని అన్నారు. మాత్రల సరఫరా ,పంపిణీ ,రికార్డుల నిర్వహణ మాప్ ఆఫ్ డే ఈనెల 18న సమర్పించాలని అన్నారు. ఈ జాతీయ నులిపురుగుల నివారణ దినోత్స వాన్ని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణాధికారి కే రవికుమార్ ,పిహెచ్ఎన్ లక్ష్మి ్మ ,ఎం ఎల్ హెచ్ పి డాక్టర్ విజయకుమార్ ,మోనిక ,సరిత ,రమ్య ,హెల్త్ అసిస్టెంట్ సోమన్న ,యాదగిరి ,చారి ,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడకు చేరుకున్న ఎస్ఎఫ్ఐ సంఘర్షణ సైకిల్ యాత్ర

*మిర్యాలగూడ. ఆగస్టు 5 ప్రభాతవార్త*



విద్యా రంగ సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో చేపట్టిన సంఘర్షణ సైకిల్ యాత్ర మంగళవారం సాయంత్రం మిర్యాలగూడకు చేరుకుంది. పట్టణంలోని సుందరయ్య చౌరస్తా వద్ద సైకిల్ యాత్రను సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డబ్బికార్ మల్లేష్, ఐద్వా, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పోలేబోయిన వరలక్ష్మి ్మ, రవి నాయక్ స్వాగతం పలికారు. విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఎస్ఎఫ్ఐ రాజీ లేని పోరాటాలు చేస్తుందన్నారు. ప్రభుత్వం విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ లను విడుదల చేయాలని, మెస్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా నాయకురాలు గోవర్ధనా, అరుణ, డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు పతాని శ్రీనివాస్, ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యులు కమ్మంపాటి శంకర్, జిల్లా అధ్యక్షులు నరేష్. జిల్లా నాయకులు సైదా నాయక్, జగన్ నాయక్, వీరన్న, రవీందర్ ,రమేష్, కావ్య, కిరణ్, స్పందన, ప్రసన్న, సంతోష్ పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

*తుంగతుర్తి. ఆగస్టు 5. ప్రభాతవార్త*

మండల కేంద్రానికి చెందిన తడకమళ్ళ రాములమ్మ క్యాన్సర్ తో బాధపడుతూ మూడు సంవత్స రాల క్రితం మృతిచెందగా ఇటీవల ఆమె భర్త తడకమళ్ళ వెంకన్న అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందడంతో వారి ఇద్దరు ఆడపిల్లలు అనాథలుగా దిక్కుతోచని పరిస్థితిలో ఉన్న వారికి మంగళవారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో 5000 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాడికొండ సీతయ్య, బిఆర్ఎస్ మండల నాయకులు గోపగాని రమేష్, గోపగాని శ్రీనివాస్, తడకమళ్ళ రవికుమార్, బొంకూరీ శ్యాంసుందర్, తడకమళ్ళ భిక్షం, బొంకూరీ మల్లేష్ , గోపాగని వెంకన్న, కొండగడుపుల శ్రీకాంత్, బొంకూరి శ్రీను, పోలెపాక రాజేష్, పోడేటి లతిప్, కడియం గోపి, కొండగడుపుల నాగరాజు పాల్గొన్నారు.

## సామర్థ్యాల పెంపుకు కృషి చేయాలి

*మిర్యాలగూడ. ఆగస్టు 5 ప్రభాతవార్త:*

విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసి వారి అభిరుచులకు అనుగుణంగా వారి పట్ల సామర్థ్యాన్ని పెంపొందించి వారికి విద్య పట్ల ఆసక్తిని పెంచాలని జిల్లా లింగ సమానత్వ సమన్వయకర్త అరుంధతి అన్నారు. మిర్యాలగూడ మండలం అవంతిపురంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని బుధవారం ఎంఈఓ బాలు నాయక్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె పాఠశాలలోని పరిసరాలను పరిశీలించడం తోపాటు నిలువల గది, వంటగది, మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. అనంతరం విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి



వారిని విషయపరిజ్ఞాన ం పై పలు ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. బాలికల విద్యతో పాటు వారి వ్యక్తిగత భద్రత, పరిశుభ్రతపై నిర్వాహకులు శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఆమె వెంట పాఠశాల ప్రత్యేక అధికారి పార్వతీ తదితరులున్నారు.

# సర్వాయి పాపన్నగౌడ్ 375 వ జయంతి ఉత్సవాలు జయప్రదం చేయండి





**హుజూర్‌నగర్ టౌన్, ఆగస్టు 5, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాదులోని రవీంద్రభారతి లో ఈనెల 10న ఆదివారం జై గౌడ జాతీయ కమిటీ అధ్యక్షుడు వట్టికూటి రామారావు గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించే శ్రీ శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని జై గౌడ సంఘం జిల్లా నాయకులు కేశగాని నాగేశ్వర రావు గౌడ్, సోమగాని నరసింహాగౌడ్ లు పిలుపు నిచ్చారు. మంగళవారం పట్టణంలోని లింగగిరి రోడ్డు లో గల కంఠమహేశ్వరస్వామి దేవాలయం ఎదుట గౌడసంఘ నాయకులతో కలిసి వారు సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ జయంతి ఉత్సవాల పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బహుజన నాయకుడు శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి కార్యక్రమం కు పెద్ద ఎత్తున తరలి రావాలని కోరారు. అనంతరం జయంతి ఉత్సవా లకు హుజూర్‌నగర్ పట్టణ సీఐ జి చరమంద రాజును కలిసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గౌడసంఘ నాయకులు పాలకూరి బాబుగౌడ్, నారగోని శంకరగౌడ్, వల్లపుదాసు కృష్ణగౌడ్, బెల్లంకొండ చిరంజీవిగౌడ్, సోమగాని రామన్న గౌడ్, రామకృష్ణగౌడ్, వంద్ల హుస్సేన్‌గౌడ్, వంద్ల నాగరాజు గౌడ్, నర్సింగ్ సోమయ్య గౌడ్, ఐల శ్రీనివాస్ గౌడ్, కాసాని నాగరాజుగౌడ్, నారగోని రఘు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




## హెడ్‌కానిస్టేబుల్‌ను అభినందించిన ఎస్పీ


**హుజూర్‌నగర్ క్రైం, ఆగష్టు 5, ప్రభాతవార్త:**



వరంగల్ జిల్లా మామునూరు పోలీస్ ట్రైనింగ్ సెంటర్ లో ఈ నెల 1, 2 తేదీలలో జరిగిన తెలంగాణ రాష్ట్ర రెండవ పోలీస్ డ్యూటీ మీట్ లో ప్రతిభ కనపరిచి పథకాలు సాధించిన సిబ్బందిని సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ అభినందించారు. హుజూర్‌నగర్ సర్కిల్ కార్యాలయంలో రైటర్ గా పనిచేస్తున్న హెడ్‌కానిస్టేబుల్ గద్దం కళ్యాణ చక్రవర్తి శాస్త్ర సాంకేతికత దర్యాప్తు(పోర్ట్రైయిట్-పార్ట్) విభాగంలో ప్రతిభకనపరిచి తృతీయ స్థానంలో రజతపతకం సాధించారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కళ్యాణచక్రవర్తి ని ఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ అదనపు ఎస్పి రవీందర్ రెడ్డి, ఏఆర్ అదనపు ఎస్పీ జనార్దన్ రెడ్డి, సూర్యాపేట డిఎస్పి ప్రసన్నకుమార్, ఏఆర్ డిఎస్పి నరసింహ చారి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కోదండ రామాలయంలో సామూహిక కుంకుమార్చనలు

**నేరేడుచర్ల, ఆగస్టు 5, ప్రభాతవార్త:**



నేరేడుచర్ల లోని తాహసిల్దార్ కార్యాలయం సమీపంలోని శ్రీ కోదండ రామాలయంలో శ్రావణమాసం సందర్భంగా మంగళవారం లక్ష్మీఅమ్మ వారికి అత్యంత భక్తి శ్రద్ధలతో వేదమంత్రాలతో సామూహిక కుంకుమార్చ నలు నిర్వహించారు. ఆలయ పూజారి బృందావనం తేజ ఆధ్వర్యంలో ఆలయంలో కొలువైన శ్రీ ఆంజనేయ స్వామికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి అనంతరం విశ్వక్సేన పూజ పుణ్యాహవాచన అమ్మవారి వెండి ప్రతిమకు అభిషేకంచేసి అమ్మవారికి భక్తులచే సామూహిక కుంకుమ అర్చన చేయించారు. అభిషేకాలు కుంకుమార్చనలో అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. కావలసిన ఏర్పాట్లను ఆలయ కమిటీ పర్యవేక్షించారు. ఈ పూజా కార్యక్రమాలలో ఆలయకమిటీ చైర్మన్ కొణతం సత్యనారాయణరెడ్డి, పులిజాల వెంకటరమణ రావు, ఉప్పల కృపాకర్, చింతకుంట్ల పూర్ణచంద్రా రెడ్డి, యడవల్లి వెంకటరెడ్డి జెట్టి వెంకటేశ్వర్లు, మాస్కెట్టి సైదయ్య, రాచకొండ విజయ్, దేవేందర్, కొణతం చిన్న లచ్చిరెడ్డి, కాంపెల్లి నారాయణరెడ్డి, రాచకొండ చంద్రశేఖర్, తాటికొండ శ్రీరామ్ రెడ్డి, తాటికొండ నర్సిరెడ్డి, మెట్టు వేణుగోపాల్ రెడ్డి, లక్ష్మారెడ్డి లతో పాటు మహిళా భక్తులు పాల్గొన్నారు.

## వైభవంగా ఏకాదశి వ్రతములు, అభిషేకములు

**మేళ్లచెరువు ఆగష్టు 5 ప్రభాతవార్త:**





స్థానిక శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో, ప్రియానగర్‌లో వేంచేసియున్న శ్రీకోదండ రామాలయంలో, శ్రీవిజయ గణపతి దేవాలయంలో, స్థానిక శ్రీపంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో మంగళవారం శ్రావణమాసోత్సవాల కార్యక్రమాలలో భాగంగా పుత్రదా ఏకాదశి సందర్భంగా ఏకాదశి వ్రతములు, పాలతో అభిషేకములు, పుష్పా లతో సహస్రనామ అర్చనలు, హనుమా చాలీసాపారాయణములు, పల్లకీ సేవలు, గుడిసేవలు, దైవనామ స్మరణ భజనలు, కీర్తనలు, విశేష అర్చనలు, ఆరాధనలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహనకృష్ణమాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసా దాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, బట్టర్ శేషు, స్వర్ణ యాజి వెంకటనారాయణ, వామదేవ శివాచార్య, మారేపల్లి పవన్ కుమారాచార్యులు, అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## మహిళ సంఘాల సభ్యులు కోటీశ్వరులు కావాలి

**మేళ్లచెరువు ఆగష్ట్ 5 ప్రభాతవార్త:** స్థానిక మండల మహిళ సమాఖ్య కార్యాలయంలో మంగళవారం జరిగిన సమావేశంలో ఏపిఎం బొల్లెపంగు సుధాకర్ మాట్లాడుతూ సమభావన మహిళసంఘాల సభ్యులంతా ప్రభుత్వ పథకాలను సక్రమంగా ఉపయోగించుకొని ప్రతి మహిళ కోటీశ్వరులు కావాలని కోరారు. యాదగిరిగుట్ట నుంచి బదిలీపై ఇక్కడకు వచ్చానని ఇక్కడ సంఘాల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటానని అన్నారు. సంఘాల నాయకురాళ్ల అందరినీ తొలిసారిగా పరిచయం చేసుకున్నారు. ఇక్కడ పనిచేస్తున్న ఏపిఎం రామిశెట్టి శ్రీనివాస్ జనగాంకు బదిలీ అయ్యారని తెలిపారు. ఈ సమావేశంలో అన్ని గ్రామాల సమభావన సంఘా ల బాధ్యులు, సంఘ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 65వ రోజుకు చేరిన పట్టణ ప్రణాళిక

**నేరేడుచర్ల, ఆగస్టు 5, ప్రభాతవార్త:**



నేరేడుచర్ల మున్సిపాలిటీలో 100 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 65వ రోజు మంగళవారం స్థానిక 9వ వార్డులోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల వెనుక భాగాన తడి, పొడి చెత్త ను ఉపయోగించి ఇంటిలో కంపోస్ట్ ఎరువు తయారు చేసుకోవడం గురించి అవగాహన కల్పించారు. డెంగ్యూ మలేరియాపై అవగాహన ర్యాలీ తీసి ప్రతి ఫ్రైడే ని డ్రైడే గా పాటించాలని ప్రజలను చైతన్య పరిచారు. రోడ్డు వెంట వున్న పిచ్చి మొక్కలు తొలగించి. నిరుపేద మహిళలను గుర్తించి సమభావన సంఘాలు, వీధి వ్యాపారులు సి ఐ జి గ్రూపులు ఏర్పాటు చేయుటకు మెప్మా, ఆర్పి లు సర్వే నిర్వహించారు. నల్లా కనెక్షన్ ఆన్లైన్ కానీ ఇండ్లను పట్టణ పరిధిలో ట్రేడ్ లైసెన్స్ ఆన్లైన్ చేయించుకోని వ్యాపార సముదాయాలను గుర్తించి వారి చేత ట్రేడ్ లైసెన్స్ కొరకు దరఖాస్తు చేయించుటకు గాను స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఓ జి. శ్రీనివాసరావు, కార్యాలయ అధికారులు, వార్డు అధికారులు, కార్యాలయ సిబ్బంది, మెప్మా ఆర్ పి లు, ప్రజా ప్రతినిధులు, సమభావన సభ్యులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## వేడి వాతావరణం ఉక్కపోతతో తల్లడిల్లుతున్న ప్రజలు

**నేరేడుచర్ల, ఆగస్టు 5, ప్రభాతవార్త:** వేసవికాలం కంటే అధికంగా వేడితో కూడిన వాతావరణం నెలకొని ఉక్కపోతతో ప్రజలు తల్లడిల్లుతున్నారు ఇంటబయట ఉష్ణోగ్రతలు తీవ్రంగా ఉండి తమ దైనందిక కార్యక్రమాల సైతంసక్రమంగా చేసుకోలేకపోతున్నారు. వ్యాపార వాణిజ్య సంస్థల్లో యజమానులు పనిచేసే కార్మికులు, కూలీలు ఆయా రంగాలలో పనిచేసే కార్మికులు వింత వాతావరణంలో తమ పనులు చేసుకోవడానికి సతమతమవుతున్నారు. గృహస్తులుసైతం గృహ అవసరాల పనులు వంట పనులు కూడా చేసుకోవడానికి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. వేసవికాలం అయిపోయి వర్షాకాలంలో కూడా వేడితో కూడిన వాతావరణం నెలకొని ఉండడం గతంలో ఎన్నడూ చూడలేదని పలువురు అభిప్రాయపడుతున్నారు. నాగార్జునసాగర్ ఆయకట్టులో సాగర్ కాలువనీరు విడుదల చేసినప్పటికీ, వర్షాకాలం అయినప్పటికీ తగ్గని ఉష్ణోగ్రతలు ఒక్కపూతతో అన్ని రంగాల వారు తీవ్ర ఆసౌకర్యానికి గురవుతున్నారు. వ్యవసాయ పనులు కూడా ఈ వాతావరణంతో సకాలంలో చేసుకోలేకపోతున్నామని రైతులు రైతు కూలీలు వాపోతున్నారు. ప్రభుత్వ కార్యాలయలలో విద్యాలయాలలో విద్యుత్ కు అంతరాయం కలిగిన సమయంలో పనులు చేయలేకపోతున్నారు. గృహాలలో ఏసీలు లేకుండా నివసించలేకపోతున్నారు. వేసవికాలం పోయివర్షాకాలం రావడంతో ఉష్ణోగ్రతలు ఉక్కపోత తగ్గిపోయి చలి వాతావరణం నెలకొంటుందని భావించిన ప్రజలకు వేసవి కాలాన్ని మించి ఉష్ణోగ్రత తీవ్రంగా ఉండి ఉక్క పోతా తగ్గలేదని, ఇలాంటి వాతావరణాన్ని బయటపడి చల్లని వాతావరణం ఎప్పుడు ఏర్పడుతుందోనని ప్రజలు ఎదురుచూస్తున్నారు.

## ఆంజనేయ స్వామికి పంచామృత అభిషేకము

**హుజూర్ నగర్ రూరల్, ఆగస్టు 5, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలోని శ్రీ ఆది వరాహ లక్ష్మీనృసింహ వేణుగోపాలస్వామి దివ్య క్షేత్రములోని క్షేత్రపాలకుడు శ్రీ ఆంజనేయ స్వామికి మంగళవారం పంచామృత అభిషేకము ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి అర్చకులు ఉదయం 108 తమల పాకులచే ఆకుపూజ, గంధ సింధూరము, పానకం, వడపప్పు, పండ్లు, నారికేళము, పులిహోర, వడమాల, ప్రసాద నివేదనలతో పూలదండ అలంకరణ సహిత పూజా కార్యక్రమం జరిపారు. భక్తులకు తీర్థ ప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ యరగాని గురవయ్య, ధర్మకర్తలు గంధం అంజయ్య, తిపిరిశెట్టి హరీష్ కుమార్, వేము ల నరసింహారావు, కోలా కృష్ణప్రసాద్, పెనుబెల్లి హనుమంతరావు, మేరిగా కవిత, ఈవో ఎంపీ లక్ష్మణరావు, గింజల నరేందర్‌రెడ్డి, వాసంతి, ఆలయ అర్చకులు ముడుంబై హరీష్‌కుమారాచార్యులు, అరుణమ్మ, లక్ష్మి, కనకమ్మ, భవ్య, వశిష్ట, ఆలయ సిబ్బంది, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## పరిశుభ్రత పాటించాలి, దోమలను నివారించాలి

**మేళ్లచెరువు, ఆగష్ట్ 5, ప్రభాతవార్త:**



మండల కేంద్రమైన మేళ్లచెరువులో మంగళవారం అంగన్‌వాడీ కేంద్రాలను ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపిడివో మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలలో పరిశుభ్రతను పాటించాలని, దోమలను నివారించాలని, చిన్నారులకు, గర్భిణీలకు, బాలింతలకు పోషకాహారములను, విద్య, వైద్యంతోపాటు పలు రాయితీలు, సౌకర్యాలను సక్రమంగా అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉల్లి ప్రియాంక, బొగ్గవరపు శ్రీదేవి, కర్నాటి లక్ష్మి, శ్రీవిద్య, శ్రీలత, రత్నకుమారి, జనిగె వెంకటనర్సమ్మ, విక్టోరియా, ఉమతోపాటు టీచర్లు, ఆయాలు, చిన్నారులు, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

# సిపిఐ రాష్ట్ర మహా సభలను జయప్రదం చేయండి



*హుజూర్‌నగర్‌టౌన్ ఆగస్ట్ 5 ప్రభాతవార్త*

ఈనెల 19 నుంచి 22వ తేది వరకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లాపూర్ మండలం షాపూర్‌నగర్‌లో జరిగే సిపిఐ పార్టీ 4వ తెలంగాణ రాష్ట్ర మహా సభలను జయప్రదం చేయాలని భారత కమ్యూనిస్ట్ పార్టీ సిపిఐ సూర్యాపేట జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. మంగళవారం హుజూర్‌నగర్ నియోజకవర్గకేంద్రంలోని సిపిఐ కార్యాలయం అనుమాల లింగయ్య భవన్‌లో జరిగిన నియోజకవర్గ స్థాయి సిపిఐ పార్టీ జిల్లా ముఖ్య నా యకులు, మండల కార్యదర్శులు, ప్రజా సంఘాల బాధ్యులు సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరై ఆయన మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్పోరేట్ అనుకూల ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తూ రైతుల హక్కులను కాలరాసే విధంగా తెచ్చిన మూడు నల్ల చట్టాలను, అంతేగాకుండా కార్మికుల హక్కులను హరించే నాలుగు కార్మిక కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రం విద్య కార్పోరేటీకరణ చేసే కుట్రలో భాగంగా నూతన విద్యా చట్టం, విద్యుత్, టెలిఫోన్ చట్టాలు అమలు చేయడంవల్ల ప్రభుత్వరంగం పూర్తిగా నిర్వీర్యం అవుతుందన్నారు. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలను భర్తీ చేస్తూ ప్రభుత్వ ఉద్యోగాలు నేరుగా పూర్తి స్థాయిలో పర్మినెంట్‌గా నింపకుండా నిరుద్యోగులను పెంచుతున్నారని ఆవేదన వ్య క్తం చేశారు. ప్రజా పంపిణీ వ్యవస్థ, రవాణ వ్యవస్థలలో మార్పుల వల్ల దేశం పురోగతి దెబ్బతింటుందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రజా వ్యతిరేక విధానా లను అడ్డుకుంటూ సామాన్యులకు, పేదలకు అండగా పార్టీ ఉంటుందని తెలిపారు. ఈనెల 19న ప్రారంభమయ్యే రాష్ట్ర మహా సభలకు సిపిఐ జాతీయ కార్యదర్శి డి.రాజాతోపాటు నల్లగొండ మాజీ ఎంపి, మాజీ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్‌రెడ్డి, జాతీయ నాయకులు కె.నారాయణలు పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశానికి సిపిఐ రాష్ట్ర కమిటి సభ్యులు ఎల్లావుల రాములు అధ్యక్షత వహించగా సిపిఐ నాయకులు ధూళిపాల ధనుంజయనాయుడు, గుండు వెంకటేశ్వర్లు, దేవరం మల్లీశ్వరి, పోకల వెంకటేశ్వర్లు, కందుల వెంకటేశ్వర్లు, ముళ్ల జానయ్య, ఎల్లావుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.




## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



*ఆలేరు ఆగస్టు 5 ప్రభాతవా ర్త*

పురపాలక సంఘం 6 వ వార్డులో పలు అభివృద్ధి పనులు మున్సిపల్ నిధులతో సీసీ రోడ్డు, డ్రైనేజీ పనులు శంకుస్థాపన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ శ్రీనివాస్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎంఎ ఎజాస్ ,ఆరో వార్డు కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ కౌన్సిలర్ అంగిడి ఆంజనేయులు, ఆరవ వార్డు అధ్యక్షులు వట్టిపల్లి శ్రీనివాస్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు కుళ్ళ నర్సింహులు,, మల్లెల శ్రీకాంత్, వల్లపు ఉప్పలయ్య, వల్లెపు కుమార్, ఆలేటి పాండు, వల్లెపు శ్రీను, వల్లెపు గణేష్, కాలనీవాసులు మార్ల సాయి, వెంకన్న, అశోక్, రాజు పాల్గొన్నారు.

## రాజపేట లో ఇద్దరు కార్యదర్శులకు నోటీసులు

## ఫేస్ అటెండెన్స్ విషయంలో నిత్యం పర్యవేక్షణ

*రాజాపేట, ఆగస్టు 5 ప్రభాతవార్త*

రాజపేట మండలంలోని ఇద్దరు గ్రామపంచాయతీ కార్యదర్శులకు ఫేస్ అటెండెన్స్ విషయంలో షోకాజ్ నోటీసులు జారీచేశారు. మండలంలో 23 గ్రామపంచాయతీలు ఉండగా 21 గ్రామపంచాయతీలకు ఓపిఎస్, మూడవ గ్రేడ్, నాలుగవ గ్రేడ్ పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు. సింగారం బూరుగుపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శులకు ఇటీవల ఫేస్ అటెండెన్స్ విషయంలో నోటీసులు జారీ చేయగా తిరిగి ఎంపీడీవోకు సమాధానం లి ఖితపూర్వకంగా ఇచ్చారు. కారోబార్ తో ఫేస్ అటెండెన్స్ ఒకరు చేయగా, మరొకరు సెల్ఫోన్ ఫోటోను పంపించినట్లు తెలిసింది. దీంతో షోకాస్ నోటీసులు జారీ కాగా వారి సమాధానాలు లిఖితపూర్వకంగా అందజేస్తూ మరోసారి ఇలాంటి పొరపాట్లు చేయనని రాతపూర్వకంగా ఎంపీడీవోకు అందజేశారు. కాగా ఎంపీడీవో కార్యాలయంలో 23 గ్రామపంచాయతీలకు చెందిన పంచాయతీ కార్యదర్శుల ఫేస్ అటెండెన్స్ పై నిత్యం పర్యవేక్షణ సీక్రెట్ గా జరుగుతోంది. దీంతో ఫేస్ అటెండెన్స్ లో కార్యదర్శులు పొరపాట్లు చేయకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు కానీ సమయపాలన పాటించడం లేదనే విషయం తెలిసింది. ఫేస్ అటెండెన్స్ విషయంలో మరిన్ని సవరణలు చేస్తే లక్ష్యాలు నెరవేరుతాయి అని ప్రజలు భావిస్తున్నారు.

## నీలి నాలిక వ్యాధి టీకాలను సద్వినియోగం చేసుకోవాలి



*తుర్కపల్లి ,ఆగస్టు 5 ప్రభాతవార్త*

న్తీలి నాలిక వ్యాధి నివారణ టీకాలను గొర్రెలు ,మేకల పెంపక దారులు సద్వినియోగం చేసుకోవాలని మండల పశు వైద్యాధికారి డాక్టర్ రామచంద్రారెడ్డి అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండల కేంద్రంలో బ్లూ టంగ్ వ్యాధి నివారణ టీకాలను గొర్రెలు, మేకలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గొర్రెలలో వైరస్ వల్ల ప్రాబ్లం ఈ వ్యాధి చెందుతుందని, ఈ వ్యాధి సోకిన జంతువులకు నాలిక నీలం రంగులోకి మారుతుందని, నోటిలో పుండ్లు రావడం, జ్వరం లాలాజలం కారడం కాళ్లలో నొప్పి వంటి లక్షణాలు కనిపిస్తాయని వ్యాధి రాకుండా వ్యాక్సిన్ ముందస్తుగా గొర్రెల ,మేకల కాపరదారులు వేసుకోవాలని అన్నారు. పశు వైద్యశాలలో వ్యాక్సిన్ అందుబాటులో ఉన్నాయని వాటిని వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ రాఘవేందర్ రెడ్డి, సామ్షాద్దీన్ , వి ఏ ప్రవీణ్, గొర్రెల కాపలదారులు పాల్గొన్నారు

## చేనేత కార్మికుల సభను విజయవంతం చేయాలి



*.ఆలేరు ఆగస్టు 5 ప్రభాతవార్త*

యాాదగిరి గుట్ట లో జరిగే చేనేత కార్మికుల దినోత్సవం సభను విజయవంతం చేయాలని మాజీ హ్యాండ్లూమ్ బోర్డు మెంబర్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్నాటి ధనుంజయ్ పిలుపునిచ్చారు. మంగళవారం ఆలేరు పట్టణంలో బిజెపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశం కు హాజరై ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఆగస్టు ఏడవ తారీఖున యాదగిరిగుట్టలో జరిగే సమావేశం కు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచందర్రావు హాజరవుతారని, జాతీయ చేనేత కార్మికులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలేరు పట్టణ ప్రధాన కార్యదర్శి సృజన్ కుమార్ , ఎలగల వెంకటేష్ , జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్నం శివకుమార్ , రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రచ్చ శ్రీనివాస్, జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి కామిటికారి కృష్ణ , అధికార ప్రతినిధి తునికి దశరథ, బూతు అధ్యక్షులు గుర్రం నరసింహ, అమృతం నరసింహ, ఏలూరు సత్యనారాయణ, రచ్చ హరికుమార్ , జిల్లా చేనేత సెల్ కన్వీనర్ బసవలింగం, ఏలూరు సత్తయ్య , తదితర చేనేత కార్మికులు పాల్గొన్నారు

## తల్లిపాలు బిడ్డకు ఎంతో శ్రేష్టకరం



*తుర్కపల్లి, ఆగస్టు 5 ప్రభాతవార్త*

త్తల్లిపాలు బిడ్డకు ఎంతో శ్రేష్టకరమని అంగన్వాడీ టీచర్ తునికి సులోచన అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామంలోని అంగన్వాడీ సెంటర్లో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా అన్ని వీధుల్లో ర్యాలీ నిర్వహించి తల్లిపాల ప్రాముఖ్యత మర్రిపాలు విశిష్టత గురించి ఆమె గర్భిణీలు ,బాలింతలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆయా కోట మాధవి, తునికి భవిత, బి భాగ్యలక్ష్మి ్ర ,జి అనుష, ఎం భాగ్య, జీ మహేశ్వరి, మహిళలు పాల్గొన్నారు

## గ్రామీణ వికాసం బీజేపీతోనే సాధ్యం



*తుర్కపల్లి, ఆగస్టు 5 ప్రభాతవార్త*

గ్రామీణ వికాసం బిజెపితోనే సాధ్యమని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పడాల శ్రీనివాస్ అన్నారు. మంగళవారం హర్ గర్ బిజెపి ప్రతి ఇంటికి బిజెపి వికసిత్ గ్రామ కార్యక్రమాన్ని తుర్కపల్లి మండల కేంద్రంలోని 66,67 బూతులలో ఇంటింటికి తిరుగుతూ కేంద్ర ప్రభుత్వ నిధులతో గ్రామంలో చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాల కరపత్రాన్ని అందజేశారు కేంద్ర ప్రభుత్వం నిధులతో ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద రెండు లక్షల 50వేల రూపాయలతోనే ఇందిరమ్మండ్ల నిర్మాణం చేస్తున్నారని, గ్రామాల్లో సిసి రోడ్లు, మోరీలు,, స్మశాన వాటికలు, లైట్లు ప్రతి అభివృద్ధి పథకాలు కేంద్ర ప్రభుత్వం నిధులు ఇస్తుందని రైతులకు సంవత్సరానికి 6000 రూపాయల సీఎం కిసాన్ పథకం ద్వారా ఇస్తుందని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీని ఆదరించి ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ యాదవ్ ,మాజీ మండల అధ్యక్షుడు కొక్కొండ లక్ష్మీ ్రనారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆకుల రమేష్, ఆకుల సైదులు, సీనియర్ నాయకుడు కందుకూరి చిన్న చలమయ్య, చాంద్ పాషా, శంకర్ నాయక్ ,మేకల పాండు, ఆకుల భాస్కర్ ,గుండబోయిన మల్లేష్, కందుకూరి వేణు ,ఎడపల్లి శేఖర్ పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ ట్రాక్టర్లే నడవాలా?...

*రాజాపేట, ఆగస్టు 5 ప్రభాతవార్త*

కాంగ్రెస్ పార్టీ కి చెందిన నాయకుల ఇసుక ట్రాక్టర్ లే నడిచే విధంగా పోలీసులు వ్యవహరిస్తున్నారని ఇతర పార్టీలకు చెందిన ఎస్కే ట్రాక్టర్ల యజమానులు మంగళవారం ఆరోపించారు. రేణిగుంట గ్రామంలో బొల్లా అజయ్ రెడ్డి, బూరుగు శేఖర్ రెడ్డి, దయ్యాల మల్లేష్ లకు ఇసుక పర్మిషన్ ఉన్నప్పటికీ ట్రాక్టర్లను పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్లారని తెలిపారు. ఇప్పటికీ మూడుసార్లు తాసిల్దారు పర్మిషన్ ఇస్తున్నారు, మరుసటి రోజు పోలీసులను పంపించి క్యాన్సల్ చేస్తున్నారు. వేరే వాళ్ళ ట్రాక్టర్లు నడిచినప్పుడు ఇటువైపు చూడడం లేదు. కేవలం ఉద్దేశపూర్వకంగానే కాంగ్రెస్ నాయకులు రేణిగుంట అధ్యక్షుడు బొద్దుల నగేష్, రాజపేట అధ్యక్షుడు ఐరన్ నవీన్ ఈ విధంగా చేస్తున్నారు. ఐరేణి నవీన్ ట్రాక్టర్ పెట్టుకుంటే ఇసుక పర్మిషన్ ఇస్తాం అని అంటున్నారని వాళ్లు వాపోయారు. తాసిల్దార్ కార్యాలయం అధికారులు, పోలీస్ అధికారులు కాంగ్రెస్ నాయకుల మాటలు వినడం విడ్డూరంగా ఉందని అందరికి సమన్యాయ దృష్టితో చూడాలని చట్టం అందరికి సమానం చట్టం అధికార పార్టీకి చుట్టం కాకూడదని వారన్నారు.



# కాళేశ్వరం పేరుతో కెసిఆర్ పై ప్రభుత్వతప్పుడు ప్రకటన ఖండిస్తున్నాం

తుంగతుర్తి. ఆగస్టు 5. ప్రభాతవార్తాష్ట్ర

కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం కమిషన్ పేరుతో కెసిఆర్ . హరీష్ రావు వేధించాలని చుస్తే ప్రజా క్షేత్రం లో ప్రతిఘటన తప్పదని హెచ్చరిక చేస్తున్నామని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ పి సి ఘోష్ కమిషన్ పూర్తి నివేదిక ను ప్రజలకు అందుకు బాటులో ఉంచాలని అన్నారు. పి సి ఘోష్ కమిషన్ నివేదిక పూర్తి సారాంశాన్ని ప్రజలకు తెలియపర్చకుండా ప్రభుత్వం చెప్పాదల్చుకున్న విషయాన్నే నివేదిక పేరుతో క్యాబినెట్ ప్రెస్ మీట్ లో ముఖ్యమంత్రి ప్రకటించాడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. నివేదిక ప్రకారం కూడా కెసిఆర్ ,హరీష్ రావులు కాని ఎక్కడ అవినీతికి పాల్పడినట్లు మీరు చెప్పిన దాంట్లో లేదని అన్నారు. అలాంటప్పుడు మీరు ఏవిధంగా వేధించే విధంగా తప్పుడు ప్రకటనలు చేస్తారని అన్నారు. ఎన్నికల ముందు మిరిచ్చిన ఆరు గ్యారాంటిలను రెండేళ్లు కావస్తున్న ప్రజలకు అందించ లేక ప్రజల్లో మీ మీద ఉన్న అసంతృప్తిని ప్రశ్నించే తాత్వాన్ని పక్క దారి పట్టించి కాల యాపన చేయడం కోసం కాళేశ్వరం కమిషన్ నివేదిక ను ముందు పెట్టారని అన్నారు. మీరు ఎలాంటి అనుమతులు లేవని చెప్పిన



అన్నింటికి రుజువులతో ఈ రోజు మా మాజి నీటిపారుదల మంత్రి ప్రజలకు , మీకు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా తెలియ పర్చడం జరిగిందని అన్నారు. కాబట్టి ఇప్పటికైనా ప్రభుత్వ పెద్దలు నిజా, నిజాలు ప్రజలకు తెలియ చెప్పాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈ సమావేశం లో పట్టణ అధ్యక్షులు గోపగాని శ్రీనివాస్. మండల నాయకులు గోపగాని రమేష్. తడకమళ్ల రవికుమార్. గోపగాని వెంకన్న. నల్లబెల్లి వెంకటేష్. పోడేటి లతిఫ్ తదితరులు పాల్గొన్నారు

# ట్రాఫిక్‌కు ఇబ్బంది కలిగిస్తే చర్యలు తప్పవు

సూర్యాపేట టౌన్, ఆగస్టు 05, ప్రభాతవార్త:

చిరు వ్యాపారులు రోడ్లను ఆక్రమించి ట్రాఫిక్ కు ఇబ్బంది కలిగించవద్దని పట్టణ సీఐ వెంకటయ్య సూచించారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో జిల్లా ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు సూర్యాపేట పట్టణ సీఐ వెంకటయ్య ఆధ్వర్యంలో పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం కుడ కుడ రోడ్డులో పర్యటించి దుకాణదారులు బోర్డులు ఇతర సామాగ్రి ఏర్పాటు చేయగా వాటిని తొలగించి మరోసారి పెడితే చర్యలు తప్పవని హెచ్చరించారు.ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా వ్యాపారాలు చేసుకుంటే మంచిదని తెలిపారు. పట్టణ ప్రజలు ఎదురుకుంటున్న ట్రాఫిక్ ఇబ్బందులను ప్రజల సహకారంతో రోడ్డులపై ఉన్న ఆక్రమణలను తొలిగించి



పాదచారాలుకు, వాహనదారులకు ఎదురు అవుతున్న ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించారు. పట్టణ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించి ఆక్రమణలను తొలిగించి ట్రాఫిక్ ఇబ్బందులను దూరం చేసిన పోలీస్, మున్సిపల్ సిబ్బందికి వాహనదారులు, ప్రజలు అభినందనలు తెలియజేశారు.

# పర్యావరణ పరిరక్షణ కోసం పాటుపడాలి



.సూర్యాపేట ఆగస్టు 05, ప్రభాతవార్త:

పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ ముందుకు రావాల్సిన అవసరం ఉందని మున్సిపల్ కమిషనర్ హన్మంతరెడ్డి అన్నారు. అమృత మిత్ర ఉమెన్ ఫర్ ట్రీస్ ఆధ్వర్యంలో వంద రోజుల కార్యక్రమంలో భాగంగా మంగళవారం స్థానిక పుల్లారెడ్డి చెరువు వద్ద నిర్వహించిన వనమహోత్సవం కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కమిషనర్ హన్మంతరెడ్డి మాట్లాడుతూ పట్టణాల్లో పెరుగుతున్న కాలుష్యాన్ని నివారించేందుకు ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరం అన్నారు. మొక్కలు మన భవిష్యత్ పుత్రలకు ఆస్తి అని చెప్పారు. ప్రతి ఇంటి ఎదుటనో, ప్రతి విభాగంలోనో కనీసం ఒక్క మొక్కను నాటి సంరక్షి ంచాలన్నారు. అదేవిధంగా ప్రకృతి పరిరక్షణకు ప్రతి ఒక్కరు భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు.పర్యావరణాన్ని రక్షి ంచడం మన బాధ్యత అన్నారు. వర్షాభావం, పెరుగుతున్న ఉష్ణోగ్రతలకు చెట్ల కొరత ప్రధాన కారణం అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ కనీసం ఒక్క చెట్టైనా నాటి, దానిని పెంచే బాధ్యత తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మొక్కలు నాటితే భవిష్యత్తు ప్రాణవాయువుతో నిండి ఉంటుందనే సందేశంతో కార్యక్రమం సాగింది.అనంతరం ఆయన మహిళలతో కలిసి మొక్కలు నాటారు.మొక్కలు నాటిన తర్వాత వాటి సంరక్షణకు ప్రత్యేక పథకాలను అమలు చేస్తామని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్ ,టీఎంసీ శ్వేత ,ఎన్విరాన్ మెంట్ ఇంజనీర్ శివప్రసాద్ ,వసుంధర ,వసీమ్ ,గోనె విజయ అమృత మిత్ర ఉమెన్ ఫర్ ట్రీస్ సభ్యులతో పాటు, మహిళా సంఘాలు, విద్యార్థినులు, పలువురు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# పోతురాజు విగ్రహాలకు జాలాభిషేకం

..మోతె ఆగస్టు 5 ప్రభాత వార్త..

మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామం లో నూతనంగా నిర్మించిన శ్రీ కనకదుర్గమ్మ దేవాలయంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాన్ని పురస్కరించుకొని అమ్మవారు, పోతురాజు విగ్రహాలకు జాలాభిషేకం చేసేందుకు మహిళలు జల బిందెలతో తరలి వచ్చి ఆలయం చుట్టూ ప్రదక్షి ణాలు చేశారు. అనంతరం అమ్మవారి విగ్రహానికి జలాభిషేకం నిర్వహించారు. అంతకు ముందు ఆలయ ప్రాంగణంలో భక్తులు పాల్గొనగ వేదంపండితులు హోమం నిర్వహించారు.



# మహా పూర్ణాహుతితో ముగిసిన పవిత్రోత్సవాలు

సూర్యాపేట టౌన్,, ఆగస్టు 05 ప్రభాతవార్త:

జిల్లా కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో గత మూడు రోజులుగా జరుగుతున్న పవిత్రోత్సవ కార్యక్రమాలు మంగళవారం తో ఘనంగా ముగిశాయి. తెల్లవారుజామున స్వామివారికి సుప్రభాత సేవతో ప్రారంభమైన కార్యక్రమాలు సాయంత్రం తో ముగిసాయి. యాగశాలలో ద్వార తోరణ ధ్వజ కుంభ ఆరాధనలు మూల మంత్ర హోమములు యజ్ఞచార్యులు హరిచరణ్ ఆచార్యుల ఆధ్వర్యంలో నిర్వహించి మహా పూర్ణాహుతి నిర్వహించారు. తదనంతరం శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి 108 కలశములతో పాలు పెరుగు తేనె నెయ్యి పండ్ల రసాలు ఇతర సుగంధ ద్రవ్యములతో తిరుమంజన స్నపనం అభిషేకం నిర్వహించి యజమానులకు పవిత్ర మాలలు భక్తులకు తీర్థ ప్రసాదాలు అన్న ప్రసాదం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు నల్లాన్ చక్రవర్తుల వేణుగోపాలాచార్యులు సంకర్షణచార్యులు శ్రీహరిచార్యులు ఫణి కుమార్ ఆచార్యులు రాఘవాచార్యులు రామానుజాచార్యులు కార్యనిర్వహణాధికారి శ్రీనివాసరెడ్డి కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# పతకాలు సాధించిన సిబ్బందిని, పోలీస్ డాగ్ రోలెక్స్ ను అభినందించిన .జిల్లా ఎస్పీ నరసింహ.

సూర్యాపేట, ఆగస్టు 05, ప్రభాతవార్త

: రాష్ట్ర పోలీస్ డ్యూటీ మీకు నందు పతకాలు సాధించిన సిబ్బందిని, పోలీస్ డాగ్ రోలెక్స్ ను అభినందించిన జిల్లా ఎస్పి నరసింహ ఈనెల 1, 2 వ తేదీలలో వరంగల్ జిల్లా మామునూరు పోలీస్ ట్రైనింగ్ సెంటర్ నందు జరిగిన తెలంగాణ రాష్ట్ర రెండవ పోలీస్ డ్యూటీ మీట్ నందు యాదాద్రి జోన్ తరపున సూర్యాపేట జిల్లా పోలీసులు సిబ్బంది పాల్గొన్నారు. శాస్త్ర సాంకేతికత దర్యాప్తు నందు నిర్వహించిన పోటీల్లో హెడ్ కానిస్టేబుల్ కళ్యాణ చక్రవర్తి తృతీయ స్థానంలో మెడల్ సాధించారు అలాగే ఈ పోటీల నందు నార్కోటిక్ డాగ్ రొలెక్స్ ఉత్తమ ప్రతిభ చూపి మత్తు పదార్థాల తనిఖీల నందు ద్వితీయ స్థానం మెడల్ పొందినది డాగ్ ట్రైనర్ సతీష్ ఉత్తమ ప్రతిభ చూపారు.ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ కళ్యాణ చక్రవర్తి, ఆర్మ్డ్ కానిస్టేబుల్ సతీష్ లను జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్ తన కార్యాలయం నందు ఈరోజు అభినందించారు. పూణే పట్టణంలో జరగనున్న జాతీయస్థాయి పోలీస్ డ్యూటీ మీట్ నందు ప్రతిభ చూపి పతకాలు సాధించాలని రాష్ట్ర పోలీస్ శాఖకు జిల్లా పోలీస్ శాఖకు మంచి పేరు తేవాలని తెలిపారు. ఈ కార్యక్రమం నందు ఎస్పీ గారి వెంట అడ్మిన్ అదనపు ఎస్పి రవీందర్ రెడ్డి, ఆర్ అదనపు ఎస్పీ జనార్దన్ రెడ్డి, సూర్యాపేట డివిజన్ డిఎస్పి ప్రసన్నకుమార్, డీఎస్పీ నరసింహ చారి ఉన్నారు.

# బోయిన అంజయ్య యాదవ్ ఆశయాలు సాధిస్తాం

సూర్యాపేట టౌన్, ఆగస్టు 05, ప్రభాతవార్త:

లియాఫి మాజీ అధ్యక్షులు, ఇమాంపేట మాజీ సర్పంచ్ బోయిన అంజయ్య యాదవ్ ఆశయాలు సాధిస్తామని సూర్యాపేట లియాఫి అధ్యక్షులు మట్టపల్లి గంగయ్య యాదవ్ అన్నారు. మంగళవారం సూర్యాపేట జీవిత భీమా సంస్థ (ఎల్ఐసి) లో అంజయ్య యాదవ్ 18వ వర్ధంతి సభను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అంజయ్య యాదవ్ ఏజెంట్ గా ప్రజా జీవితం ప్రారంభించి, సమాజంలో మంచి గుర్తింపు తెచ్చుకున్నా మహనీయుడని కొనియాడారు. ఎల్ఐసి లో సేవలు అందిస్తూ ఇమాంపేట సర్పంచ్ గా ప్రజలకు సేవలు అందించారు అని అన్నారు .లియాఫి అభివృద్ధికి కృషి చేసిన మహనీయుడని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఆయన మంచితనం ఆయన సతీమణి ఝాన్సీ కి సర్పంచ్ పదవి కట్టబెట్టిన ప్రజలు బ్రహ్మరథం పట్టారని తెలిపారు. అంజయ్య ను ఆదర్శం గా తీసుకొని ఎద గాలని కోరారు. ఈ కార్యక్రమం లో లియాఫి రాష్ట్ర నాయకులు బైరి రామమూర్తి, గుమ్మడ వెళ్ళి శ్యామ్ సుందర్, ఎస్.కె ఖాదర్ బాబు, నిర్మల, పోరెండ్ల సత్తయ్య, పుట్ట వెంకన్న, మల్లికార్జున్,సురేందర్ నాయక్, వాంకుడోతు పద్మ, వెంకటేశ్వర్లు, గడ్డం వెంకన్న, కొత్త లక్షి ్మనారాయణ, బాల మల్లు,బోయిన ఝాన్సీ, పృథ్వి, కుంచం అంజయ్య, బాణాల వెంకన్న తదితరులు ఉన్నారు.

# తల్లిపాలు బిడ్డకు శ్రేష్టం

..మోతె ఆగస్టు 5 ప్రభాత వార్త..

తల్లిపాలు బిడ్డకు శ్రేష్ఠమని ఎంపీడీవో ఆంజనేయులు, అంగన్వాడి సూపర్వైజర్ జ్యోతి అన్నారు. మండల కేంద్రంలోని అంగన్వాడీ 2 కేంద్రంలో మంగళవారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రతి తల్లి పురిటి బిడ్డకు అందించే మొదటి పౌష్టికాహారం ముర్రుపాలేనని, పుట్టిన గంటలోపు బిడ్డకు ముర్రుపాలు పట్టాలని, ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే పట్టించాలని తద్వారా బిడ్డకు వ్యాధి నిరోధకశక్తి పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు, తల్లులు ,తదితరులు పాల్గొన్నారు.



# త్యాగమైనా.. పోరాటమైనా ఈ ప్రాంత ప్రజల కోసమే
# మునుగోడు అభివృద్దే ధ్యేయం: రాజగోపాల్‌రెడ్డి

### ఈ ప్రాంత ప్రజల కోసం ఎలాంటి త్యాగానికైనా సిద్ధం : ఎమ్మెల్యే కోమటిరెడ్డి

*సంస్థాన్‌నారాయణపురం, ఆగస్టు 5 ప్రభాతవార్త*

మునుగోడు ప్రాంత ప్రజల అభివృద్దే తన ధ్యేయమని, అవసరమైతే ఎలాంటి త్యాగానికైనా సిద్దమేనని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి హాట్ కామెంట్ చేశారు. సంస్థాన్‌నారాయణపురం మండలం లచ్చమ్మగూడెంలో నూతనంగా నిర్మించిన 33/11 సబ్ స్టేషన్‌ను ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజల కోసం నాడు పదవీ త్యాగం చేసి ప్రభుత్వాన్నే మునుగోడు ప్రాంత ప్రజల కాళ్ల ముందు నిలబెట్టానని, పదవులు తనకు ముఖ్యం కాదని, ఈ ప్రాంత అభివృద్దే ధ్యేయమన్నారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం తనకు మంత్రి పదవి ఇస్తానని చెప్పడంతోనే తాను తిరిగి పార్టీలోకి వచ్చానని, పదవుల కోసం ఎవ్వరి కాళ్ల వద్దకు వెళ్లలేనన్నారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలన్నరు. గత ప్రభుత్వంలో నియోజవకర్గం మొత్తం సమస్యలకు నిలయంగా మారిందని, తాను ఎమ్మెల్యే అయిన తర్వాత సమస్యలపై దృష్టి సారించి ప్రధాన సమస్యలైన విద్యా, వైద్యం, విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేయడం జరుగుతుందన్నారు. నియోజవకర్గంలో మరో 19 సబ్‌స్టేషన్ల నిర్మాణం కోసం ప్రతిపాధనలను సిద్దం



చేశామన్నారు. దీంతో లో ఓల్టేజి సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు. మరో రెండు 132 కెవి సబ్‌స్టేషన్లు ఏర్పాటు చేయడంతో నియోజవకర్గంలో పూర్తిగా విద్యుత్ సమస్య పరిష్కారమౌతుందన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలవడానికి కమ్యూనిస్టులు కీలకమని, అదే విధంగా కమ్యూనిస్టులకు ఎమ్మెల్సీ రావడం కాంగ్రెస్ పార్టీ పాత్ర అంతేనన్నారు. అనకు తడుగా ఎమ్మెల్సీ సత్యం తోడుగా ఉన్నాడని, ఇద్దరం కలిసి మునుగోడు అభివృద్దిని మరింత ముందుకు తీసుకెళ్తామన్నారు. ఎల్‌బి. నగర్ నుంచి పోటీ చేస్తే తనకు మంత్రి పదవి వచ్చేదని, కానీ మునుగోడు ప్రజల అభివృద్ది కోసమే ఇక్కడికి వచ్చానన్నారు. పదవీ కోసం పైరవీలు చేసేవాడని కాదన్నారు. పదవుల కోసం తాను ఎవ్వరి కాళ్లను పట్టుకోవాల్సిన అవసరం తనకు లేదని, అవసరమైతే మరోసారి రాజీనామాకు సిద్దమన్నారు. తనకంటే జూనియర్లకు పదవులు ఇచ్చారన్నారు. మునుగోడు ప్రజలకు మంచి రోజులు రాబోతున్నాయని, మొదటి విడతలో ప్రభుత్వ నిబంధనలతో అందరికి ఇండ్లు రాలేదని, అర్హులందరికీ ఇండ్లు ఇప్పిస్తామన్నారు. బిఆర్ఎస్‌లో ఒక్క ఇళ్ల కూడా రాలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత నియొజవకర్గంలో 3500 ఇండ్లు మంజూరు అయ్యియయ్యానరు. రాష్ట్రానికి కేసిఆర్ అప్పులు మిగిలిస్తే చేసిన అప్పులను చక్కదిద్దుతున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం చిమిర్యాల గ్రామంలో సబ్‌స్టేషన్ నిర్మాణం కోసం శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి, ఆర్డిఓ శేఖర్‌రెడ్డి,



తహశీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిడిఓ ప్రమోద్‌కుమార్, ఎంపిఓ నర్సింగరావు, ట్రాన్స్‌కో ఎడిఈ పద్మ, ఎఇ దివ్య, నాయకులు వంగూరి సత్తయ్య, దోనూరి జైపాల్‌రెడ్డి, జక్కలి అయిలయ్య యాదవ్, బుజ్జి, ఉప్పల లింగస్వామి, ముద్దంగుల నర్సింహ, కుక్కల నర్సింహ, గుత్తా ఉమాదేవి ప్రేమ్‌చందర్‌రెడ్డి, బానోతు కిషన్, అక్బర్ తదితరులున్నారు.

## కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో మంత్రి కోమటిరెడ్డి భేటీ

*నల్లగొండ ప్రభాత వార్త ఆగస్టు 5 :*

రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న జాతీయ రహదారుల మంజూరీపై గడ్కరీతో సుదీర్ఘంగా సమావేశమై చర్చించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మంత్రితో పాటు హాజరైన తెలంగాణ ఎంపీలు, ఢిల్లీలో తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏపీ జితేందర్ రెడ్డి హైదరాబాద్ విజయవాడ మల్కాపూర్ నుంచి విజయవాడ (అమరావతి) వరకు రహదారిని 4 వరుసల నుంచి 6 వరుసలు గా విస్తరించడంతో పాటు సర్వీస్ రోడ్లను నిర్మించాలని గడ్కరీని కోరిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. డెత్ రోడ్డుగా పిలిచే హైదరాబాద్‌విజయవాడ రహదారిపై (ఎన్హెచ్65) జూలై 27 న జరిగిన ప్రమాదంలో ఏపీకి చెందిన ఇద్దరు డీఎస్పీల మృతి చెందిన విషయాన్ని గడ్కరీ దృష్టికి తీసుకువచ్చిన మంత్రి చలించిపోయిన గడ్కరీ. 5 సార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా, ఎంపీగా ప్రతీరోజు ప్రమాదాల వార్తలను వినడం, కొన్నిసార్లు ప్రత్యక్షంగా చూడటం బాధ కలిగిస్తుందని తన ఆవేదనను గడ్కరీతో పంచుకున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించిన గడ్కరీ ఆగష్టు 15 వ తేదీన నిర్వహించే ఫైనాన్స్ మీటింగ్ లో ఎన్. హెచ్65 విస్తరణను ఆమోదిస్తామని.. త్వరితగతిన అంచనాలు రూపొందించి పంపాలని, వెంటనే టెండర్లు పిలుస్తామని మంత్రి కోమటిరెడ్డికి హామీ ఇచ్చిన గడ్కరీ. ఆర్ఆర్ఆర్:!!సంగారెడ్డి టూ చౌటుప్పల్:.. రీజినల్ రింగ్ రోడ్డు ఉత్తర భాగానికి సంబంధించి భూసేకరణ పూర్తి చేసిన విషయాన్ని గడ్కరీ దృష్టికి తీసుకువచ్చిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.!! వీలైనంత త్వరగా పనులు ప్రారంభించాలని గడ్కరీని కోరిన మంత్రి!! 4 వరుసలుగా నిర్మించాలనుకున్న రీజినల్ రింగ్ రోడ్డు ను భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని 6 వరుసలుగా నిర్మించేందుకు ఎస్టిమేషన్లు మాడిఫై చేస్తున్నామని, టెండర్లను సైతం అందుకు అనుగుణంగా ఫైనలైజ్ చేస్తమని గడ్కరీకి వివరించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. !! రీవైజ్ ఇష్టిమేషన్ తో 3 నెలల్లో ఉత్తర భాగం పనులు మొదలు పెట్టాలని, అంతేకాకుండా ఉత్తర భాగంతో పాటే దక్షి ణ భాగం కూడా యుద్ధప్రతిపాదికన ప్రారంభించేలా ఆదేశాలు ఇవ్వాలని గడ్కరీని కోరిన మంత్రి.!! ఆర్ఆర్ఆర్ దక్షి ణ భాగం ఇండస్ట్రీయల్ కారిడార్ గా రూపుదిద్దుకొనున్న నేపథ్యంలో వేగంగా పనులు చేపడితే అనుకున్న వ్యయంలోనే భూసేకరణ పూర్తవుతుందని.. ఆలస్యం జరిగితే భూసేకరణకు ధరలు పెరిగి ప్రాజెక్టుకు ఇబ్బంది కలిగే అవకాశం ఉందని సవివరంగా గడ్కరీకి వివరించిన మంత్రి కోమటిరెడ్డి.!! మంత్రి కోమటిరెడ్డి విజ్ఞప్తిపై పాజిటివ్ గా స్పందించిన గడ్కరీ.. అలైన్ మెంట్ ప్రపోజల్స్ పంపితే, అనుకున్నదానికన్న ముందే పనులు ప్రారంభించేలా చర్యలు చేపడతామని గడ్కరీ హామీ.

ఎల్ బీ నగర్ మల్కాపూర్ :!! చింతల్ కుంట చెక్ పోస్ట్ నుంచి హయత్ నగర్, ఆల్ ఇండియా రేడియో స్టేషన్ వరకు దాదాపు 5 !! కిలోమీటర్ల ప్రాంతాన్ని ఎలివేటెడ్ కారిడార్ గా నిర్మించడంతో పాటు నాగ్ పూర్ లో మాదిరిగా డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్ గా నిర్మాణం చేపట్టాలని గడ్కరీని రిక్వెస్ట్ చేసిన మంత్రి.!! కోమటిరెడ్డి చేసిన విజ్ఞప్తికి ఓకే తెలిపిన గడ్కరీ. అందుకు సంబంధించిన ప్రపోజల్స్ పంపిస్తే వెంటనే మంజూరీలు ఇస్తానని తెలిపిన గడ్కరీ!! ప్రస్తుత ప్రతిపాదనల ప్రకారం వియూపీలు నిర్మించడం వలన తీవ్రంగా ఇబ్బందులు పడుతామని ప్రభుత్వానికి స్థానిక ప్రజలు కోరుతున్నందున.. దాన్ని ఎలివేటెడ్ గా మంజూరీ చేయాలన్న మంత్రి కోమటిరెడ్డి రిక్వెస్ట్ కు సానుకూలంగా స్పందించిన గడ్కరీ. హైదరాబాద్-శ్రీశైలం రోడ్డ్ జాతీయ రహదారి(ఎన్ హెచ్ 765) :..!!

హైదరాబాద్ శ్రీశైలం రహదారి: లో టైగర్ రిజర్వ్ నుంచి వెళ్తున్న ప్రాంతాన్ని ఎలివేటెడ్ కారిడార్ గా గుర్తించాలన్న మంత్రి కోమటిరెడ్డి విజ్ఞాపనకు.. అలైన్ మెంట్ అప్రూవల్ ఇస్తూ మంజూరీ చేస్తానని హామి ఇచ్చిన మంత్రి గడ్కరీ. !!ఈ రహదారి ప్రాంతం ప్రస్తుతం 62 కిలో మీటర్లు ఉందని, ఎలివేటెడ్ కారిడార్ గా మార్చితే నాలుగు కిలోమీటర్లు తగ్గి 58 కిలోమీటర్ల అవుతుందని తెలిపిన మంత్రి. హైదరాబాద్ - మన్నెగూడ :!!ఈ రహదారికి సంబం ధించి.. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ లో ఉన్న అంశాన్ని త్వరగా పూర్తి చేసి కాంట్రాక్టర్ ను ఒప్పించి త్వరితగతిన పనులు పూర్తిచేయడానికి సహకరించాలని అడిగిన మంత్రి కొమటిరెడ్డి వెంకట్ రెడ్డి. వేగంగా అన్ని అంశాలను పరిశీలిస్తామని హామీ ఇచ్చిన కేంద్ర మంత్రి గడ్కరీ.!! ఇవే కాకుండా, సేతు బంధన్ మరియు సిఆర్ఐఎఫ్ (సెంట్రల్ రోడ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ ఫండ్) నుంచి ప్రపోజల్స్ ఫర్ సాంక్షన్ కు మంత్రి కోమటిరెడ్డి రిక్వెస్ట్ చేయగా వచ్చే వారం మీ సెక్రటరీతో ప్రపోజల్స్ పంపించి మంజూరీ చేసుకోవాల్సింది చెప్పిన గడ్కరీ.!! కేంద్రమంత్రి గడ్కరీతో సమావేశంపై సంతృప్తి వ్యక్తం చేసిన మంత్రి కోమటిరెడ్డి.!! తెలంగాణలో జాతీయ రహదారులను వీలైనంత త్వరగాపూర్తిచేసేందుకు నిరంతరం ప్రయత్నిస్తున్నాని..రాష్ట్రంలో పనులు ముందుకు సాగుతున్నాయని తెలిపిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఉప్పల్ ఫ్లైఓర్ పనులపై నిరంతరం పర్యవేక్షి స్తున్నానని, వీటితో రాష్ట్రంలో ప్రజలకు మెరుగైన రహదారుల అందించేందుకు హ్యామ్ విధానంలో ఇప్పటికే రోడ్లను ఎంపిక చేశామని తెలిపిన మంత్రి అడిగిన ప్రతీ రహదారి విజ్ఞప్తిని ఎంతో సహృదయంగా స్వీకరించి అన్ని రోడ్లకు మంజూరీలు ఇస్తానని తెలిపిన కేంద్ర మంత్రి గడ్కరీ కి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## గంజాయి రహిత సమాజ స్థాపన కోసం పాటుపడాలి : జెసి వీరారెడ్డి



*చౌటుప్పల్ ఆగస్టు 5 ప్రభాతవార్త*

గంజాయి రహిత సమాజ స్థాపన కోసం యువత ప్రజల్లో చైతన్యం తీసుకరావాలని జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు. యజ్ఞ ఫౌండేషన్ ఆధ్వర్యంలో డ్రగ్స్ రహిత సమాజ స్థాపన కోసం సామాజిక అవగాహన ప్రయత్నంలో భాగంగా మిత్రమా మేలుకో మత్తుని కాదు జీవితాన్ని ఎంచుకో అనే సామాజిక అవగాహన గోడ పత్రికను మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రగ్స్ వాడటం వల్ల జీవితాలే కాదు వారి కటుంఉబాలు కూడా విచ్చిన్నమౌతాయన్నారు. ఇలాంటి కార్యక్రమాలను చేపట్టడం కోసం ముందుకు వచ్చిన సంస్థను అభినందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు పాలెం వెంకటేశం, యాట మహేందర్, పంతంగి రంజిత్‌కుమార్, ఎర్రబోయిన శ్రీను, ఉదయ్‌కిరణ్, భూమిక తదితరులున్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారం కోసం మరిన్ని ఉద్యమాలు : సిపిఐ



*చౌటుప్పల్ ఆగస్టు 5 ప్రభాతవార్త*

ప్రజా సమస్యల పరిష్కారమే సిపిఐ లక్ష్యమని, నిరంతరం ప్రజల పక్షాన ఉంటూ మరిన్ని పోరాటాలు చేయడం కోసం ప్రతి కార్యకర్త సైనికుల్లా ముందుకు సాగాలని సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్‌రెడ్డి అన్నారు. జిల్లా కార్యదర్శిగా నియమితులై తొలి సారిగా చౌటుప్పల్‌కు వచ్చిన సందర్భంగా మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజలు, రైతులు, సబండ వర్గాల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం ప్రత్యేక ప్రణాళికను రూపొందించుకుని ఉద్యమాలను మరింత ఉధృతం చేయాలన్నారు. జిల్లాలో ప్రధాన సమస్యలు ఏళ్ల తరబడి పేరుకపోయాయని, వాటి పరిష్కారం కోసం ప్రజా ఉద్యమాలను నిర్వహించేందుకు ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి చెడె చంద్రయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చునగోని గాలయ్య, పల్లె శేఖర్‌రెడ్డి, మున్సిపల్ కార్యదర్శి పగిళ్ల మోహన్‌రెడ్డి, కొండూరి వెంకటేష్, రొండి నర్సింహ, బద్దుల సుధాకర్, టంగుటూరి రాములు, కుంటి పాపయ్య, సింగపంగ బుచ్చయ్య, రోషణగారి అంజయ్య తదితరులున్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

*చౌటుప్పల్ ఆగస్టు 5 ప్రభాతవార్త*



చౌటుప్పల్ మండలం దండుమల్కాపురం గ్రామ పరిధిలో హైద్రాబాద్-విజయవాడ ప్రధాన జాతీయ రహదారిపై బొర్రోళ్లగూడెం స్టేజి వద్ద మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ప్రకాశం జిల్లాకు చెందిన మదిరాల గోవిందమ్మ(64), మద్దిరాల ప్రవీణ్‌కుమార్, మద్దిరాల సుమతిలు సొంత కారులో ఒంగోలు జిల్లా నుంచి హైద్రాబాద్‌కు వస్తున్నారు. బొర్రోళ్లగూడెం స్టేజి వద్దకు రాగానే ముందు జాతీయ రహదారి పక్కన ఎలాంటి సిగ్నల్ ఇవ్వకుండా పక్కకు ఆపాడు. దీన్ని గమనించకుండా కారును లారీకి వెనుకనుంచి ఢీ కొట్టారు. ఈ ప్రమాదంలో గోవిందమ్మ తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందారు. సుమతికి తలకు గాయాలు కాగా చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. మదిరాల నారాయణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు జరుపుతున్నట్లు ఇన్స్‌పెక్టర్ మన్మదకుమార్ తెలిపారు.

## విద్యార్థులకు ప్రకృతి తోడుగా కిచెన్ గార్డెన్ ప్రారంభోత్సవం

*పెన్ పహాడ్, ఆగస్టు 5( ప్రభాత వార్త )*

మండల పరిధిలోని ఆదర్శ పాఠశాల అనాజిపురంలో ఓ ప్రత్యేక విద్యా కార్యక్రమంగా కిచెన్ గార్డెన్ ప్రారంభోత్సవం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా గడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రానికి చెందిన శాస్త్రవేత్తలు డి. ఆదర్శ్ (సైంటిస్ట్, ప్లాంట్ ప్రొటెక్షన్ మరియు ఎం. సుగంది (సైంటిస్ట్, హోమ్ సైన్స్) పాఠశాల సందర్శించి విద్యార్థులకు పౌష్టికాహారం మరియు ఇంటి తోట పెంపకం ,ధాని ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. అనంతరం పాలకూర, తోటకూర, గోంగూర, టమాట, సొరకాయ విత్తనాలతో పాటు మిరప, వంకాయ, టమాట మొక్కలను పాఠశాల విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కిచెన్ గార్డెన్ కోసం కేటాయించిన స్థలాన్ని 55 గజాల పరిమాణంలో అనేక బ్లాకులుగా విభజించి, ఒక్కొక్క బ్లాకును ఒక తరగతికి కేటాయించాలని .



ప్రతి తరగతి తమ బ్లాక్‌లోని మొక్కల పర్యవేక్షణ, నీటి సరఫరా, సంరక్షణకు బాధ్యత వహించాలి అని తెలిపారు ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కోడి లింగయ్య మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులు కూరగాయల పెంపకం, మొక్కల సంరక్షణ, అధునాతన వ్యవసాయ పద్ధతులపై ప్రాక్టికల్ అవగాహన పొందుతారు. ఇది వారి విజ్ఞానాన్ని పెంపొందించడమే కాకుండా ప్రకృతితో అనుబంధాన్ని పెంచుతుంది, అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు జి. సోమయ్య, యూత్ అండ్ ఎకో క్లబ్ ఇన్‌ఛార్జ్ యం. లక్ష్మీ మ్రనారాయణ, ఎకో క్లబ్ సభ్యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల భద్రతే షీ టీం ప్రధాన లక్ష్యం

*మిర్యాలగూడ. ఆగస్టు 5 ప్రభాతవార్త:*

మహిళల భద్రతే షీ టీం ప్రధాన లక్ష ్యం అని మిర్యాలగూడ షీ టీం ఏఎస్ఐ తాబిత అన్నారు. మిర్యాలగూడ షీ టీం సీఐ కరుణాకర్, ఎస్సై వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు మంగళవారం స్థానిక భారత్ హైస్కూల్లో షీ టీమ్ కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళల భద్రతే ప్రధాన లక్ష ్యంగా ఆపదలో ఉన్న మహిళలు, యువతులు, బాలికలు ఆపత్కాలంలో షీ టీం నుండి ఎలాంటి సహాయం పొందవచ్చో, ఫిర్యాదు ఎలా చేయవచ్చో, సైబర్ వేధింపులు ఎటాక్ లు, నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించినట్లు తెలిపారు. మహిళలు ప్రయాణ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆకతాయిల వేధింపులపై ఎలా స్పందించాలి, షీ టీం సహకారం, బాల్య వివాహాల నియంత్రణ, 100,1930 తదితర టోల్ ఫ్రీ ల వినియోగం అంతే సహాయం



పై వివరించారు. అత్యవసర సమయాలలో బాధిత మహిళలు 8712670235 ను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మహమ్మద్ ఖాన్.డి చాందిని. ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో ప్రత్యక్ష స్క్రీన్ హాజరైన మాజీ శాసనసభ్యులు

*భువనగిరి రూరల్ ఆగస్టు 5 ప్రభాతవార్త*



:కాలేశ్వరం ప్రాజెక్టుపై మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తెలంగాణ భవన్ హైదరాబాద్ నుండి ప్రత్యక్ష ప్రసారంలో భాగంగా మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో భువనగిరి మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యక్ష స్క్రీన్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పైళ్ల శేఖర్ రెడ్డి,ఆలేరు మాజీ శాసన సభ్యులు గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి, ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగౌడ్, మాజీ జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి తోపాటు బిఆర్ఎస్ జిల్లా నాయకులు మాజీ చైర్మన్లు, మండల, పట్టణ నాయకులు, కార్యకర్తలు హాజరై వీక్షి ంచారు. చీ

## తల్లిపాల దినోత్సవ వారోత్సవాలు

*నార్కట్‌పల్లి నపభాతవార్త ఆగస్టు 4*

ప్రపంచ తల్లిపాలా దినోత్సవంలో భాగంగా ఆగష్టు 7 నుండి తల్లి పాల వారోత్స వాలు కార్యక్రమంను నార్కెట్పల్లి మండలంలోని అన్ని గ్రామాలలో నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో భాగంగా మండలంలోని దాసరి గూడెం గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో తల్లిపాల ప్రాముఖ్యత గురించి, పుట్టిన గంట లోపు ముర్రు పాలు పాట్టించడం గురించి, ముర్రు పాల ప్రాముఖ్యత గురించి 6 నెలల వరకు తల్లి పాలు మాత్రమే ఇవ్వాలని, నీరు గాని, అదనపు ఆహారం గాని ఏమీ అవసరం లేదు అని 6 నెలలు నిండిన తరువాత నే అదనపు ఆహారం అందించాలి అని వివరించారు. అదే విధంగా తల్లి పాల దినోత్సవం లో భాగంగా అన్నప్రాసన కార్యక్రమం, అక్షరాభ్యాస కార్యక్రమంను నిర్వహించారు. ఆరు నెలలు నిండిన తర్వాత తల్లిపాలతో పాటు అదనపు ఆహారంగా బాలామృతంనీ కూడా పిల్లలకి అందించాలని తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి సూపెర్వైజర్ సరిత, పంచాయతీ కార్యదర్శి గీతాంజలి,అంగన్వాడీ టీచర్స్ సునీత, కామినేని హాస్పిటల్ డెంటల్ స్టూడెంట్స్, గర్భిణీలు,బాలింతలు పిల్లలు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర లోకాయుక్త చైర్మన్ యడవల్లి రాజశేఖర్ రెడ్డి కి ఘనంగా సన్మానం

*నిడమనూరు ప్రభాతవార్త ఆగష్టు 5*

మండల కేంద్రంలోని నూతన జూనియర్ సివిల్ జడ్జి కోర్టు భవనాన్ని మంగళవారం నిడమనూరు బార్ అసోసియేషన్ ఆహ్వానము మేరకు సందర్శించారు. ఈ సందర్భంగా కోర్టుకు విచ్చేసిన ముఖ్య అతిథిని బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం సి కోటిరెడ్డి పుష్పగుచ్చంతో స్వాగతం పలికి, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ ఎడవల్లి రాజశేఖర్ రెడ్డి కోర్టుకు చేసిన సేవలను, కృషిని, మరువలేవని కొనియాడారు. అనంతరం కోర్టులోని హాలు ను సందర్శించారు. బార్ అసోసియేషన్ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్ కోర్టు జడ్జి టి స్వప్న, పి పి సాధన. ఏ జి పి, బార్ అసోసియేషన్ కార్యదర్శి ఉన్నం చిన్న వీరయ్య, పెద్ద బోయిన శ్రీనివాస్ యాదవ్, బొల్లం శ్రీనివాస్ యాదవ్, చెన్ను సుందర్ రెడ్డి,, మువ్వా అరుణ్ కుమార్, రఘురాం రావు, కత్తి స్వర్ణలత, మెగా రెడ్డి, యామిని దేవి, మహేశ్వరి, లలిత, జయమ్మ కోటీశ్వర్ రెడ్డి, మన్మధ రెడ్డి, భగవాన్ నాయక్, వినోద్, రమణారెడ్డి, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేని ప్రభుత్వం

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఆగష్టు 5*

మార్పు పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోకుండా ప్రజలను దారుణంగా మోసం చేసిందని అన్నారు భారతీయ జనతా పార్టీ నాయకులు. మండల బీజేపీ పార్టీ అధ్యక్షుడు మేడబోయిన శ్రీనివాస్ ఆద్వర్యంలో నిర్వహించిన ఇంటి ఇంటికీ బీజేపీ మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం నార్కెట్‌పల్లి పట్టణంలో ఇంటి ఇంటికీ తిరుగుతూ కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలతో కూడిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధుల తోనే గ్రామాలలో సీసీ రోడ్డులు,వీధి దీపాలు, డ్రెయినేజీల నిర్మాణం చేపడుతున్నారని, అదేవిధంగా రేషన్ కార్డుల ద్వారా 1.9 కోట్ల మంది లబ్దిదారులకు ఉచిత బియ్యం పంపిణీ చేసిందని తెలిపారు. 31.2 లక్షల మంది రైతులకు ఏటా ఆరువేల రూపాయల పెట్టుబడి సాయం అందిస్తున్నది అన్నారు. మహిళలకు ఉజ్వల యోజన పథకం ద్వారా ఉచిత గ్యాస్ కనెక్షన్‌లు ఇచ్చినదని అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికలలో మార్పు పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను దారుణంగా మోసం చేసింది ఇచ్చిన హామీలను నెరవేర్చక పోగా,అవినీతి అసమర్ధ పాలన,అస్తవ్యస్త ఆర్థిక విధానాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఒకవైపు ముఖ్యమంత్రి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దారుణంగా ఉంది అని చెపుతుంటే వారి మంత్రులు హెలికాప్టర్ దిగడం లేదు అందుకే రాబోయే స్థానిక సంస్థల యకులు పాలకూర రమేష్,పానుగుల్ల శివ,చెరుకు శివ,బంగారి ఉపెందర్ తదితరులు పాల్గొన్నారు .

## ప్రభుత్వ కళాశాలల్లో మరమ్మత్తులు పూర్తి చేయాలి

*భువనగిరి రూరల్ ఆగస్టు 5 ప్రభాతవార్త*



:జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు ప్రభుత్వం నిధులు విడుదల చేసిన సందర్భంగా మంగళవారం ఇన్చార్జి డిఈఓ రమణి అధ్యక్షతన ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్, అసిస్టెంట్ ఇంజనీర్ లకు, పంచాయతీ రాజ్, కళాశాల మరమ్మత్తులకు సంబంధించి సమావేశము నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా అడిషనల్ కలెక్టర్ భాస్కరరావు హాజరై మాట్లాడుతూ ఇట్టి నిధులను కళాశాలలో అసిస్టెంట్ ఇంజనీర్, ప్రిన్సిపాల్స్ శానిటేషన్, ఎలక్ట్రిసిటీ, సివిల్ పనులను విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా త్వరితగతిన పూర్తి చేయాలనీ అధికారులను ఆదేశించారు.

## మెగా ఉచిత పశు వైద్య శిబిరానికి విశేష స్పందన

*పెన్ పహాడ్,ఆగస్టు 5( ప్రభాత వార్త)*



మండల పరిధిలో ధూపహాడ్ గ్రామంలో శ్రీ సత్య సాయి బాబా వారి శతవర్ష జన్మదిన వేడుకలలో భాగంగా మంగళవారం శ్రీ సత్య సాయి సేవ ట్రస్ట్ వారి సహకారంతో పశు సంవర్ధక శాఖ సూర్యాపేట వారు మండల పరిధిలోని దూపహాడ్ గ్రామంలో మెగా పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరం ను సూర్యాపేట జిల్లా పశువైద్యశాల అధికారి డా. డి శ్రీనివాసరావు ప్రారంభించినారు. ఈ సందర్భంగా జిల్లా పశు వైద్యాధికారి డి శ్రీనివాసరావు మాట్లాడుతూ శ్రీ సాయి బాబా ట్రస్ట్ వారు ప్రజలకు సేవాభావము తో ప్రతి గ్రామములో పశు వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం చాలా ఆనందదాయకమని ఇట్టి అవకాశాన్ని పశువులు కలిగిన రైతు సోదరులు ఉపయోగించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమం లో సత్యసాయి సేవ ట్రస్ట్ జిల్లా అధ్యక్షులు వంకాయలపాటి సుబ్బారావు, లక్ష్మారెడ్డి, రాజేష్, మరియు ఆ సంస్థ సభ్యులు ,పెన్ పహాడ్ మండల పశు వైద్యధికారి డా. అనంతుల వెంకన్న, అనంతారం పశు వైద్యధికారి డా.ఎర్రంశెట్టి కిరణ్ కుమార్, గడ్డిపల్లి, పొనుగోడు పశు వైద్యాధికారులు డా. జయసుధ, డా. శ్రీకాంత్ మరియు సిబ్బంది గోపాల మిత్రలు సైదులు, అలీ, నగేష్, వెంకన్న, సంతు తదితరులు పాల్గొన్నారు,

## పిచ్చి మొక్కలు తొలగింపు

*పెన్ పహాడ్, ఆగస్టు 5( ప్రభాత వార్త)*

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో ఉన్న పిచ్చి మొక్కలను మండల వైద్యాధికారి డి.రాజేష్ నాయక్ ఆధ్వర్యంలో మంగళవారం ఆశా కార్యకర్తలు, ఆసుపత్రి సిబ్బంది ఆస్పత్రి ఆవరణంలోని పిచ్చి మొక్కలను తొలగించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజేష్ మాట్లాడుతూ ఆస్పత్రి ఆవరణలో పిచ్చి మొక్కలు వేపుగా పెరిగి, విష కీటకాలకు విష పురుగులకు నిలయంగా మారుతాయని తద్వారా ప్రజలకు ఇబ్బందికరంగా ఉంటుందని, అంతేకాకుండా వివిధ రకాల వ్యాధులకు కారకాలుగా ఉంటాయని అందుకే వీటిని తొలగిస్తున్నామని తెలిపారు. వీటి స్థానంలో ఉపాధి హామీ నుండి మొక్కలు నాటుతామని ఆయన అన్నారు.



# ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

## కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా

*నల్లగొండ ప్రభాత వార్త ఆగస్టు 5:*



నల్లగొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద యుఎస్పిసి ఆధ్వర్యంలో బక్క శ్రీనివాస చారి, కె.రత్నయ్య, బి. వెంకటేశం అధ్యక్ష వర్గం గా మంగళవారం నిర్వహించిన ధర్నా నుద్దేశించి ముఖ్య అతిథిగా పాల్గొన్న టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎం రాజశేఖర్ రెడ్డి మాట్లాడారు. కొత్త రాష్ట్ర ఏర్పడి 11 ఏళ్ళు గడిచిన ప్రభుత్వ విద్యా రంగ పరిస్థితి ఇంకా మెరుగు పడకపోవడం శోచనీయం, కొత్త ప్రభుత్వం ఏర్పడి 19 నెలలు గడిచినప్పటికీ దీర్ఘకాలంగా పరిష్కారం కానీ అనేక సమస్యలు అలాగే ఉన్నాయని ఉద్యోగుల బిల్లులు అనేకం పెండింగ్లో ఉన్నాయి, ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించకుండా కొత్త కొత్త పేర్లతో నూతన పాఠశాలను ప్రారంభించడం, ఎక్కువమంది చదివే విద్యార్థులు ఉన్న పాఠశాలలో పట్ల తక్కువ నిధులు ఖర్చు చేస్తూ తక్కువ విద్యార్థులు ఉన్నచోట ఎక్కువ ఖర్చు చేయాలని ప్రభుత్వం ఆలోచనలు చేస్తూ, మరోవైపు విద్యలో కార్పొరేట్ శక్తులను నియంత్రికపోవడం ద్వారా సామాజిక అంతరాలను పెంచి పోషిస్తున్నది. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందిస్తామని భరోసా ప్రజలకు కల్పించలేక పోతున్నారని ఆయన ప్రభుత్వాన్ని విమర్శించారు. కాంగ్రెస్ మేనిఫెస్టో హామీ మేరకు వెంటనే సిపిఎస్ ను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ స్పందించకపోతే ఆగస్టు 23 న హైదరాబాద్ లో రాష్ట్రస్థాయి మహా ధర్నా నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం యుఎస్పిసి నాయకులు జిల్లా కలెక్టర్ గారికి మెమోరడం అందజేశారు. డిమాండ్స్: !!!అన్ని క్యాడర్ల బదిలీలు షెడ్యూల్ ని తక్షణమే విడుదల చేయాలి.!!! జీవో నెంబర్ 25 ను సవరించాలి. ప్రతి పాఠశాలలో కనీసం ఇద్దరు ఉపాధ్యాయులు ఉండాలి. 40 మంది విద్యార్థులు ఉన్న ప్రాథమిక పాఠశాలలో తరగతికి ఒక టీచర్ ఉండాలి. ఉన్నత పాఠశాలలో సబ్జెక్టు వర్క్ లోడ్ కు అనుగుణంగా టీచర్ పోస్టులు కేటాయించాలి..అన్ని రకాల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలి. రిటైర్డ్ అయిన ఉపాధ్యాయుల పెన్షనరీ బెనిఫిట్స్ విడుదల చేయాలి. కేంద్ర ప్రభుత్వం మెమో నెంబర్ 57/05/2021దీతిగినిదీ :03.03.2023 ప్రకారం 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ ఆప్షన్ ఇవ్వాలి. సిపిఎస్ రద్దుచేసి ఓపీఎస్ ను పునరుద్ధరించాలి. స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ కు ఏకీకృత సర్వీస్ నిబంధనలు రూపొందించి డిఇఓ, డిప్యూటీ డిఈఓ, ఎంఈఓ,డైట్, బీఈడీ కళాశాలల అధ్యాపకుల ఖాళీలలో శాశ్వత నియామకాలు చేపట్టాలి నూతన జిల్లాలకు డీఈవో పోస్టులు ప్రతి రెవిన్యూ డివిజన్ కు డిప్యూటీ ఈవో పోస్టులు నూతన మండలాలకు ఎంఈఓ పోస్టులను మంజూరు చేయాలి. .. 5571 పిఎస్ హెచ్ఎం పోస్టులు మంజూరు చేయాలన్నారు. బిఈడి, డిఈడి అర్హతలు ఉన్న ఎస్జీటీ లందరికీ సీనియార్టీ ప్రకారం పిఎస్ హెచ్ఎం ప్రమోషన్ అవకాశం కల్పించాలనీ అప్గ్రేడేషన్ ప్రక్రియ పూర్తయినందున జీవో 2, 3, 9, 10 లను రద్దుచేసి జీవో 11,12 ల ప్రకారం ఎస్ జి టి/ఎల్ పి/పి.ఈ టి లకు కామన్ సీనియార్టీ ప్రకారం పదోన్నతులు కల్పించాలన్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె కాలపు జీతాన్ని వెంటనే చెల్లించాలన్నారు. కేజీబీవీ, యుఆర్ఎస్, సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులకు మినిమం బేసిక్ పే అమలు చేయాలనీ మోడల్ స్కూల్స్, గురుకుల సిబ్బందికి 010 పద్దు ద్వారా వేతనాలు చెల్లించాలన్నారు. మోడల్ స్కూల్స్, గురుకుల, ఎయిడెడ్ టీచర్లకు హెల్త్ కార్డులు ఇవ్వాలనీ పిఆర్సి నివేదికను వెంటనే తెప్పించుకొని 01ఆగస్టు 2023 నుండి అమలు చేయాలన్నారు. గురుకుల పాఠశాల టైం టేబుల్ ను శాస్త్రీయంగా సవరించి, విద్యార్థులు, ఉపాధ్యాయులకు అనుకూలంగా మార్పు చేయాలనీ, 398 టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలనీ, ఎయిడెడ్ పాఠశాలలను ప్రభుత్వంలో విలీనం చేయాలి.ఎయిడెడ్ టీచర్లకు ప్రమోషన్లు కల్పించాలన్నారు. పాఠశాలలో విద్యార్థుల అవసరాలకు కాకుండా వ్యక్తుల అవసరాలకు ఇస్తున్న పైరవీ డెప్యుటేషన్లను రద్దు చేయాలన్నారు. అర్హత లేని, ఆరోపణలు ఉన్న డీఈవోలను తొలగించాలి. దీర్ఘకాలంగా ఒకే జిల్లాలో ఉన్న వారిని బదిలీ చేయాలనీ, అన్ని జిల్లాలకు శానిటేషన్ గ్రాంట్లు విడుదల చేయాలనీ, కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో హామీ మేరకు ప్రతి సంవత్సరం వేసవిలో ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో యుఎస్పిసి నాయకులు జి. నాగమణి, పెరుమాళ్ళ వెంకటేశం, పి.వెంకులు, ఖురుషీద్ మియా, నర్రా శేఖర్ రెడ్డి, వడిత్య రాజు, జి. అరుణ, యాట మధుసూదన్ రెడ్డి, నలపరాజు వెంకన్న, మురలయ్య, పగిళ్ళ సైదులు, కొమ్రరాజు సైదులు, గణేష్, ఈర అంజయ్య, ఆర్.లక్ష్మయ్య, జగతి, మూర్తి, వై.సైదులు, శ్రీదేవి, సంధ్య మరియు వివిధ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్




*భువనగిరి, ఆగస్టు 5 ప్రభాతవార్త:*

యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ప్రాంగణంలో నిర్మాణంలో ఉన్న జిల్లా మహిళా సమాఖ్య బిల్డింగ్ నిర్మాణ పనులను పరిశీలించిన యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు. మంగళవారం కలెక్టరేట్ ప్రాంగణంలో జిల్లా మహిళా సమైక్య బిల్డింగ్ నిర్మాణపు పనులు నెమ్మదిగా జరుగుతుండటంతో పనులను వేగవంతం పూర్తి చేయాలని కాంట్రాక్టర్ ని ఆదేశించారు. అక్టోబర్ నెల వరకు బిల్డింగ్ నిర్మాణ పనులు పూర్తి చేయాలని అధికారులను కోరారు.

## పాఠశాలలో మద్యం సీసాలు

### అసాంఘీక కార్యక్రమాలకు నెలవుగా మారుతున్న విద్యాలయం

*నార్కట్పల్లి ప్రభాతవార్త ఆగస్టు 5*



కొత్తగూడెం ప్రాథమిక పాఠశాలలో ఏర్పండిదీ దీన పరిస్థితి..కొత్తగూడెం ప్రాథమిక పాఠశాలలో రాత్రిపూట కొంతమంది పాఠశాలకు వచ్చి బీర్లు, మందు తాగి సీసాలను పగలగొట్టి క్లాస్ రూములలో వెదజల్లారు. చిన్న చిన్న పిల్లలు చదువుకుంటారన్న ఇంగిత జ్ఞానం కూడా లేకుండా సీసాలు పగలగొట్టడం వల్ల పిల్లలకు గుచ్చుకొని సెప్టిక్ అయ్యే అవకాశం కూడా ఉంది. ఇది కూడా ఆలోచించకుండా ఇంత దుర్మార్గపు చర్యలు చేస్తున్న యువతకు కొంచెం కూడా ఆలోచన లేదు.గ్రామంలోని ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించి ఈ చర్యకు పాల్పడుతున్నది ఎవరో కనిపెట్టి కఠినంగా శిక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందిని స్థానికులు కోరుకుంటున్నారు.దనిపై స్పందించిన కొందరు గ్రామస్థులు మాట్లాడుతూ ఊరిలో మద్యం విచ్చలవిడిగా దొరుకుతుందని,యువత మద్యానికి బానిసలుగా మారి వారు ఏంచేస్తున్నారో వారికే తెలియడం లేదని,చిన్నపెద్ద తేడా లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. మునుగోడు శాసనసభ్యులు రాజగోపాల్ రెడ్డి చేసినట్టుగా బెల్ట్ షాప్లు బంద్ చేస్తే తప్ప పాఠశాలలో అసాంఘీక కార్యక్రమాలకు పాల్పడుతున్న వారి ఆట కట్టగలమని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.చీ

## ధాన్యం కొనుగోలు కేంద్రంలో

### అక్రమాలకు పాల్పడిన వ్యక్తులు అరెసు

*వలిగొండ ఆగస్టు 5 ప్రభాతవార్త*

:మండలంలోని సంగెం గ్రామంలో వలిగొండ పీఏసీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రంలో అక్రమాలకు పాల్పడిన ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్ తరలించినట్లు ఎస్సై యుగేందర్ గౌడ్ మంగళవారం తెలిపారు.సివిల్ సప్లై అధికారులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ చేసిన పోలీసులు ధాన్యం కొనుగోలు కేంద్రంలో ట్యాబ్ ఆపరేటర్ పనిచేస్తున్న పబ్బతి శేఖర్, అసిస్టెంట్ కాసుల బాలకిషన్ లను అరెస్టు చేసి రామన్నపేట న్యాయమూర్తి ముందు హాజరు పరిచి న్యాయమూర్తి ఆదేశాల మేరకు రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

## తాగునీటి సమస్యను పరిష్కరించాలని వినతి

*చిట్యాల, ఆగస్టు 5, ప్రభాతవార్త*

మున్సిపాలిటీ నుండి పదవ వార్డులో అంబేద్కర్ నగర్ కాలనీలో త్రాగునీరు సమస్యను పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్ దండు శ్రీనివాస్ కి కాలనీవాసులు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకుడు చికిలంమెట్ల అశోక్, బి ఆర్ ఎస్ నాయకుడు ఆగు అశోక్, దాసరి నరసింహ గండమల శంకర్ తదితరులు ఉన్నారు. స్పందించిన కమిషనర్ : పదో వార్డులో నెలకొని ఉన్న తాగునీటి సమస్యను పరిష్కరించాలని అధికారులకు ఆదేశించగా ఏ ఈ గౌతమ్ రాజ్ సిబ్బంది కాలనీని సందర్శించారు. స్థానిక సీతారాముల దేవాలయం నుండి పైప్ లైన్ వేసి నల్ల కనెక్షన్ ఇస్తామని పనులు తక్షణమే ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు.

## అసైన్డ్ భూములకు రక్షణ కల్పించండి

*చిట్యాల, ఆగస్టు 05, ప్రభాతవార్త*

వ్యవసాయ భూముల్లో పనులు చేస్తున్న అసైన్దారులు, వారి కుటుంబ సభ్యులకు పూర్తి భద్రత కల్పించాలని రెవెన్యూ, పోలీస్ శాఖల అధికారులను కోరుతూ పీఆర్పీఎస్ ఆధ్వర్యంలో మంగళవారం చిట్యాల తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీఆర్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు నూనె వెంకటస్వామి పాల్గొని మాట్లాడుతూ అసైన్డ్ భూముల్లో అసైన్దారులు వ్యవసాయ పనులు చేయకపోయినా, కబ్జాలో లేకపోయినా, సంబంధిత భూములను ఆక్రమణదారులకు ఇవ్వకుండా ప్రభుత్వమే స్వాధీనం చేసుకోవాలని సూచించారు. కొంతమంది అసైన్డ్ భూములను తమ పేర్లపై రిజిస్ట్రేషన్ చేయించుకుని పట్టాలు పొందేందుకు ప్రయత్నిస్తున్నారు. అలాంటి అక్రమాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులను ఆయన డిమాండ్ చేశారు. ఆనంతరం తహసీల్దార్ క్రిష్ణనాయక్ కు అసైన్దారులతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ ధర్నాలో పీఆర్పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పరికల్ గోపాల్, లక్ష్మారెడ్డి, ఉండ్రాతి క్రిష్ణ, నాగిళ్ళ యాదయ్య, ఉయ్యాల లింగస్వామి, ఏనుగు నర్సిరెడ్డి, బైరు వెంకన్నగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సామూహిక వరలక్ష్మీ వ్రతం

*నార్కట్పల్లి ప్రభాతవార్త ఆగస్టు 5*

మండలంలోని మాండ్ర చిన్నతుమ్మలగూడెం కక్కిరేణి శివారులోని అనంత స్వర్ణగిరి శ్రీ పట్టాభి సీతా రామచంద్రస్వామి , శ్రీ మహాలక్ష్మీదేవి అమ్మవారి దేవాలయంలో ఈ నెల 8న శ్రావణ మాసం వరలక్ష్మి శుక్రవారం సందర్భంగా అమ్మవారి సన్నిధిలో వరలక్ష్మి వ్రతంను నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ శ్రీ రామదాసు సేవా సమితి అధ్యక్షుడు ఉండ్ర లింగారెడ్డి భాగ్యమ్మ దంపతులు తెలిపారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి వ్రతంలో పాల్గొని అమ్మలగన్న యమ్మ కటాక్షం పొందాలని కోరారు.వ్రతం అనంతరం ఆలయంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు ఉందని తెలిపారు.మరిన్ని వివరాలకు చరవాణి నెంబర్ 9849383621పై సంప్రదించాలని కోరారు.

## ఎంపీఎల్ పరిశ్రమ సహకారంతో విద్యా వాలంటీర్ల నియామకం

*చిట్యాల రూరల్, ఆగస్టు 05, ప్రభాతవార్త*

:ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను బలోపేతం చేయాలనే లక్ష్యంతో ఎంపీఎల్ పరిశ్రమ విద్యా వాలంటీర్లను నియమించింది. గ్రామస్తుల అభ్యర్థన మేరకు 202526 విద్యా సంవత్సరానికి గాను చిట్యాల మండలంలోని వట్టిమర్తి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు ముగ్గురు, నేరడ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు ఒకరిని నియమించారు. ఈమేరకు మంగళవారం పాఠశాలల్లో జరిగిన కార్యక్రమాలలో వట్టిమర్తిలో నర్రా మోహన్ రెడ్డి, నేరడలో దుబ్బాక అమరేందర్ రెడ్డి చేతుల మీదుగా వాలంటీర్లకు నియామక పత్రాలు అందజేసి మాట్లాడారు. విద్యాభివృద్ధికి, రైతాంగానికి పరిశ్రమ యాజమాన్యం చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా పరిశ్రమ వైస్ ప్రెసిడెంట్ అజయ్ కుమార్, జీఎం సదన్ బాబు మాట్లాడుతూ విద్యారంగానికి మా పరిశ్రమ ఎల్లప్పుడూ తోడుంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమ ప్రతినిధులు జోగారావు, కరుణాకర్, వినయ్ రెడ్డి, సాగర్ల నరేష్ యాదవ్, దుబ్బాక రజనీకాంత్ రెడ్డి, బెల్లం నర్సిరెడ్డి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు

